ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-11-2023 సోమవారం సంపుటి : 29
సంచిక : 290 పేజీలు : 8+16 వెల : 6.50



2023 విశ్వసుందరిగా నికరాగువా భామ షెన్నిస్ పలాసియోస్

2లో

## వరల్డ్‌కప్ ఆసిస్‌దే

### 6 వికెట్ల తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం

### ఉత్కంఠ పోరులో ఆరోసారి కప్ కైవసం



ఆటలో

ఆదివారం వరల్డ్‌కప్ విజయానంతరం ఆనందోత్సాహాల్లో ఆస్ట్రేలియా జట్టు



## ఆకలిచావులే.. ఇందిరమ్మ రాజ్యమా!



నాగర్ కర్నూలులో ఆదివారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్. సభకు హాజరైన ప్రజలు

### వాళ్ల రాజ్యం బాగుంటే ఎన్టీ రామారావు పార్టీ ఎందుకొస్తుంది!

### తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్

### ఆంధ్రలో కలిపి అన్యాయం చేసిండ్రు..

### ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 19, ప్రభాతవార్త:** మొదటి నుంచి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని, ఆంధ్రాలో విలీనం చేసి మరింత ఆగం చేసిందని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ 50ఏళ్లు ఢిల్లీలో, ఇక్కడ పాలించి చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. కనీసం తాగునీళ్లు అయినా ఇచ్చిందా అని ఫైర్ అయ్యారు. ఇప్పుడు 10ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ వచ్చాక ఏం చేసిందో ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. గద్వాల జిల్లా అలంపూర్, నాగర్కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి అసెంబ్లీ నియోజవర్గ కేంద్రాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడారు. పార్టీల చరిత్రను విధి విధానాలను, పార్టీ నిర్ణయాలను గమనించాలని అభ్యర్థుల గుణగణాలను ≫7

## నేడు మళ్లీ అమిత్ షా రాక

**హైదరాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోసారి రాష్ట్రానికి రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాష్ట్రానికి అమిత్ షా వస్తున్నారు. జనగామ, కోరుట్ల నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహించి సాయంత్రం ఉప్పల్ నియోజకవర్గంలో సకల జనుల విజయ సంకల్ప సభ బహిరంగ సభలలో పాల్గొననున్నారు. ఈ బహిరంగ సభలలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఓబిసి జాతీయ మోర్చా అధ్యక్షులు, ఎంపి డా.కె.లక్ష్మణ్‌లు ≫2

## నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి కన్నయ్య ఆత్మహత్య



కన్నయ్యగౌడ్(ఫైల్)

**నిజామాబాద్ (హైదరాబాద్), నవంబర్ 19,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభకు త్వరలో జరగనున్న ఎన్నికల్లో నిజామాబాద్ అర్భన్ నుంచి బరిలో దిగిన యమకంటి కన్నయ్యగౌడ్(36) శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సైబర్ మోసగాళ్ళ వలలో పడి నిజామాబాద్ నుంచి అలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మర్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ≫2



సభలో ప్రసంగిస్తున్న బిజెపి అధ్యక్షుడు నడ్డా

## కెసిఆర్ జైలుకే

### అధికారంలోకి రాగానే విచారణ జరిపిస్తాం



ఆదివారం చేవెళ్లలో నిర్వహించిన 'సకల జనుల విజయ సంకల్ప సభ'కు హాజరైన జనం

### కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడుతాం

### తెలంగాణను నం.1 చేస్తాం

### పిఎం మోడీ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తిగా నమ్మకం ఉంది: బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**చేవెళ్ల, నవంబర్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిందని, సిఎం కెసిఆర్ కుటుంబ పాలనకు చమరగీతం పాడాలని, కోట్లాడి సాదించుకున్న తెలంగాణలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కమీషనల్ ప్రభుత్వంగా మారిందని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో సకలజనుల విజయ సంకల్ప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ తెలంగాణలో కుటుంబ పాలనతో అభివృద్ధి కుంటుపడిపోయిందని, ≫2

## 6 గ్యారెంటీలు పక్కాగా అమలు




### బిఆర్ఎస్ పాలనలో నెరవేరని ప్రజల స్వప్నం

### అమరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు

### ఆసిఫాబాద్ సభలో ప్రియాంక గాంధీ

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజల స్వప్నం నెరవేరలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రేమల గార్డెన్ సమీపంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరీ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మాజీ ప్రధాని ఇంధిరాగాంధీ మృతి చెంది 40 ఏళ్లు గడుస్తున్నా తమ పార్టీకి తెలంగాణలో సముచిత స్థానం కల్పించారని వెల్లడించారు. దేశంలో ట్రైబల్ వెల్ఫేర్‌ను ఏర్పాటు చేసి సబ్‌ప్లాన్ ద్వారా ఆదివాసీలకు రుణ సదుపాయాలను కల్పించారని, అడవి, నేల, నీటి పై ఆదివాసీలకు ≫2





ఆదివారం ఖనాపూర్‌లో ప్రజలకు షేక్‌హ్యాండ్ ఇస్తున్న ప్రియాంక

# 6 గ్యారెంటీలు పక్కాగా అమలు

≫ హక్కులు కల్పించారని, ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను ఎప్పటికి గుర్తు చేసేవారని, అటవీ సంరక్షణ చట్టాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను చూసి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రమును ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. కానీ తెలంగాణ వచ్చి పదేళ్ల గడుస్తున్న ప్రజలు పెట్టుకున్న ఆశలను బిఆర్ఎస్ నెరవేర్చలేదని, ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, మహిళల పురోగతికి చేసింది ఏం లేదని ఆరోపించారు. దేశంలోని 5 రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన గ్యారంటీలను పక్క ప్రణాళికతో ముందుకు సాగుతుందని, దానికి ఉదాహరణగా ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగం, పేదరికం పూర్తిగా నిర్మూలించిందని వివరించారు. అదేవిధంగా రాష్ట్రాల్లో రెండు లక్షల ఉద్యోగాలను కల్పించామని మరో లక్ష ఉద్యోగాలు ఉన్నట్లు పేర్కొన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచిన తర్వాత ఇచ్చిన 6గ్యారంటీలను 100% అమలు పరిచేలా చూస్తామని హామీ ఇచ్చి ఇచ్చారు. కేసీఆర్ హామీలు మాటలకే పరిమితం అయ్యాయని గత పది ఏళ్లలో తెలంగాణ ప్రజలకు చేసింది. ఏమీ లేదని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వము కేవలం ధనవంతుల అభివృద్ధి కోసమే పనిచేస్తుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్లు కుంభకోణం జరిగిందని దీనిపై ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా కేటాయించిన నిధులను ఇతర పనులకు వెచ్చిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వము కుంభకోణాలు చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వము పై చర్యలు తీసుకోవడం లేదని, కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులపై సిబిఐ, ఈడీతో విచారణ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. టిఆర్ఎస్, బీజేపీ పార్టీ ఒకటే అని, ఒకరికి ఒకేస్టే మరొకరికి వేసినట్లేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రంలో మరోసారి అడుగు పెట్టబోతుందని దీనికి గాను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ ఆరు గ్యారెంటీలను పక్క ప్రణాళికతో 100% అమలు చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పాతర్ల అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగుల కోసం వార్షిక జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేస్తామని, 2లక్షల ఉద్యోగాలను ఇస్తామని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబాల్లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగము ఇస్తామని, రెండు లక్షల వరకు బ్యాంకుల్లో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రమునందులో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని వారిని కాపాడుకోవాల్సిన పూర్తి బాధ్యత తమపైనే ఉందని వెల్లడించారు. దీనికిగాను ప్రతి పంటపై రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీర శ్యామ్ నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే అభ్యర్థి శ్యామ్‌నాయక్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని, ఇందిరమ్మ కన్న కలలను సాకారం చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని, ఆడ ప్రాజెక్టు కింద కెనాల్ నిర్మాణాలను మరమ్మత్తులు చేపడుతామని, గుండి గ్రామ వద్ద నిర్మిస్తున్న వంతెనను త్వరగా పూర్తి చేస్తామని, గత పది ఏళ్లలో ప్రభుత్వం చేయని పనులను వచ్చే ఐదేళ్లలో చేసి చూపిస్తానని భరోసా కల్పించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గైహాజరు కావడంతో ప్రజలు కొంత నిరాశకు గురయ్యారు. ఈ మహిరంగ సభలో మాజీ ఎమ్మెల్యే రేఖ శ్యాంనాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ రాజయ్య, మహారాష్ట్ర మాజీ మంత్రి అశోక్ చౌహాన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మానిక్ రావు ఠాక్రే, కర్ణాటక ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్, స్థానిక నాయకులు గణేష్ రాథోడ్ బద్రి సత్యనారాయణ భోగి ఉపేందర్ అనిల్ గౌడ్, సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రావి శ్రీనివాస్ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## 2023 విశ్వసుందరిగా నికరాగువా భామ

# షెన్నిస్ పలాసియోస్

**నికరాగువా, నవంబరు 19:** ప్రతిష్ఠాత్మక 'మిస్ యూనివర్స్' కిరీటాన్ని షెన్నిస్ పలాసియోస్ దక్కించుకున్నది. నికరాగ్వా దేశానికి చెందిన 23 ఏళ్ల షెన్నిస్ పలాసియోస్ 'మిస్ యూనివర్స్-2023' టైటిల్‌ను గెలుచుకున్నది. ఇక గత యేడాది చాంపియన్ మాజీ విశ్వసుందరి ఆర్బోనీ గాబ్రియేల్ ఈ కిరీటాన్ని షెన్నిస్‌కు అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక అందాల పోటీల్లో ఎంతో ప్రాముఖ్యత సొంతం చేసుకున్న 72వ మిస్ యూనివర్స్ పోటీలు శాన్‌సాల్వడార్ వేదికగా ఆదివారం అట్టహాసంగా జరిగాయి. 84 దేశాల నుంచి యువతులు ఇందులో పాల్గొన్నారు. ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్న తొలి నికరాగువా మహిళగా షెన్నిస్ పలాసియోస్ నిలిచింది. ఇక థాయ్‌లాండ్‌కు చెందిన అంటోనియా పోర్సిల్డ్ మొదటి రన్నరప్‌గా నిలువగా.. ఆస్ట్రేలియాకు చెందిన మోరాయా విల్సన్ రెండో రన్నరప్‌గా నిలిచింది.

# 24, 25న రాష్ట్రానికి రానున్న ప్రధాని

**హైదరాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ, బిసి ముఖ్యమంత్రి ప్రకటన తరువాత ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కర్ణాటకలో కాంగ్రెస్ అమలుకాని నోటికి హామీలతో విఫలమవ్వడంతో తెలంగాణ ప్రజలంతా బిజెపికే మద్దతు తెలిపేందుకు భావిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం12.30గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు. 12.35గంటలకు బేగంపేటకు చేరుకుని అక్కడి 1గంటలకు జనగామ పబ్లిక్ మీటింగ్, అక్కడి నుంచి 2.45గంటలకు కోరుట్లకు చేరుకుని 3గంటల నుంచి 3.40గంటల వరకు సభలో పాల్గొంటారన్నారు. తిరిగి 4.45గంటలకు బేగంపేటకు చేరుకుంటారన్నారు. సాయంత్రం 5.30గంటల నుంచి 7గంటల వరకు రోడ్ షో పాల్గొంటున్నాని తెలిపారు. ఈనెల 25,26 తేదీలలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ హుజురాబాద్, మహేశ్వరంలో పాల్గొంటారని తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ 24,25,26 తేదీలలో వస్తున్నారని తెలిపారు. అస్సాం సిఎం హిమంత్ బిశ్వశర్మ, గోవా సిఎం ప్రమోద్ సావంత్ రోడ్‌షోలు నిర్వహిస్తారని తెలిపారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఈనెల 21వ తేదిన వస్తున్నారన్నారు. నవంబరు 20న నితిత్ గడ్కారి ఎల్లారెడ్డి అసెంబ్లీ ఉదయం 11.30గంటలకు, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2గంటలకు పాల్గొంటారని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సోమవారం ఉదయం.10.30గంటకు ముషీరాబాద్ పాల్గొంటారని తెలిపారు. నవంబరు 24, 25 తేదీలలో ప్రధాని నరేంద్రమోడి మరోసారి వస్తున్నారని తెలిపారు.

## కన్నయ్య ఆత్మహత్య

≫ కన్నయ్యగౌడ్ ఉరివేసుకొని బలవన్మరణం పొందారు. నిజామాబాద్‌లో ఈసంఘటన తీవ్ర కలకలం రేపింది. గాయత్రినగర్‌లో నివాసం వుండే కన్నయ్యకుమార్‌గౌడ్ శనివారం రాత్రి ఫ్యాన్‌కు ఉరివేసుకొని వుంటారని స్థానికులు భావిస్తున్నారు. కన్నయ్య కుమార్ గౌడ్ ఫోన్‌ను సైబర్‌నేరగాళ్లు హ్యాక్‌చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్ కూడా సైబర్‌నేరగాళ్లు హ్యాక్‌చేసారు. మార్ఫింగ్ వీడియోలతో డబ్బులు ఇవ్వాలని బ్లాక్‌మెయిల్ చేయడం మొదలుపెట్టారు. కన్నయ్య జీవితంలో కొత్తఇంటిని నిర్మించుకున్నారు. రెండు రోజుల్లో నూతనగృహప్రవేశ ముహూర్తం కూడా పెట్టుకున్నారు. ఫోన్ హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్ళపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పోలీసులను కోరుతున్నారు. ఘటన స్థలానికి చేరుకొన్న నాలుగో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కెసిఆర్ జైలుకే

≫ రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రాగానే అవినీతి అక్రమాలకు పాల్పడిన సిఎం కెసిఆర్, కెటిఆర్, కవిత, హరీష్‌రావు, సంతోష్‌రావులపై పూర్తిగా విచారణ చేసి జైలుకు పంపిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా మార్చుతామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాక్షస పాలనను సాగిస్తున్నారని, బిఆర్ఎస్ అంటే భ్రష్టా చార్ రాక్షసుల సమితిగా ముఠగా ఏర్పడి రాష్ట్ర ఖజానను దోచుకుంటున్నారన్నారు. ఓట్లకోసమే సిఎం కెసిఆర్ ఓవైసి ఇషారాలపై పనిచేస్తున్నారని, తెలంగాణలో ఉర్దును రెండవ బాషగా ప్రకటించడం సిగ్గుచేటన్నారు. 30 లక్షల కోట్లతో డిజైన్ చేసిన కాళేశ్వరం ప్రాజెక్టును 1.20 లక్షల కోట్లకు పెంచి పూర్తిగా అవినీతికి పాల్పడి దోచుకుంటున్నారని, తెలంగాణలో నిర్మించిన ఓ బ్రిడ్జి కుంగిపోవడమే ప్రభుత్వ అవినీతికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు ప్రజలకు నమ్మకం లేదన్నారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం 5 లక్షల కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిని మోదీ ప్రభుత్వం మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం సహకరించడంలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 5 లక్షల 20 వేయిల కోట్లను వివిధ పథకాలను వెచ్చించామని, తెలంగాణలో 2500 కిలోమీటర్ జాతీయ రహదారును అభివృద్ధి చేశామన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి 4 సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. ప్రపంచంలోనే ఐదవ ఆర్థికవ్యవస్థగా మోదీ ప్రభుత్వం అభివృద్ధి చెందిందని, తెలంగాణలో బిసిని సిఎంగా చేస్తామన్నారు. బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే వరికి మద్దతు ధర 3000 రూపాయలు, ఎరువుల కోసం 2100 ఇన్‌పుట్ సబ్సిడిని అందజేస్తామన్నారు. మహిళలకు 1 శాతం వడ్డికి రుణాలను అందిస్తామన్నారు. బిజెపి పార్టీ కుటుంబ వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో ఉద్యమకారుల, ప్రజల బలిదానాలపై ఏర్పడ్డ తెలంగాణలో ఫలాలను కెసిఆర్ కుటుంబం అనుభవిస్తుందన్నారు. అవినీతి అధికార దాహంతో తెలంగాణ సంపదను దోచుకుంటు, యువతకి ఉద్యోగాలు ఇవ్వకుండా ధరణి పేరుతో భూములను కాజేస్తున్నారన్నారు. మోదీ ప్రభుత్వం నాలుగు కోట్ల ఇండ్లను మంజూరు చేస్తే, చేవెళ్లలో మాత్రం తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఒక్కరికి కూడ డబుల్ బెడ్ రూంలను ఇవ్వలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. చేవెళ్ల ప్రాంతం పూర్తిగా వెనుకబడిందని, బిజెపి అధికారంలోకి రాగానే చేవెళ్లను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సంను అధికారికంగా నిర్వహించి తెలంగాణ అత్మగౌరవంను కాపాడుతామన్నారు. రానున్న ఎన్నికల్లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నంను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, మదన్‌గౌడ్, నవీన్, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి ఆనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, శుక్లపక్షం
అష్టమి రా.3.16, ధనిష్ఠరా.9.26
వ.తె.4.12-5.43, దు.మ.12.15-1.00
2) మ.2.30-3.16
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం మ.7.30-9.00 వరకు

## వారాఫలం

**మేషం :** అంతగా ప్రాధాన్యతలేనటువంటి బాధ్యతను స్వీకరించవలసి వస్తుంది.

**వృషభం :** వ్యక్తిగత అవసరాలను దృష్టిలో ఉంచుకొని తదనుగుణంగా నడచుకుంటారు.

**మిథునం :** విందు, వినోద కార్యక్రమాలకు దూరంగా ఉంటారు. అనుకూలమైన సమాచారం అందుకుంటారు.

**కర్కాటకం:** సమస్యలు శ్రుతిని మించి రాగాన పడకుండా జాగ్రత్తలు వహిస్తాం.

**సింహం :** క్లిష్టమైన సమస్యలకు కూడా కొన్ని పరిష్కారమార్గాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**కన్య :** న్యాయపరమైన అంశాలను సానుకూల పరచుకోగలుగుతారు. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** ఉద్యోగాభివృద్ధిని సాధించుకోవడానికి గాను క్రొంగొత్త మార్గాలను అవలంబిస్తారు.

**వృశ్చికం :** అపోహలను రూపు మాపుకునే ప్రయత్నాలను చేస్తారు. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**ధనుస్సు :** దూరప్రాంతాలలోని ఆత్మీయ వర్గంతో సంభాషణలు సాగిస్తారు. గ్రంథపఠనం చేస్తారు.

**మకరం :** విదేశీ ప్రయాణాలు అందుకు సంబంధించిన వ్యవహారాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి.

**కుంభం :** ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేస్తారు. స్తంభించిన అమ్మకాలలో కదలిక ఏర్పడుతుంది.

**మీనం :** మానసిక ప్రశాంతతకు గాను వినోద కార్యక్రమాలపైన దృష్టిని సారిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మళ్లీ అమిత్ షా రాక

≫ పాల్గొంటారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ జుబ్లీహిల్స్, మల్కాజిగిరి నియోజక వర్గాలలో పర్యటిస్తుండగా, బిజెపి ఏపి అధ్యక్షురాలు పురందేశ్వరీ మహేశ్వరం నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించనున్నారు.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:19/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 378775
2nd Prize Rs.7000/- 03743
3rd Prize Rs.3500/-
00560 35722 36133 54253 54549
58744 81039 89169 90392 94700
4th Prize Rs.200/-
1471 1521 1617 1827 2612 3167 5262
6549 8438 9043
5th Prize Rs.100/-
4230 4929 5370 5431 6630 7414 7727
8131 9149 9176
6th Prize Rs.50/-
0219 1701 2949 4393 6224 7505 9463
0319 1723 3017 4432 6358 7509 9491
0379 1835 3085 4521 6424 7567 9522
0403 2002 3093 4584 6436 7775 9645
0577 2022 3382 4675 6711 8180 9814
0596 2137 3417 4785 6746 8370 9823
0845 2270 3582 4818 6863 8487 9929
0883 2321 3628 4820 7166 8583 9950
0903 2346 3707 5485 7169 8855 9954
0906 2415 3907 5608 7206 8887 9994
0988 2423 4056 5687 7287 8952
1182 2644 4109 5758 7415 9020
1456 2660 4172 5946 7429 9190
1467 2700 4222 5998 7432 9253
1548 2862 4274 6167 7454 9299

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 131738
2nd Prize Rs.7000/- 07702
3rd Prize Rs.3500/-
00474 16346 36598 51556 58924
61853 65151 70324 84483 90587
4th Prize Rs.200/-
0480 0916 2185 2596 3108 4114 4267
7265 8139 8553
5th Prize Rs.100/-
0871 1527 2086 2455 3708 4805 4890
6129 8109 9249
6th Prize Rs.50/-
0035 1321 2374 3635 5142 6531 9161
0099 1371 2443 3741 5506 6590 9175
0167 1425 2588 3815 5589 6591 9197
0234 1485 2828 3900 5594 6608 9295
0261 1548 2882 4140 5622 6983 9334
0350 1675 2962 4156 5690 7228 9343
0447 1723 3041 4194 5849 7308 9716
0468 1740 3187 4341 5865 7463 9765
0688 1785 3241 4422 5883 7631 9793
0742 1877 3272 4706 5893 7926 9873
0765 2037 3370 4797 5992 8143
0849 2048 3425 4803 6096 8251
0884 2124 3462 4818 6098 8615
1197 2181 3514 4832 6438 8919
1243 2269 3515 4931 6469 8928

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:19/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 481956
2nd Prize Rs.7000/- 97940
3rd Prize Rs.3500/-
07847 09419 11478 13002 17399
33166 36031 59604 68425 74921
4th Prize Rs.200/-
0822 4517 5974 7561 8690 8707 8780
8833 8865 9918
5th Prize Rs.100/-
0030 1032 1236 1709 2080 5605 6295
7537 7928 8801
6th Prize Rs.50/-
0035 2130 3348 4426 5685 7401 8887
0259 2150 3376 4465 5835 7530 8934
0398 2163 3494 4477 6048 7595 9039
0466 2200 3706 4513 6055 7629 9304
0619 2332 3756 4748 6220 7637 9430
0637 2354 3811 4903 6382 7721 9599
0802 2463 3841 5074 6424 7793 9627
1106 2705 3868 5186 6480 7830 9694
1350 2792 3901 5233 6610 8073 9730
1370 2848 3908 5286 6676 8178 9779
1602 2850 3962 5362 6694 8304
1673 2983 4057 5373 6748 8349
1724 2998 4100 5375 6854 8802
1883 3020 4308 5590 6889 8866
1982 3306 4384 5661 7188 8867

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 679284
2nd Prize Rs.7000/- 19675
3rd Prize Rs.3500/-
20700 32772 45873 47115 67375
82569 83997 88656 93454 93607
4th Prize Rs.200/-
0293 1283 1366 3168 5492 5944 6205
7463 7948 9550
5th Prize Rs.100/-
0050 0626 1046 2883 3923 4126 4137
5529 5647 7814
6th Prize Rs.50/-
0040 1757 3559 4896 6291 8015 9162
0094 1995 3712 5015 6372 8284 9247
0129 2015 3822 5034 6408 8333 9286
0423 2033 3965 5204 6416 8388 9317
0451 2203 4069 5222 6467 8445 9427
0564 2263 4160 5302 6513 8649 9507
0579 2351 4169 5459 6700 8758 9529
0634 2440 4271 5524 6922 8778 9777
0650 2525 4340 5666 6966 8834 9796
0797 2533 4476 5801 7146 8893 9935
0926 2619 4507 6056 7353 8897
0930 2653 4588 6086 7472 9007
1121 2764 4741 6124 7511 9047
1363 3101 4823 6204 7553 9124
1677 3531 4828 6264 7595 9130

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:19/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 736759
2nd Prize Rs.7000/- 43804
3rd Prize Rs.3500/-
14033 15212 17088 20523 34067
55796 60465 69024 88110 98388
4th Prize Rs.200/-
0002 1027 1262 1714 4377 8091 8784
9034 9385 9898
5th Prize Rs.100/-
1596 3620 3632 4905 6264 6775 7111
7262 7517 8186
6th Prize Rs.50/-
0107 1976 3479 5008 6400 7786 9315
0264 2027 3491 5017 6477 7838 9372
0470 2028 3553 5252 6509 8158 9422
0476 2087 3724 5448 6551 8192 9449
0716 2144 3751 5700 6850 8405 9626
0751 2594 3766 5701 7035 8475 9679
0916 2653 3925 5779 7169 8587 9690
0971 2798 4088 5843 7355 8667 9731
1115 2883 4212 5857 7359 8837 9821
1136 2948 4487 5965 7401 8855 9986
1376 3000 4546 6054 7440 9152
1470 3078 4603 6158 7558 9164
1518 3120 4690 6307 7564 9181
1556 3139 4856 6308 7593 9221
1634 3240 4921 6387 7628 9252

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 494942
2nd Prize Rs.7000/- 52327
3rd Prize Rs.3500/-
02771 03808 09539 19558 21075
37003 63720 74676 84520 90432
4th Prize Rs.200/-
0142 0423 2570 3352 3596 3811 4097
7020 7398 7450
5th Prize Rs.100/-
0263 2584 6322 6442 7496 8133 8527
8976 9018 9037
6th Prize Rs.50/-
0011 2510 3457 4800 6450 7560 8497
0035 2641 3609 4848 6541 7565 8532
0623 2643 3692 4941 6591 7638 8879
0813 2725 3722 5039 6661 7698 9162
0984 2783 3774 5074 6675 7749 9276
1002 2813 3844 5251 6785 7772 9315
1018 2927 3911 5393 6819 7777 9410
1136 2931 3950 5566 6917 7806 9508
1342 3020 4170 5849 6925 7885 9692
1354 3062 4187 5855 6934 7962 9765
1395 3280 4196 5856 7022 8067
1977 3285 4335 5884 7100 8198
2058 3366 4547 5955 7447 8200
2091 3428 4748 6180 7448 8224
2245 3441 4768 6294 7541 8492

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:19/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 465436
2nd Prize Rs.7000/- 26558
3rd Prize Rs.3500/-
01034 03972 13786 13876 19735
33176 37759 40760 81397 94847
4th Prize Rs.200/-
0212 0603 0779 1935 3001 6621 7376
9105 9187 9382
5th Prize Rs.100/-
0687 1174 3137 3188 6465 7272 7475
8184 8982 9125
6th Prize Rs.50/-
0005 1546 2671 4467 6196 7732 8774
0202 1554 2685 4582 6284 7740 9050
0426 1559 2911 4609 6402 7772 9089
0460 1608 3286 4658 6476 7822 9168
0493 1637 3514 5240 6737 8000 9312
0824 1674 3516 5290 6963 8045 9562
0882 1679 3599 5304 7237 8119 9587
0942 1830 3610 5500 7247 8235 9728
1037 1890 3628 5563 7358 8445 9760
1126 1959 3814 5580 7463 8630 9973
1201 2088 3848 5585 7558 8666
1321 2118 3853 5702 7623 8672
1336 2392 4028 5870 7652 8680
1386 2408 4107 5950 7653 8689
1497 2523 4252 6093 7673 8714

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 583444
2nd Prize Rs.7000/- 96801
3rd Prize Rs.3500/-
09659 11221 13333 13906 15248
47164 52172 60535 76529 83810
4th Prize Rs.200/-
0346 0481 1587 1742 2952 3560 7163
7317 8577 8599
5th Prize Rs.100/-
0950 0998 2183 2222 2969 3641 5997
7362 8513 9037
6th Prize Rs.50/-
0005 2009 4608 5676 6983 8100 9280
0035 2060 4625 5693 7313 8109 9405
0138 2395 4651 5753 7360 8164 9560
0160 2463 4691 5795 7493 8314 9605
0316 2466 4831 5830 7517 8408 9663
0358 2524 4923 6052 7688 8548 9749
0680 2957 4936 6195 7733 8560 9872
0837 3028 4977 6202 7742 8592 9911
0866 3102 5002 6217 7788 8648 9932
1075 3320 5041 6237 7789 8673 9994
1167 3481 5097 6279 7849 8828
1243 3685 5327 6476 7853 8842
1509 4163 5430 6580 7899 8965
1646 4258 5474 6658 7919 9004
1962 4535 5629 6831 8070 9029

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:19/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 234824
2nd Prize Rs.7000/- 33342
3rd Prize Rs.3500/-
00347 00645 27899 43076 45571
55614 77534 81074 86936 92511
4th Prize Rs.200/-
0716 1563 2387 3723 4193 4892 6949
8209 8449 8759
5th Prize Rs.100/-
0003 1180 4168 5545 5881 7377 8235
8992 9139 9902
6th Prize Rs.50/-
0037 1893 3542 5326 6352 7705 9040
0086 2113 3577 5414 6548 7959 9091
0367 2229 3683 5426 6630 8036 9197
0377 2322 3695 5433 6734 8213 9219
0392 2378 3843 5461 6780 8216 9392
0418 2392 3903 5525 6901 8261 9521
0549 2490 3988 5639 6966 8284 9530
0556 2824 4186 5665 7107 8306 9734
0677 2948 4277 5804 7214 8322 9780
0813 2960 4328 5818 7308 8348 9867
0962 3007 4422 5897 7362 8536
1187 3279 4436 5969 7367 8642
1348 3315 4648 6043 7440 8689
1507 3330 5037 6098 7448 8739
1605 3500 5183 6325 7574 8843

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 946281
2nd Prize Rs.7000/- 67119
3rd Prize Rs.3500/-
13533 38924 39456 40284 44209
53298 70062 80052 82304 91155
4th Prize Rs.200/-
0148 2912 3609 3929 5502 5792 6244
6298 8066 8398
5th Prize Rs.100/-
0556 0968 1178 1801 3339 3643 4168
6576 7406 8722
6th Prize Rs.50/-
0101 1192 3676 5247 6260 7394 8895
0238 1798 3772 5260 6274 7423 9152
0293 2464 3909 5287 6347 7693 9268
0390 2591 3917 5302 6524 7716 9390
0489 2606 4152 5400 6818 7734 9473
0505 2647 4296 5586 6882 7735 9522
0704 2709 4478 5620 6902 7984 9573
0753 2754 4513 5753 6994 8058 9590
0799 3172 4563 5787 7014 8261 9766
0810 3205 4612 5817 7111 8373 9991
0900 3256 4863 5954 7122 8773
1008 3274 4868 6011 7288 8799
1033 3512 4926 6189 7298 8817
1077 3595 5023 6202 7311 8866
1164 3631 5120 6235 7393 8890

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:19/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 315536
2nd Prize Rs.7000/- 49625
3rd Prize Rs.3500/-
12530 19508 26852 35856 47474
55878 67961 81276 83465 96872
4th Prize Rs.200/-
0047 1149 1173 1185 2451 2742 4542
4707 6575 9530
5th Prize Rs.100/-
1382 1828 1851 1909 2041 2599 2944
4379 5392 9750
6th Prize Rs.50/-
0030 1401 3571 5229 6728 8016 9299
0031 1500 3632 5244 6779 8035 9343
0146 1935 3810 5377 6860 8118 9382
0202 1955 3870 5385 6898 8328 9535
0403 2108 4075 5470 6977 8356 9553
0812 2136 4436 5651 6980 8444 9623
0825 2142 4650 5653 7016 8523 9721
0837 2173 4705 5811 7124 8556 9893
1087 2273 4735 5965 7138 8756 9926
1162 2345 4793 6219 7548 8834 9996
1181 2633 4840 6382 7555 8878
1193 2946 4921 6440 7837 9030
1217 3000 4963 6462 7838 9032
1321 3455 5059 6593 7907 9101
1356 3528 5168 6678 7953 9244

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 126874
2nd Prize Rs.7000/- 83962
3rd Prize Rs.3500/-
14343 25785 34685 35758 46789
56323 68064 68953 79962 85654
4th Prize Rs.200/-
2282 4892 5448 5450 5969 6217 6283
6953 7269 9261
5th Prize Rs.100/-
0703 1712 2629 3167 5086 6723 7980
7981 8048 8568
6th Prize Rs.50/-
0058 1131 3243 4656 6242 7878 9007
0248 1319 3292 4774 6250 7893 9240
0268 1503 3326 4862 6356 7942 9252
0357 1598 3348 4908 6372 8120 9270
0362 1890 3682 5028 6576 8122 9323
0586 1914 3711 5160 6745 8221 9390
0611 2111 3867 5308 6931 8291 9430
0635 2165 3950 5379 7152 8449 9727
0700 2433 4101 5555 7184 8464 9730
0715 2627 4288 5591 7191 8684 9832
0784 2654 4361 5642 7274 8759
0844 2672 4363 5899 7363 8765
0913 2786 4445 6112 7554 8789
0923 3122 4542 6158 7640 8840
1025 3197 4647 6230 7679 8971



మీట్ ది ప్రెస్‌లో పిసిసి చీఫ్ రేవంత్

## ప్రజలను బానిసలుగా చూసే కెసిఆర్

# గద్దెదిగాలి

**విద్యుత్ ఉత్పత్తి కెసిఆర్‌కు చేతకాక ఛత్తీస్‌గఢ్ నుంచి కొనుగోలు**

కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి బిఆర్ఎస్ భయపడుతోంది

బిజెపికి 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో డిపాజిట్లు గల్లంతు

**సచివాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తాం : మీట్ ది ప్రెస్‌లో పిసిసి చీఫ్ రేవంత్**

**హైదరాబాద్, నవంబర్ 19,ప్రభాతవార్త:** 'కెసిఆర్‌కు విద్యుత్ ఉత్పత్తిచేత కాక, కాంగ్రెస్ పాలిత ఛత్తీస్‌గఢ్ నుంచి కొనుగోలు చేస్తున్నాడని సొంతగా విద్యుత్ ఉత్పత్తి చేయలేని, విద్యుత్ ఉత్పాదన సామర్థ్యంను నిర్లక్ష్యంగా తగ్గించిన ఈ ముఖ్యమంత్రి కాంగ్రెస్‌పై అసత్య ఆరోపణలను చేస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రజలను బానిసలుగా చూస్తున్న కెసిఆర్‌ను గద్దెదించేందుకు ప్రజలు ఎన్నికల రూపంలో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ జర్నలిస్టు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు పాల్గొనబోయే చివరి ఉద్యమం నవంబర్30 కావాలి. ఓట్ల ఉద్యమం పరిపాలన మార్పుకోసం కాదు అధికారం కోసం కాదు ఆత్మగౌరవం కోసం జరిగే ఉద్యమం దీనికి మీడియా కూడా మద్దతు అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రైవేటు కంపెనీల నుంచి అత్యధిక ధరకు విద్యుత్‌ను కెసిఆర్ కొనుగోలు చేశారని ఆరోపించారు. యూనిట్‌కు రూ.3 వెచ్చించాల్సిన దానిని 14 రూపాయలకు కొన్నాడని ఆయన ఆపాదించారు. ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్ మాత్రమే అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఎనిమిది నుంచి 10గంటలు మాత్రమే ప్రస్తుతం ఇస్తున్నారు. ధరణివల్ల భూ దోపిడి జరిగింది. ధరణి లొసుగులతో లక్షన్నర ఎకరాలభూమిని కెసిఆర్ కుటుంబం దోచుకుంది. ధరణి లోపాలు సవరణ చేసేందుకు కాస్రా పహాణి లాంటి మాన్యువల్ రికార్డులలను యథాతథంగా భూమాత ద్వారా డిజిటల్ చేస్తాం. దీనిపై కెసిఆర్ అబద్దాలు చెబుతున్నారు. మా ఆరు గ్యారెంటీలు అసాధ్యమని కెసిఆర్ దానిపై రాజముద్రవేశారు. కానీ మా మేనిఫెస్టో మాకు ఖురాన్, బైబిల్, భగదవద్గీత అని ఆయన నమ్మబలికారు. రాష్ట్రంలో సంకీర్ణం అనేచర్చలేదు మాకు 80నుంచి85 సీట్లు వచ్చుడు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సచివాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోను చూసి బిఆర్ఎస్ భయపడుతోందని ఆయన అన్నారు. అర్హతకలిగిన అందరికి అవకాశం కల్పించడమే కాంగ్రెస్ విధానం అని ఆయన అన్నారు. రైతులకు ఒకే పర్యాయం రెండులక్షల రూపాయల ఋణమాఫీ చేస్తామని ఆయన ప్రకటించారు. అధికారం కోల్పోతామనే భయంతో కెసిఆర్‌విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. యూపిఎస్‌సి తరహాలోనే నియమాకాలు తెలంగాణ పిఎస్‌సితో పారదర్శకంగా చేస్తామని రేవంత్ వివరించారు. టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేస్తాను. పేపర్ లీకేజిపై నిష్పక్షపాతంగా విచారణ చేయిస్తాను. బిజెపి ప్రాజెక్టుల నిర్మాణంలో నిపుణుల కమిటి నివేదిక తీసుకోలేదు. కెసిఆర్ ఉద్యమకారుడు కాదు ఫక్తు రాజకీయనాయకుడే అందువల్లే తెలంగాణ ఉద్యమకారులకు దక్కాల్సిన గౌరవందక్కలేదు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి వారికి అండగావుంటాం. స్వాతంత్ర సమరయోధులతో సమానంగా తెలంగాణ ఉద్యమకారులను గౌరవిస్తాం. అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సమస్యలు తీర్చుతాం. బిసి గణన చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్న బిజెపి పట్టించుకోవడంలేదు, అలాంటి పార్టీ బిసిముఖ్యమంత్రి ఎలా చేస్తుందని ప్రజలు నమ్ముతారు?. బిజెపి పది రాష్ట్రాలలో అధికారంలో ఉంటే ఒక్కరు కూడా ఓబిసి ముఖ్యమంత్రి లేరని గుర్తుచేశారు. రాష్ట్రానికి బిసి ముఖ్యమంత్రి చేసే పార్టీ తత్వం ఇదేనా ఆయన నిగ్గదీసి అడినాడు. గతంలో 105 అసెంబ్లీ సెగ్మంట్లలో డిపాజిట్లు బిజెపికి గల్లంతు అయితే ఈసారి 110 నియోజకవర్గాలలలో ఆపార్టీకి డిపాజిట్లు రావని ఆయన అన్నారు.

**నక్సల్ ఎజెండా అమలు చేసింది కాంగ్రెస్**

కాంగ్రెస్‌పాలనలో అందరికి స్వేచ్ఛ వుంటుంది. కెసిఆర్ పాలనలో నిర్భందాలు వుంటాయి. కాంగ్రెస్ ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుంది. నక్సలైట్ల ఎజెండాను అమలు చేసిందే కాంగ్రెస్ పార్టీ మాత్రేమ. 20 ఏళ్ళ రాజకీయప్రస్థానంలో ఏనాడు నేను కక్షపూరిత ధోరణితో వ్యవహరించలేదు. ప్రజలు ఇచ్చే అధికారం వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించను ప్రజాసమస్యల పరిష్కారంకు మాత్రమే వినియోగిస్తాను. కాంగ్రెస్‌కు మంచి పేరు వస్తుందని ఎస్ఎల్‌బిసిని రద్దుచేశాడు కెసిఆర్. అధికారంలోకి రాగానే ఎస్ఎల్‌బిసిని పూర్తిచేస్తాను. ప్రగతి భవన్‌ను డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ భవన్‌గా మార్చుతాం. ఆదాయం పెంచడం పేదలకు పంచడం కాంగ్రెస్ విధానంను ఆచరించి సంక్షేమ రాజ్యం తెలంగాణలో స్థాపిస్తాం. కెసిఆర్‌లా ఉన్నవాటిని కూలగొట్టికొత్త భవనాలు కట్టడం వంటి సంస్కృతి ఇక కాంగ్రెస్‌పాలనలో వుండబోదు. ఎఫ్‌బిఆర్ఎం నిబంధనలకు అనుగుణ్యంగా ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరిస్తాం. ప్రపంచంతో పోటిపడేలా విద్యలోనాణ్యతాప్రమాణాలు పెంచేలా కృషిచేస్తాం. ఉద్యోగం ఉపాధి పరంగా అంతర్జాతీయంగా యువత రాణించేలా నైపుణ్యం అభివృద్ధి చేస్తాం. అత్యవసరాలు నిత్యవసరాలు తక్కువ ధరకు అందేలా కాంగ్రెస్ దృష్టిసారిస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు వ్యవహరించి రాష్ట్రం అభివృద్ధి పథంవైపు తీసుకెళ్ళుతారనేది కాంగ్రెస్ హైకమాండ్ మాత్రమే నిర్ణయిస్తుందని దానికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కట్టుబడి వుంటారని రేవంత్ ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కెసిఆర్ రేషనలైజేషన్ పేరుతో మూసివేసిన 12వేలపాఠశాలలను తిరిగి తెరిపిస్తాం. ప్రభుత్వ స్కూల్, కాలేజిలలో ఖాళీలను భర్తీచేస్తాం. గత పదేళ్ళుగా నియామక ప్రక్రియ జరగలేదు. కెసిఆర్‌కుఫెడరలల్ స్ఫూర్తి తెలియదు ఆయన రాచరికం అనుకుంటున్నాడు. రాష్ట్ర ఆదాయం ఆధారంగా ప్రాధాన్యతలు వుంటాయి. కర్ణాటకలో కెసిఆర్ పెన్షన్ కంటే మహిళలకు అధికంగా నగదు బదిలీ అవుతుంది.

# నిండు గర్భిణి.. మహిళా న్యాయవాదికి ఊరట

## ● సొంత ఊరులోనే జ్యుడీషియల్ పరీక్ష రాసేందుకు కర్ణాటక హైకోర్టు అనుమతి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** నిండు గర్భిణీ అయిన మహిళా న్యాయవాదికి కర్నాటక హైకోర్టులో ఊరట లభించింది. జ్యూడీషియల్ ఎగ్జామ్‌ను తన సొంత పట్టణం మంగళూరులోనే రాసేందుకు ఉన్నత న్యాయస్థానం అనుమతించింది. వివరాలు ఇలా ఉన్నాయి. 57 జిల్లా సివిల్ జడ్జ్ పోస్టుల భర్తీకి కర్నాటక హైకోర్టు నోటిఫికేషన్ జారీ చేసింది. మంగళూరుకు చెందిన నేత్రావతి న్యాయవాది. గర్భిణీ అయిన నేత్రావతి జ్యూడిషియల్ ఎగ్జామ్ రాస్తున్నారు. జూలైలో ప్రిలీమినరీ పరీక్ష పాసయ్యారు. ఈ నెల 18,19 తేదీలలో జరిగే మెయిన్ పరీక్ష రాయాల్సి ఉంది. ఈ తేదీలలో ఆమె ఎనిమిదిన్నర నెలల నిండు గర్భిణీ అవుతుంది. కదలటానికి వీలు పడదు. అందువల్ల సొంత ఊరులోనే పరీక్ష రాసేందుకు అనుమతించాలని నేత్రావతి హైకోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్ విచారణకు చీఫ్‌జస్టిస్ ప్రసన్న బి వరేలి 5 మంది న్యాయమూర్తులు జస్టిస్ పిఎస్ దినేష్‌కుమార్, జస్టిస్ కె సోమశేఖర్, జస్టిస్ ఎస్ సునీల్‌దత్ యాదవ్, జస్టిస్ అశోక్ ఎస్ కనాగీ, జస్టిస్ ఎం నాగప్రసన్నతో కూడిన కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటి విచారించి న్యాయవాది నేత్రావతి సొంత ఊరిలోనే పరీక్ష రాసేందుకు అనుమతి ఇవ్వడం సమంజసంగా ఉంటుందిని సీజేకు నివేదిక సమర్పించింది. కమిటి నివేదికను సీజే ఆమోదించి ఆమె సొంత ఊరిలోనే పరిక్ష రాసేందుకు ఈ నెల 17 న అనుమతి మంజూరు చేశారు. కర్నాటక హైకోర్టు జారీ చేసిన ఈ ఉత్తర్వులు ఇకపై దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు రూలింగ్‌గా ఉపయోగపడే అవకాశముంది.

# బిజెపికి అధికారం ఖాయం

## హామీల అమలులో కెసిఆర్ ప్రభుత్వం విఫలం

## సింగరేణి తెలంగాణకు గుండెకాయ

## పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఈటల రాజేందర్


**నస్పూర్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఈటల రాజేందర్ మాట్లాడుతూ హామీలు అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, యువకుడు, ఉన్నత విద్యావంతుడైన వెరబెల్లి రఘునాథ్‌ను కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి సంస్థ గుండెకాయ లాంటిదని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చిందని, ఓపెన్ కాస్ట్‌లో మట్టి వెలికి తీయాల్సిన కంపెనీలు ప్రస్తుతం బొగ్గు కూడా వెలికి తీస్తున్నాయని అన్నారు. సింగరేణి ప్రాంత ఓట్లు కేసీఆర్‌కు గెల వాలంటే సింగరేణి రావాల్సిన బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగకపోవడంతో కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే దేశలో ఎక్కడా లేనివిధంగా క్వింటాల్ వరి ధాన్యా నికి తరుగులేకుండా 3100 రూపాయలు చెల్లిస్తామన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్య మంత్రి చేస్తామనగానే కొంతమంది పార్టీని వీడారని, బీసీలు అంటే వారికి అంత చిన్న చూపా అని అన్నారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతుండగా జై ఈటెల, సీఎం ఈటెల అంటూ బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలంగాణలో పేద ప్రజలకు డబుల్‌బెడ్ ఇళ్లు ఇస్తానని, నిరుద్యోగ భృతి, ఇండ్ల స్థలాలు, రుణ మాఫీ చేస్తామని మోసం చేసిన ఘనుడు కేసీఆర్ అని, అరచేతిలో బెల్లం పెట్టి మోచేతి నాకించు రకం కేసీఆర్ అని అన్నారు. హుజురాబాద్‌లో తనను ఓడించడానికి 600 కోట్లు ఖర్చు చేశారని దళితబంధు పథకంలో భాగంగా రెండువేల కోట్లు చెల్లించార న్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి వచ్చిన పలువురు ఈటల రాజేందర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఇండస్ట్రీస్‌కు చెందిన రూ. 8 కోట్లు జప్తు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీకి చెందిన చెన్నూరు అభ్యర్థి వివేక్ వెంకట స్వా మికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు చెందిన విశాఖ ఇండస్ట్రీస్ ఖాతాలోని ఎనిమిది కోట్ల రూపాయలను పోలీసు శాఖ ఫ్రీజ్ చేసింది. ఈ నెల 13వ తేదీన హైద రాబాద్‌లోని బేగంపేట్‌లో గల విశాఖ ఇండస్ట్రీస్ నుంచి బషీర్‌బాగ్‌లో గల విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మరో కంపెనీ ఖాతాకు ఎనిమిది కోట్ల రూపాయల నగదు బదిలీ అయ్యింది, ఈ నగదు బేగంపేట్‌లోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో గల విశాఖ ఇండ స్ట్రీస్ ఖాతా నుంచి బషీర్‌బాగ్‌లో గల విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఐడిబిఐ బ్యాంకు ఖాతాకు బదిలీ అయ్యింది. ఒకేసారి ఎనిమిది కోట్ల రూపాయలు ఒక ఖాతా నుంచి మరో ఖాతాకు బదిలీ అయిన విషయమై సమాచారం అందుకున్న సైఫాబాద్ పోలీసులు దీనిపై ఎన్నికల కమిషన్‌కు సమాచారం అందించారు. అనంతరం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు ఖాతాలను జప్తు చేయడంతో పాటు విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా వున్న ఐడిబిఐలో గల ఎనిమిది కోట్ల రూపాయలను ఫ్రీజ్ చేశారు. దీనిపై వి చారణ చేస్తున్నట్లు, చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు తెలిపారు.

# అందోలులో బిజెపికి షాక్

## మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన బాబూమోహన్ కుమారుడు ఉదయ్



బాబూమోహన్ కుమారుడు ఉదయ్‌కి బిఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరీశ్‌రావు

**జోగిపేట, నవంబరు 19, ప్రభాతవార్త:** అందోలు నియోజకవర్గంలో బిజెపికి భారీ షాక్ తగిలింది. అందోలు బిజెపి అభ్యర్థి బాబూమోహన్ కొడుకు ఉదయ్ బాబూమోహన్ ఆదివారం మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ఉదయ్ బాబూమోహన్ తన అనుచరులతో కలిసి బిఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి హరీష్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉదయ్ బాబూమోహన్ అందోలు నియోజకవర్గం నుంచి బిజెపి టికెట్ ఆశించి భంగపడ్డారు. బిజెపి టికెట్ విషయంలో తండ్రీ కొడుకుల మధ్య వివాదం ఏర్పడింది. ఇది ఊహించని పరిణామాలకు దారితీసింది. అందోలు బిజెపి టికెట్ బాబూమోహన్‌కు కేటాయించగా, ఆయన కుమారుడు ఉదయ్ అనుచరులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. చివరకు ఉదయ్ తన అనుచరులతో కలిసి బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి కేసిఆర్ ప్రభుత్వమే అధికారం చేపట్టనుందని, అందుకు తగిన విధంగా తాముకూడా పార్టీ పటిష్ఠానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్‌లో చేరినవారిలో నవీన్, సయ్యసాయి, శేఖర్‌గౌడ్, సాయినాథ్, అర్జున్, లక్ష్మన్, రాఖేష్, గోవింద్, రవి, నరేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మెన్ మఠం బిక్షపతి, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

# నారాయణఖేడ్‌గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తాం

## ● మూడెకరాల సామన్యుడికి మూడువేల ఎకరాల ఆసామికి మధ్య యుద్ధం: ఎంపి బండి సంజయ్‌కుమార్

**నారాయణఖేడ్, నవంబరు 19, ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌లో మూడె కరాల సామాన్యుడికి మూడు వేల ఎకరాల ఆసామి మధ్య యుద్ధం మొద లైందని బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం సంంగారెడ్డి జిల్లా నారా యణఖేడ్‌లో బిజేపీ అభ్యర్థి జనవడె సంగప్ప తరపున రోడ్‌షో కార్యక్రమం ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. నారాయణఖేడ్‌లో భవానీ మందిర్ నుంచి ప్రారంభమైన రోడ్‌షో కార్యక్రమం మంగల్‌పేట్ నుంచి రాజీవ్‌గాంధీ ఛౌరస్తా మీదుగా బసవ్వేరచౌక్ వద్దకు చేరుకుని అక్కడ నిర్వ హించిన రోడ్‌షో కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల కోసం పోరాడితే కేసిఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులు అని ఓటుతో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలకు ఈనెల 30వ తేదిన జరిగే ఎన్నికల్లో నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. నారాయణఖేడ్‌లో 70 ఏళ్లుగా పాలి స్తున్న కుటుంబ పాలనను బద్దలుకొట్టి కాషాయ జెండాను ఎగుర వేయాలని అన్నారు.

నారాయణఖేడ్‌లో బిజేపీ అభ్యర్థి జనవడే సంగప్పకు ఈ ప్రాంత ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. నారాయణఖేడ్‌లో గత ఎన్నికల్లో ఎందరో నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారని అవి ఒకటి కూడా అమలు చేయ లేదని అన్నారు. ఈసారి బిజేపీ అభ్యర్థికి గెలిపిస్తే ఖేడ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ బిఆర్‌ఎస్ పార్టీలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే ఆర ఇక్కడున్న రెండు పెద్దకుటుంబాలు నారాయణ ఖేడ్‌ను వెనుకబాటుకు వేశారని ఎద్దేవా చేశారు.



ఆదివారం నారాయణఖేడ్‌లో రోడ్‌షో ప్రచారం నిర్వహిస్తున్న బండి సంజయ్‌కుమార్

తెలంగాణలో రెండుసార్లు కుటుంబపాలన ఉంటేనే రాష్ట్ర పరిస్థితి ఎట్లుందో చూస్తున్నాం ఆరు లక్షల కోట్ల అప్పుచేసి దివాళా తీయించి పుట్టే బిడ్డపైనా కూడా లక్షా 50వేల అప్పు భారం మోపించే విధంగా ఉందన్నారు. ప్యాక్షన్ కుటుం బాలు కదా.. ఏం చేస్తాయోననే భయం అవసరం లేదన్నారు.

సంగప్ప ఉన్నడు, సంగప్ప వెనుక నేనున్నా.. నా వెనుక ది బాస్ మోడీగారు న్నారన్నారు. రాష్ట్రంలో బిజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు నిర్మిస్తామన్నారు. పటాన్ చెరువు, ఆదిలాబాద్, పటాన్ చెరువు నారాయణఖేడ్ నియో జకవర్గం మీదుగా రైల్వే లైన్‌ను ఏర్పాటు చేస్తామ న్నారు. కార్యక్రమంలో కర్ణాటక మాజీమంత్రి ఔరాద్ ఎమ్మెల్యే ప్రభు చౌహాన్, రజీనికాంత్, సాయిరాం, మాణిక్యం, సాయినాత్, నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ అసత్య ప్రచారం తిప్పికొడుతూ ప్రజాచైతన్యం పెంచాలి



ఆదివారం గాంధీభవన్‌లో టిపిసిసి ఎన్నికల ప్రచార వ్యూహా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న విజయశాంతి

## ఎన్నికల ప్రచార వ్యూహా కమిటీతో సమావేశమైన విజయశాంతి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ విజ యాన్ని అడ్డుకొనేందుకు బిఆర్‌ఎస్, బిజెపి చేస్తున్న అసత్య ప్రచారాలను పకడ్బందిగా తిప్పికొడుతూ ప్రజలను నిరంతరం చైతన్యం చేయాలని తెలంగాణ పిసిసి ప్రచార, ప్రణాళిక చీఫ్ కోఆర్డినేటర్ విజయశాంతి అన్నారు. గాంధీభవనల్ ఆదివారం విజయశాంతి అధ్యక్షతన జరగిన టిపిసిసి ఎన్నికల ప్రచార వ్యూహా కమిటీ సమావేశంలో కన్వీనర్లు కోదండరెడ్డి, మల్లు రవి, రమేష్ ముదిరాజ్, రాములు నాయక్, పారిజాత రెడ్డి, రామమూర్తి నాయక్, కోత్వాల్,పుష్పలీల, తదితరులు హాజరై ప్రచారసరళిపై విస్తృతంగా చర్చించారు. విజయశాంతి మాట్లాడుతూ రాజస్థాన్ ఎన్నికల ప్రచారం ముగియడంతోనే ఈనెల 21 నుంచి వచ్చే అఃల భారత కాంగ్రెస్ నాయకులు ఎక్కడెక్కడ ప్రచారం చేస్తే లాభం కలుగుతుందో అక్కడికి వారిని తీసుకొని వెళ్ళడానికి వ్యూహం తయారించాలని అన్నారు. ముఖ్యంగా 28 వరకు గరిష్ఠప్రయోజనం పొందేలా ప్రచారవ్యూహంతో అడుగులు వేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు వచ్చి అబద్ధాలు ప్రజలకు చెబుతున్నారని వాటిపై వివరణ ఇచ్చుకొని వాస్తవాలు ప్రజలు గుర్తించేలా చేయాలని కోరారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఎంఐఎం ఒక్కటే, మోడీ కెసిఆర్ ఒక్కటే అనే విషయం ప్రజలలో చర్చ జరిగేలా చూడాలని ఆమె కోరారు. కోదండరెడ్డి మాట్లాడుతూ ప్రచార కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ విజయశాంతి ఖమ్మం, మహ బూబ్‌నగర్, హైదరాబాద్ పరిసరప్రాంతాలలో ప్రచారం చేయాలని సూచించారు. 28వరకు ఏఐసిసి అగ్రనేతలు చేసే ప్రచార షెడ్యూల్‌ను రూపొందించి విడుదల చేయాలని కోదండరెడ్డి కోరారు. మెదక్, రంగారెడ్డి అలపంపూర్‌లో ఏఐసిసి అగ్రనేతలు ప్రచారంకు వస్తున్నారని తెలిపారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి మాట్లాడుతూ అలంపూర్ నల్లగొండలో ఏఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జునఖర్గే ప్రచారం చేస్తారని ఈఅంశంపై ప్రచారకమిటీ చేపట్టాల్సి న ముందస్తు కార్యచరణ రూపొందించాలని ఆయన కోరారు. ప్రతి ప్రచార సభ ప్రజల్లో చర్చజరగాలని ఆయన సూచించారు.

# యాదాద్రి తరహాలో భద్రాద్రి

## రాములోరి సాక్షిగా భద్రాచలం అభివృద్ధి బాధ్యత నాదే

## రానున్నది బిఆర్‌ఎస్ ప్రభుత్వమే

## ప్రాజెక్టులను ఆపే స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పండి

## పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**భద్రాచలం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భద్రాచలం ప్రజలు ఆలోచించి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కోరారు. ఆదివారం భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన రోడ్ షో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ స్కూల్ క్యాంపస్‌లోని హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్‌లో దిగిన కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్, ఎంపీ మాలోత్ కవిత, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి ప్రతిమను బహూకరించి శాలువాతో సత్కరించి సాదర స్వాగతం పలికారు. అక్కడి నుండి భద్రాచలం చేరుకున్న కేటీఆర్‌కు ఆదివాసీ ప్రజలు వారి సాంప్రదాయ కొమ్ము నృత్యాల నడుమ పార్టీ అభిమానులు గజమాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ .. ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో అధికా రుల విజ్ఞప్తి మేరకు భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దర్శనం చేసుకోవడం కుదరలేదని, మా అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు గెలిచాక ఆయనతో భద్రాద్రి శ్రీరాములవారిని దర్శించుకుంటానని అన్నారు. ఈనాడు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవాలయాన్ని ఎంత గొప్పగా తీర్చిదిద్దామో అంతే గొప్పగా భద్రాచలంలో గ్రీన్ పార్కు గాని, దేవస్థానం అభివృద్ధికి చేసుకుందామని, ఏ మాత్రం అనుమానం పెట్టుకోవద్దని అన్నారు. ఎవరో చెప్పిన మాటలు ప్రజలు వినవద్దని అన్నారు. గత రెండు సార్లు వేరే పార్టీ అభ్యర్థులను గెలిపించారని, కత్తి ఒక వ్యక్తికి ఇచ్చి యుద్ధం మరో వ్యక్తిని చేయమంటే సాధ్యమవుతుందా అన్నారు. కావున ఈ సారి రాష్ట్రంలో అధికారంలో ఉండేది బీఆర్ఎస్ పార్టీనే అని మీ అందరికి తెలుసునని, కావున మా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అయితే అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.

### గులాబీ వనంలో భద్రాద్రిని చేర్చండి

గులాబీ వనంలో భద్రాచలంను కూడా చేర్చాలని కేటీఆర్ అభ్యర్థించారు. భద్రాచలంలో ఇప్పటి వరకు గిరిజనులకు 16వేల ఎకరాల పోడు పట్టాలిచ్చామని, భద్రాచలంలో గోదావరి కరకట్ట మరమ్మత్తులకు రూ.38.5కోట్లు మంజూరు చేసి టెండర్ పూర్తి చేశామని, దానిని కూడా త్వరలోనే ప్రారంభిస్తామని, భద్రాచలం వరద నివారణ చర్యలకు శాశ్వత పరిష్కారం కనుక్కుంటామని అన్నారు. అదేవిధంగా ప్రజల కోరిక మేరకు రైతులకు కోల్ట్‌స్ట్రోరైజ్, వెంకటాపురంలో జూనియర్ కళాశాల, చర్లలో అగ్నిమాపక కేంద్రం, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా భద్రాద్రి ప్రజలు మూడు పంచా యతీలు చేసి భద్రాద్రి ప్రజలను విడగొడుతు న్నారనే అపోహలో ఉన్నారని, మూడు ముక్కలు చేసి మాకేమి మిమ్మల్ని విడగొట్టాలని లేదని, మీరు చెప్పిందే చేస్తానని, అది 1 పంచాయతీనా, 3 పంచాయతీలుగానా లేక మున్సిపాలిటీనా మీరు చెప్పిందే చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు కొంతమంది ఉన్నారని, వారికి కూడా పట్టాలివ్వమని కోరగా పట్టాలు ఇవ్వడానికి సిద్ధమైతే కేంద్ర ప్రభుత్వం ఆపుతుందని దుయ్యబట్టారు. మరో కొంతమంది డబ్బు సంచులతో వస్తున్నారని, కొనేద్దాం అంగటి సరుకు అన్నట్లుగా ప్రజలను చిన్నచూపు చూసే వారికి గులాబీ జెండా ఎగురవేసి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

# అధికార బిఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వడం లేదు

## ఎంఐఎం నేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఎంఐఎం నేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ మరోసారి విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఓ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపికి బీ టీమ్‌గా ఉన్నా రనే వ్యాఖ్యలపై తనదైన శైలిలో స్పందించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 9 స్థానాల్లో పోటీ చేయడం పార్టీ సొంత విషయమని, పార్టీకి ఏది మంచిదో తమకు తెలుసునన్నారు. బలమైన స్థానాల్లోనే ఎంఐఎం అభ్యర్థులను నిలబెట్టా మని... మిగతా స్థానాల్లో రాష్ట్రం,సమాజ అభివృ ద్ధికి కృషి చేస్తున్న వారిని గెలిపించాలని ప్రజలను కోరుతున్నామన్నారు. అధికార బిఆర్‌ఎస్‌కు మద్దతు ఏం ఇవ్వడం లేదన్నారు. అయితే 9 స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మిగతా స్థానాల్లో కెసిఆర్‌కు అవకాశం ఇవ్వాలంటున్నా మన్నారు. తమది ప్రాంతీయ పార్టీ అని మధ్యలో ఫుట్‌బాల్ ఆడకూడదనుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ మెరుగైన ప్రభుత్వాన్ని అందించలేక పోయిందన్నారు. 9 ఏళ్లలో బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాభివృద్ధికి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. మంచి వ్యక్తులను ఎన్ను కోవాలని ప్రజలకు చెప్పుబోతున్నామన్నారు. రాహుల్ గాంధీకి పొలిటికల్ మతమరిపు అనే వ్యాధి ఉందని, దాని ప్రపంచంలో ఏ వైద్యుడు నయం చేయలేడన్నారు. 2019లో కాంగ్రెస్ అధ్యక్షుడు... 500 స్థానాల్లో పోటీ చేసి 50 మినహా అన్ని ఓడిపోతే బిజెపి నుంచి డబ్బులు తీసుకున్నారా? అంటూ రాహుల్‌ను నిలదీశారు. అమేథీలో ఓడిపోయినందుకు స్మృతి ఇరానీ దగ్గర డబ్బులు తీసుకున్నారా? అంటూ ప్రశ్నించారు. నెహ్రూ, గాంధీ కుటుంబానికి వ్యక్తి కావడంతో రాహుల్ పెద్దవాడయ్యాడని... మేం చిన్నవాళ్ల మయ్యామంటూ విమర్శించారు. గుజరాత్ నుంచి వచ్చిన తర్వాత నరేంద్రమోడీ ప్రధాని అయ్యారని... అలాంటప్పుడు మన రాష్ట్రం నుంచి బయటకు వెళ్లి ఎందుకు పోటీ చేయలేక పోతున్నామని ప్రశ్నించారు. హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మారుస్తామని యోగి ఆదిత్యానాథ్ చేసిన ప్రకటనపై స్పందిస్తూ... కొందరు కేవలం ప్రకటనలు మాత్రమే చేస్తారన్నారు. ఆయన ప్రచారం చేసిన చోట అభ్యర్థులు గెలువ లేదన్నారు.

# పోలింగ్ రోజున డ్రంక్ టెస్టు చేయాలి!

## ఎన్నికల కమిషన్‌కు వినూత్న వినతి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది. ప్రచార హోరు పెరగడంతో వివిధ అం శాలపై పలువురు ఎన్నికల కమిషన్‌కు రకరాల ఫిర్యాదులు చేస్తున్నారు. అధికారులు ఒక పార్టీకి కొమ్ము కాస్తున్నారని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నారని ఇలా వివిధ అంశాలపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఎన్నికలు సజావుగా జరగా లన్న ఉద్దేశంతో రెవెన్యూ కింగ్స్ ఆఫ్ డ్రంకర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల కమిషన్‌కు ఒక వినతిపత్రం సమర్పించింది. ఎన్నికల రోజున ఓట్లు వేయడానికి వచ్చిన వారికి పోలింగ్ స్టేషన్ బయట బ్రీత్‌అనలైజర్ టెస్ట్ చేయాలని వినతి పత్రంలో అసోసియేషన్ నాయకులు కోరారు.

# మంద కృష్ణా!.. ఇద్దరం కలిసి ఢిల్లీకి వెళ్దాం

## ● మోడీని కలిసి వర్గీకరణ ఆర్డినెన్స్ తెచ్చుకుందాం: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** మంద కృష్ణకు నేను విజ్ఞప్తి చేస్తున్నా ఢిల్లీ వెళదాం, మోదీని కలిసి ఆర్డినెన్స్ తెచ్చుకుందాం నేను చెబుతున్నా కాంగ్రెస్ కూడా ఆర్డినెన్స్‌కు మద్దతు ఇస్తుంది అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ నుంచి అఖిల పక్షాన్నికూడా ఢిల్లీకి తీసుకొని వెళ్లి మోడీని కలుదాం. ప్రభుత్వం అనుకుంటే 48గంటల్లో ఆర్డినెన్స్ ఇవ్వొచ్చు అని ఆయన గుర్తుచేశారు. అబద్దపు హామీలు నమ్మకుండా మందకృష్ణ కార్యచరణ ప్రకటిస్తే ఆయనకు మద్దతు ఇవ్వాలని దళితులను రేవంత్ కోరారు. కమిటీలతో కాలయాపన చేయడమేఎన్నికల కోసమే ఎస్సీ వర్గీకరణ మంత్రం మోడీ అమిత్‌షా అందుకున్నారని రేవంత్ అపహాస్యం చేశారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో ఓట్లు చీల్చడానికి కెసిఆర్‌కు మద్దతుగా బిజెపి వ్యూహం పన్నిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏబిసిడి వర్గీకరణ పై గతంలో వెంకయ్యానాయుడు సభ ఏర్పాటు చేశారు. 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని వెంకయ్య హామి ఇచ్చినా ఇప్పటికి అతిగతీలేదు. బిల్లుపెడితే కాంగ్రెస్ మద్దతు ఇస్తది బిజెపి ఆదిశగా ఎందుకు చేపట్టడంలేదు. దళితుల ఓట్లు కాంగ్రెస్‌కు రాకుండా చీల్చేందుకు యత్నం. బిజెపి చెప్పే మాటలు దళితులు ఎవ్వరూ నమ్మరని ఎన్నికలు అయ్యాక ఎస్సీ వర్గీకరణ హామిని బిజెపి పట్టించుకోదని ఆయన జోస్యం చెప్పారు.

### తెలంగాణ ప్రస్థానంలో మూడు ప్రధాన ఘట్టాలు

తెలంగాణ ప్రస్థానంలో ప్రజలు ప్రధాన ఘట్టాలకు సాక్షులుగా ఇప్పటి వరకు మిగిలిపోయారు. నైజాం కాలంలో నిరంకుశపాలనలో బలైనారు. సమైక్యపాలనలో ద్వితీశ్రేణి పౌరులుగా నిర్లక్ష్యం చేయబడ్డారు. తెలంగాణ ప్రస్థానాన్ని మూడు భాగాలుగా చూడాల్సి వుంటుంది అని రేవంత్ అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో జరిగిన అన్ని పోరాటాలకు మూలం భూమి. తెలంగాణ చరిత్ర చూస్తే ఆకలినైనా భరించింది కానీ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టలేదు. అందుకే నిజాం నిరంకుశపాలనకు సాయుధ రైతాంగపోరాటం జరిగింది. సమైక్యపాలనలో సమాన అవకాశాలు దక్కలేదని ద్వితీశ్రేణిపౌరులుగా ఉండలేమని స్వేచ్ఛ సమానత్వం సమాన అభివృద్ధి కోసం ఉద్యమించి తెలంగాణ సాధించుకున్నారు. ఇపుడు తెలం గాణలో విధ్వంసం కెసిఆర్ ఆధిపత్య ధోరణి పెరిగింది. నిజామ్‌కు పట్టిన గతి కెసిఆర్‌కు పట్టుతుంది.

వార్త

మనల్ని అభినందించే అబద్ధాన్ని ఆశతో అమాంతంగా స్వీకరిస్తాం కాని, మనకు చేదు కలిగించే నిజాన్ని మాత్రం నెమ్మదిగా తీసుకుంటాం.

-డెనిస్‌డై డెరాట్

# బోగస్ ఓటర్ల బెడద

పేదరికం, వ్యాధులు, ధనం వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కీర్తి,జ్ఞానం, విద్య వస్తేపోవు. కాలం, యవ్వనం, పరువు పోతే రావు. ఇక పాపం,పుణ్యం నీడలా వెంట వస్తాయని పెద్దలు అంటారు.అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతి నియమబద్ధంగా తమ ప్రవర్తనను, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణే కాదు వేషభాషల్లో కూడా ఎంతో జాగ్రత్త తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలిని ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయని జంకు,భయం వారిలో ఉండేది. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునే వారు ప్రతిఅడుగు ఆచితూచి వేసేవారు.ఆశ్రితపక్షపాతం, వీటన్నింటిని మించిన ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామసర్పంచులుగా రాజకీయ ప్రవేశం చేసినవారు అంచలంచెలుగా ఎదిగి శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా, రాష్ట్రమంత్రులుగా, ముఖ్య మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఎదిగినవారెందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్నిరంగాలతోపాటు రాజకీయరంగం కూడా కలుషితమైపోయింది. ఎన్నికైన మరుసటిరోజు నుంచే మళ్లీ రాబోయే ఎన్నికల కోసం ప్రణాళికలు వేసుకొనే దురదృష్టపు పరిస్థితులు నెలకొన్నాయి. అందుకోసం చేయరాని, చేయకూడని పనులు కూడా చేయడానికి ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. మద్యాన్ని ఏరులాపారిస్తూ డబ్బును నీళ్లలా వెదజల్లుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ముందు పెట్టుబడి, తిరిగి రాబడి, తర్వాత పెట్టుబడి మళ్లీ రాబడి ఇలా రాజకీయం ఒక విషవలయంగా మారిపోయింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గత చరిత్ర లాంటివి పక్కన పెట్టి ఎంత ఖర్చుపెట్టుకుంటారు?పార్టీకి ఎంత ఇస్తారు? కులబలం ఏమిటి? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలు అదే బాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమి చేసిఅయినా గెలిపించుకోవాలనే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా అవకతవకలను నిలువరించలేకపోతున్నారు. ఇప్పుడు కొత్తగా ఎన్నికలు ఎంతో దూరంలో ఉండగానే తమ అనుకూల ఓట్లను పెద్ద ఎత్తున చేర్పించడం, వ్యతిరేకుల ఓట్లను తొలగించే కార్యక్రమం ముమ్మరమైంది. ఒకపక్క బోగస్ ఓటర్లను తొలగిస్తున్నా మరొకపక్క ఏదోఒక రూపంలో జాబితాల్లోకి చొప్పించగలుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మరో ఐదు నెలల తర్వాత జరగబోయే ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో లక్షలాది బోగస్ ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. విచిత్రమేమిటంటే అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. ఆ ఫిర్యాదు మేరకు కొన్ని నియోజకవర్గాల్లో బోగస్ ఓటర్లను తొలగించారు. ఇంకా ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. తెలంగాణలో పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా,రాష్ట్రవ్యాప్తంగా గత రెండేళ్ల వ్యవధిలో దాదాపు ఇరవైరెండు లక్షలపైగా ఓట్లు తొలగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పన్నెండు లక్షలకుపైగా బోగస్ ఓట్లు ఉన్నట్లు సమాచారం. ఇటీవల చేపట్టిన ప్రత్యేక సవరణ సమయంలో దాదాపు మూడు లక్షలకుపైగా ఓట్లను తీసివేశారు. అయితే ఈ ఓట్ల తొలగింపు కార్యక్రమంలో ఎందరో నిజమైన ఓటర్ల పేర్లు కూడా గల్లంతవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2014,2018 ఎన్నికల్లో పెద్దసంఖ్యలో ఓటర్లను తొలగించడంతో దుమారం చెలరేగింది. కొందరు అధికారులపై కూడా చర్యలు తీసుకున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఉన్నసిబ్బంది తమకు అందిన దరఖాస్తునుపరిశీలించడం మినహా ఇంటింటికి వెళ్లి ఆ ఇంట్లో గతంలో ఉన్న ఓటర్లువాస్తవంగా ఉన్నారా లేదా ప్రత్యక్షంగా తనిఖీ చేసే కార్యక్రమం చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రాబోయే ఎన్నికలకు సంబంధించి గతనెల నాలుగోతేదీన తుదిఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో కూడా తప్పులు పునరావృతం అయినట్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు గుర్తించారు. మృతిచెందినవారి ఓట్లను కూడా సైతం తొలగించకపోవడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. తుది ఓటర్ల జాబితాను ప్రకటించే ముందు అన్ని నియోజకవర్గాల్లోని అధికారులు ముసాయిదానుపరిశీలించి ఎలాంటి తప్పులులేవని నిర్ధారించుకున్న తర్వాతనే ఎన్నికల సంఘానికి పంపుతారు.కానీ ఈసారి అలాంటి కసరత్తు ఎంతమేరకు జరిగిందనేది అనుమానంగా మారింది. రెండు చోట్ల ఉన్నవారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఇలా తప్పుల తడకలతో ఓటర్ల జాబితా విడుదల అయిందనే విమర్శలతోపాటు ఇందులో కొందరిరాజకీయ నాయకుల లోపాయికారీ ఉందని ఆరోపణలున్నాయి. బోగస్ ఓటర్ల బెడద రానురాను పెరిగిపోతుండడం ఆందోళనకలి గించే అంశం. ప్రజాస్వామ్యమనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి అనేదికాదనలేని వాస్తవం. ఆఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి.అందుకే భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు.ఈ బోగస్ ఓటర్లకు ఏమాత్రం అవకాశం లేకుండా స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు.ఆ నియమావళిని కూడా అతిక్రమించేందుకు కొందరు నేతలు వెనుకాడడంలేదు. ఎందుకో ఏమో కానీ ఎన్నికల కమిషన్ ప్రాముఖ్యత, ప్రాధాన్యత రానురాను తగ్గిపోతున్నది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారకతప్పదు.

> యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.




విలియం హెన్రీ హ్యారిసన్

> కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా, మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైనది.



ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు



### అభ్యర్థుల చిట్టా ఓటర్ల ముందుంచాలి?

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ, బిఆర్ఎస్, డిఎస్పీ, జనసేన, ఇతర పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అందులో వారి ఆదాయ, ఆస్తుల,ఆర్థిక,సామాజిక, నేర చరిత్రను పేర్కొన్నారు. ఈనెల 13న నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణ ఇక తరువాయి. అనంతరం అభ్యర్థుల తుది జాబితా విడుదల కానుంది. ఇప్పటి నుంచి పోలింగ్‌కు దాదాపు పక్షం రోజుల వ్యవధి ఉంది. పోటీలో నిలబడే అభ్యర్థుల చిట్టా గురించి ప్రజలు, ఓటర్లు విద్యార్థులు, యువతకు తెలుసుకునే హక్కు బాధ్యత ఉంది. అందులో భాగంగా అభ్యర్థుల పూర్తి సమాచారాన్ని తెలియచేయాలి. అందుకు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో వాళ్ల పూర్తి వివరాలు, సమాచారం పొందుపరచి అందుబాటులో ఉంచాలి. తద్వారా ఆయా అభ్యర్థుల గురించి వెబ్‌సైట్‌లో చూసుకునే అవకాశం ఉంటుంది.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### సమర్థులని నియమించాలి

ప్రభుత్వం జులై నెలలో ముగ్గురు సమాచార హక్కు చట్ట కమిషనర్ల నియామకం కోసం అర్హుల నుంచి దరఖాస్తులు కోరింది. ఇప్పటికే వేలాదిగా అప్పీలు, ఫిర్యాదులు రాష్ట్ర సమాచారకమిషన్‌లో అపరిష్కృతంగా ఉన్నందునఎంపిక, సిఫార్సు కమిటీ ఛైర్మన్ అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, సభ్యులైన మంత్రివర్యులు, ప్రతిపక్ష నాయకులు సమర్థులను ఎంపిక చేసి సమాచార కమిషనర్‌గా నియమించి సమాచార హక్కు చట్టలక్ష్యాలను పరిరక్షించి యువతకుఅవకాశం ఇవ్వాలి.

-టేకి సురేష్ కుమార్, విజయనగరం జిల్లా

### పెరుగుతున్న సైబర్ నేరాలు

సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని మోసం చేస్తున్నారు. వారి అకౌంట్‌లోఉన్న డబ్బులను కాజేస్తున్నారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ సైబర్ నేరగాళ్లు ఆ సాంకేతికతను సైబర్ మోసాలకు వాడటం చాలా బాధాకరం. ఇలాంటి మోసాలు జరగకుండా ప్రభుత్వ అధికారులు సాంకేతికాభివృద్ధిపై అందరికి అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి. పోలీసు శాఖ వారు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలి. అప్రమత్తంగా ఉండాలి. అప్రమత్తతే శ్రీరామ రక్ష.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### మంచి-చెడు

కొందరి మొహాల్లో అసలు నవ్వే ఉండదు. నవ్వటం అంటే ఏంటో తెలియని వీరిలో ఎప్పుడూమోహం మార్చుకుని ఉంటారు. ఇంకొందరు తమ మొహంలో కోపాన్ని కనబరుస్తున్న దగ్గరకి వెళితే కొడతారేమోనన్నట్టుగా ఉంటారు. మరికొందరు భారీ శరీరం గడ్డం మీసాలతో కఠినమైన చూపులతో రౌడీలు, గూండాల్లా కనిపిస్తూ ఒక చేత్తో పది మందిని వేసేసే వారిలా ఉంటారు. ఇలాంటి వారే కాక చూడ్డానికి అందంగా, మంచి వారిలాగా మొహంపైచక్కని చిరునవ్వుతో సంస్కారవంతులుగా కనిపించేవారూ ఉంటారు. వివిధ రాజకీయ పార్టీలకి చెందిన నాయకుల మొహాలను ప్రతిరోజూ దినపత్రికల్లో కనబడుతుంటాయి. అయితే వీరి మొహాలను ఆ మొహాలలోని భావాలను, ఆకారాలను చూసివారు మంచివారో చెడ్డవారో అనుకోకూడదు. ప్రజానాయకులని అపార్థం చేసుకోకూడదు. ఓటు వేయడానికి ఇవేవీకాదు అనర్హం.సమర్థవంతమైన నాయకున్నే ఎన్నుకోవాలి.

-మిథునం, హైదరాబాద్

### వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి. చాలా మంది పిల్లలు వారి తల్లిదండ్రులు భారమనిపించి రోడ్లపై వదిలేస్తున్నారు. మరి కొందరు ఆస్తులు రాయించుకుని వీధుల్లో వదిలేస్తున్నారు. పింఛను లేని వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.అయిన వారికి దూరమై బతుకు భారమై ఆకలితోనూ, వ్యాధులతోనూ వృద్ధులు దిక్కుమాలిన మరణాన్ని పొందితే వారి కళేబరాన్ని ఏ మున్సిపాలిటీ వాళ్లో లేక స్వచ్ఛంద సంస్థ వాళ్లో ఖననం చేస్తున్నారు. ఒకప్పుడు వాళ్లు ఓటర్లు కారా? దేశానికి తమవంతు సేవ చేసిన వాళ్లే. ప్రభుత్వాలు తక్షణం వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి.

-విమలకుమారి, విశాఖజిల్లా

### సీరియళ్లను నిషేధించాలి

ఇటీవల కాలంలో మనదేశంలో హింసావాదం పెరుగుతుంది. దీనికి కారణం సినిమాలు,టి.వీసీరియళ్లు యూట్యూబ్‌లు. మనిషిని చంపడం మహాపాపం.సినిమాలు, టి.వీసీరియళ్లు కాలక్షేపం కొరకే.వాటిలో చూసేవి నిజజీవితంలో పనికిరావు. టీవీ సీరియళ్లలోచూసి ఒకరినినొకరుచంపుకుంటున్నారు.ఎక్కడి నుంచి అయిన మంచిని నేర్చుకోవాలనే గానీ చెడును కాదు. మనిషిలో పాపభీతి,దైవభక్తి కరవైపోతుంది. ఇందువలన సమాజం ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. ప్రభుత్వాలు హింసలను ప్రోత్సహించే సినిమాలు, టి.వీసీరియళ్లు నిషేధించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రశ్నార్థకమవుతున్న బాలల భద్రత!

**భావిపౌరులు మానసిక వికాసంతో స్వేచ్ఛగా, ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించే పరిస్థితులను కల్పించాలి. ప్రపంచ దేశాల దృక్పథంలో మార్పురావాలి. ప్రపంచదేశాల ఆదాయంలో అధిక మొత్తం బాలల సంక్షేమం కోసం వినియోగించాలి. బాలలపై కొనసా గుతున్న అరాచకాలను అరికట్టాలి. బాధిత బాలప్రపంచాన్ని ఆదుకోవడానికి యునిసెఫ్ మరింత చొరవ తీసుకుని వినూత్న కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ప్రపంచ భవిష్యత్తు నేటి బాలల చేతుల్లోఉంది. బాలల భద్రత పట్ల, భవిష్యత్తు పట్ల ప్రపంచ దేశాలు పటిష్టమైన యంత్రాంగాన్ని నెలకొల్పాలి.**



సుంకవల్లి సత్తిరాజు

బాలల గురించి, బాలల భవితవ్యం గురించి ఎంతో మంది ప్రముఖులు, విద్యావేత్తలు రచయితలు, మేధావులు ఎంతో గొప్పగా తమ ఆలోచనా విధానాన్ని విశదీకరిస్తున్నారు. మేధోమథనం జరిపి పలు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. అయినప్పటికీ బాలల భవితపై ముసురుకున్న కారుమేఘాలు పూర్తిగా తొలగిపోలేదు. బాలల సమస్యలు ప్రపంచ వ్యాప్తంగా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అనుకున్న లక్ష్యాల సాధన సాధ్యంకాక చతికిలపడడం, ఆలోచనలు, ప్రణాళికలు క్రియారూపం దాల్చకుండా కేవలం కాగితాలకే పరిమితం కావడం, ఆచరణలో అడ్డంకులు ఎదురుకావడం, నిధుల కొరత వంటి సమస్యలు ఇందుకు కొన్ని కారణాలైతే, చిత్తశుద్ధి లేకపోవడం, కేవలం ప్రచారం కోసం ప్రాకులాడడం, బాలల సమస్యల పట్ల ఉదాసీన వైఖరి అవలంబించడం, నిర్లిప్తత, నిర్లక్ష్యం, బాధ్యతాయుతమైన భావన లేకపోవడం బాలల ప్రపంచంలో నేటికీ కొనసాగుతున్న సమస్యలకు మరికొన్ని కారణాలుగా భావించవచ్చు. బాలలందరికీ విద్య ఈనాటికీ నెరవేరని కలగానే మిగిలిపోయింది. బాలకార్మిక వ్యవస్థ ఇంకా కొనసాగుతూనే ఉంది. బాలల ఆరోగ్య, సంరక్షణ, పోషకాహారం విషయంలో ప్రపంచ సమాజం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలి. ప్రపంచంలో 14 సంవత్సరాలలోపు బాలలసంఖ్య రెండు బిలియన్లు. వివిధ సామాజిక, ఆర్థిక కారణాల వలన పాఠశాలలకు దూరంగా ఉన్న బాలల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లు. సబ్‌సహారన్ ఆఫ్రికాలో 98 మిలియన్లకుపైగా బాలలు చదువుకు దూరంగా ఉన్నారని యునెస్కో అంచనా. నైజీరియాలో 20 మిలియన్లు, ఇథియోపియాలో 10 మిలియన్ల మందికిపైగా, కాంగోలో ఆరు మిలియన్లు, కెన్యాలో సుమారు రెండు మిలియన్ల మంది బాలలు, యువకులు విద్యకునోచుకోక వెనుకబడి ఉన్నారు. అఫ్ఘానిస్థాన్‌లో 8 మిలియన్ల మంది విద్యకు దూరంగా ఉన్నారు. ప్రపంచంలో 16శాతం మంది బాలలు పాఠశాలలకు దూరంగా ఉన్నారు. ఇదిలా ఉండగా బాలల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపకపోవడం వలన అనారోగ్య కారణాలతో చాలామంది బాలలు చదువును కొనసాగించలేకపోతున్నారు. కొంతమంది ఆర్థిక ఒడిదుడుకుల వలన చదువుకు స్వస్తి వాక్యం చెబుతున్నారు. కొన్ని దేశాల్లో పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన బాలలతల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించడం లేదు.పలు కారణాల వలన బాల్యం విద్యావికాసం లేక వెలవెలబోతున్నది. బాల్యం అనారోగ్యభరితమై, అర్థాంతరంగా ముగియడం ఒకశాపంగా భావించకతప్పదు. బాలలు ఎదుర్కొంటున్న ప్రమాదకరమైన వ్యాధులకు తగిన చికిత సత్వరమే అందించగలగాలి. బాలల్లో రోగ నిరోధక శక్తిపెంపుదల కోసం పౌష్టికాహార లోపం, నిరోధించడానికి అంతర్జాతీయ బాలలవేదికలు తగిన కృషిచేయాలి.బాలలకు వైద్యం ముఖ్యంగా టీకాల విషయంలో తల్లిదండ్రులు, ప్రభుత్వాలు తగిన జాగరూకత వహించాలి. అనారోగ్యం, ఆకలి కేకలు, ఆర్థిక అంతరాలు బాలల జీవితాలను శాసిస్తుంటే, బాలల ప్రగతి ఎలా సాధ్యం? బాలలకు కనీసం పాఠశాల విద్య అందించడంలో కూడా కొన్ని దేశాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో 2030నాటికి అందరికీ నాణ్యమైన విద్య అనే యునెస్కో లక్ష్యసాధన సాధ్యమేనా? 15 సంవత్సరాలలోపు వయసు గల బాలల్లో ప్రతియేటా సుమారు ఆరుమిలియన్ల మంది వివిధ కారణాలతో అర్థాంతరంగా మరణిస్తున్నారు.బాలల్లో ప్రతి పదిసెకన్లకు ఒకరు ఆకలి చావుకు గురవుతున్నారు. పౌష్టికాహార లోపం వలన ఆహార లేమి వలన ప్రతి సంవత్సరం ప్రపంచంలో3.1 మిలియన్ల మంది బాలలు మృత్యువాత పడుతున్నారు. ప్రపంచంలో నేటికీ 160 మిలియన్ల బాలలు బాలకార్మిక వ్యవస్థలో మగ్గిపోతున్నారు. ఏడు దక్షిణాసియా దేశాల్లో 17మిలియన్ల బాలలు బాలకార్మికులుగా బతుకీడ్చుతున్నారు. 50 మిలియన్ల మంది బాలలు విద్యకు దూరంగా ఉన్నారు. బాల ప్రపంచం ఇంతటి క్లిష్టమైన పరిస్థితుల



మధ్య దిక్కుతోచక దయనీయంగా రోదిస్తున్నది. బాల్యం ఈసురోమని విలపిస్తుంటే ప్రపంచం అపసవ్యదిశలో పయనించకతప్పదు. ఇందుకు తగిన పరిష్కార మార్గాలు అన్వేషించాలి. బాల్యం సక్రమంగా సాగితేనే యవ్వన దశ కూడా సజావుగా సాగుతుంది. ఎక్కడ పోగొట్టుకుంటే అక్కడే వెదకాలి. యవ్వనదశలో తీసుకునే తప్పుడు నిర్ణయాలకు, తప్పటడుగులకు మానసిక పరిపక్వత లోపించడమే కారణం. ఒకసారి చెడిపోయి తిరిగి బాగుపడాలంటే కష్టసాధ్యం. అలాంటి సందర్భాలు కూడా బహుస్వల్పం. బాల్యం తప్పుదారిపడితే యవ్వన దశ సవాలక్ష అవలక్షణాలతో అస్తవ్యస్తం కాకతప్పదు. చిరుప్రాయంలో అలవడే సద్గుణాలే యుక్త వయస్సు సజావుగా సాగడానికి ఆలంబనగా నిలుస్తాయి.కాబట్టి బాల్యంవాడిపోకూడదు. బాల్యాన్ని వికసింపనీయాలి.బాల్య దశలో మానసిక ఎదుగుదలకు, వికాసానికి ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడానికి సమాజంలోని పెద్దలు, మేధావులు తగిన బాధ్యత స్వీకరించి. మార్గనిర్దేశకులుగా వ్యవహరించాలి. ఆర్థిక, సామాజిక పరిస్థితుల వలన బాలికలు పలు విషయాల్లో వెనుకంజ వేస్తున్నారు. 5-14 సంవత్సరాల మధ్యగల బాలికల్లో అధికశాతంమంది ఇంటి పనులకే పరిమితమైపోతున్నారు. చిన్న వయసులోనే లైంగిక హింసకు, వేధింపులకు బలైపోతున్నారు. తినడానికి సరైన తిండి లేక, ఆర్థిక స్థితిగతులు సరిగా లేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. బాలల విద్య కోసం ఎంతోమంది కృషి చేస్తున్నారు. యునెస్కో, ఇతర అంతర్జాతీయ సంస్థలు బాలల విద్యకోసం తీవ్రమైన కృషి చేస్తున్నాయి. పాకిస్థాన్‌కు చెందిన మలాలా యూసఫ్ జాయ్ ఉగ్రవాదుల బెదిరింపులకు సైతం లొంగక పాక్‌లో బాలికల విద్యకోసం విశేషంగా కృషి చేసి బాల్య దశలోనే నోబెల్ బహుమతి పొంది, చరిత్రకెక్కిన విషయం గమనార్హం.విద్య, వైద్య ఆరోగ్య సంబంధిత విషయాల్లో అడుగడుగునా బాలికల పట్లచూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టి,బాలికల విద్యపట్ల సానుకూల దృక్పథం ప్రదర్శించగలగాలి. పాఠశాలల్లో బాలికలు చదవడానికి అనుకూలమైన పరిస్థితులు లేకపోవడం వలనబాలికల విద్య అడుగంటుతున్నది. బాలల హక్కులను కాలరాసే చీకటివ్యవస్థలు ప్రపంచమంతా తిష్టవేశాయి. కుటుంబ ఆర్థికపరిస్థితుల నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించకుండా పనులకు పంపించడం వలన బాలలు తమ బంగారు భవితవ్యాన్ని కోల్పోతున్నారు. విద్యాబుద్ధులు లేకపోవడంతో ఇతరుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి అసాంఘిక శక్తులుగా మారుతున్నారు. ప్రపంచమంతా ఆధునికత్వం సంతరించుకుంది. ఈ ఆధునిక యుగంలో కూడా బాలలు నిర్లక్ష్యానికి, అణచివేతకు గురై, మానసిక వికాసానికి దూరమై అత్యంత దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నారు. అనేక మంది బాలికలు అత్యాచార బాధితులుగా మిగిలిపోతున్నారు. చట్టాలెన్ని చేసినా, యునెస్కో, ప్రపంచ కార్మికసంస్థ ఎన్నికల నియమాలు రూపొందించినా అవి పూర్తిస్థాయిలో ఆచరణ రూపం ధరించడం లేదు. సుస్థిరమైన అభివృద్ధిని సాధించి 2025 నాటికి బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాయి. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన, చైతన్యం కలిగించే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రతి సంవత్సరం నవంబర్ 20వ తేదీని విశ్వబాలల దినోత్సవంగా జరపాలని తీర్మానించింది. ప్రపంచంలో చాలా దేశాల్లో బాలల చదువుకు అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి.ఆకలి,దరిద్రం, అజ్ఞానం, నిరక్షరాస్యత వంటి అనేకకారణాల వలన బాలప్రపంచం ఇంకా విలపిస్తూనే ఉంది.బాలల విద్యకు సరైన పరిస్థితులు ప్రపంచంలో ఈనాటికీ లేవు. రెండవ ప్రపంచ యుద్ధం వలన ఏర్పడిన పరిస్థితుల నుండి బాలల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వర్ధమాన దేశాల్లో బాలల స్థితిగతులను మెరుగుపరచడానికి యునిసెఫ్ ప్రయత్నిస్తున్నది. 150 దేశాల్లో విస్తృతమైన నెట్‌వర్క్ యునిసెఫ్ బాలలసమస్యల పరిష్కారంకోసం,వారిభద్రత,ఆరోగ్యం కోసం, విద్యాసౌకర్యాల మెరుగుదల కోసం, బాలల హక్కుల పరిరక్షణ కోసం మరింత పటిష్టవంతమైన ప్రణాళికతో ముందుకు సాగాలి. ప్రపంచం అనేకరంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. సాంకేతిక పరిజ్ఞానం సకల రంగాలను శాసిస్తున్నది. విజ్ఞానం ఎంతగా పెరిగినా ప్రపంచంలో ఈనాటికీ పలువురు బాలలకు తినడానికి తిండి లేదు. తాగడానికి సరైన నీరు లేదు. విద్యావకాశాలులేవు. పారిశుధ్య సౌకర్యాలు లేవు. ఇలాంటి అస్తవ్యస్త పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచం ఎలా పురోభివృద్ధి చెందుతుంది? భావిపౌరులు మానసిక వికాసంతో స్వేచ్ఛగా, ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించే పరిస్థితులను కల్పించాలి. ప్రపంచ దేశాల దృక్పథంలో మార్పురావాలి. ప్రపంచదేశాల ఆదాయంలో అధిక మొత్తం బాలలసంక్షేమం కోసం వినియోగించాలి. బాలలపై కొనసాగుతున్న అరాచకాలను అరికట్టాలి. బాధిత బాల ప్రపంచాన్ని ఆదుకోవడానికి యునిసెఫ్ మరింత చొరవ తీసుకుని వినూత్న కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ప్రపంచ భవిష్యత్తు నేటి బాలల చేతుల్లోఉంది. బాలల భద్రత పట్ల, భవిష్యత్తు పట్ల ప్రపంచ దేశాలు పటిష్టమైన యంత్రాంగాన్ని నెలకొల్పాలి. అప్పుడే విశ్వబాలల దినోత్సవానికి విలువ చేకూరుతుంది. ●

# తక్షణ న్యాయానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులే శరణ్యం!

బి.మధుసూదనరెడ్డి

ఏ విషయంలోనైనా ప్రజలకు ఇతరుల నుంచి అన్యాయం జరిగినప్పుడు, పరిష్కారం కాలేని సమస్య ఎదురైనప్పుడు సాధారణంగా మన పెద్దల దగ్గర పంచాయతీ ద్వారానో, లేక పోలీసు స్టేషన్‌లోనో బాధితులు తమకు న్యాయం జరిగేందుకు వెళుతూ ఉంటారు. అయితే ఆ రెండుదారులలో బాధితులకు న్యాయం జరగకపోతే చేసేదేమీలేక అనివార్యంగా కోర్టులను ఆశ్రయిస్తూ ఉంటారు. అయితే ఎందుకనో కొన్ని కేసుల విషయంలో బాధితుల పక్షాన న్యాయం ఉన్నప్పటికీ కోర్టు తీర్పులు సంవత్సరాల తరబడి వాయిదాలు పడటం మూలాన అంతవరకు విచారణ రూపంలో కోర్టు ఖర్చులు తడిసి మోపెడు అవుతుండటం, న్యాయం జరగడంలో భరించలేని, ఎనలేని జాప్యం జరుగుతుండడం అనేది పరిణామం. నిజంగా వారికి అత్యంత బాధాకరమైన విషయం. ఇది ఎలాంటే కోర్టుకు వెళ్లిన ఒకటే, కాశీకి వెళ్లినా ఒకటే అనే సామెత ఇప్పటికీ దాదాపు అందరి మెదళ్లలో నానుతూనే ఉన్న పచ్చినిజం కూడా. అయితే బాధితులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా వారికి త్వరగా తీర్పులు వెలువడాలంటే మాత్రం ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల అవసరత ఎంతైనా ఉంది. ఎందుకంటే బాధితులకు న్యాయస్థానంలో తీర్పు వెలువడేందుకు ఏళ్లతరబడి కాలం హరించుకుపోతే, అంతలో బాధితుడు కాలం అయిపోతే పరిస్థితి ఏమిటి అనేది ఒక అగమ్యగోచరమైన విషయం. కాబట్టి ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం ఒక్క ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల వల్లే సాధ్యం. ఎందుకంటే బాధితులు తమకు త్వరగా న్యాయం జరుగుతుందని గంపెడు ఆశతో ఖర్చులకు వెనుకంజ వేయకుండా కోర్టుల తలుపులు తడుతూ ఉంటారు. అయితే తీర్పులు వెలువడటంలో అత్యంత జాప్యం జరిగితే మాత్రం వారి ఆశలు అడియాశలు అవుతాయి. తీర్పు కోసం వారి ఎదురు చూపులు ఒక ఎండమావిలా సైతం మారే అవకాశం ఉంది. ఏదిఏమైనా ఈ విషయంలో న్యాయస్థానం వారు, కేంద్ర ప్రభుత్వం ఒక్కసారి మానవతా దృక్పథంతో, మానవీయ కోణంలో ఆలోచించి బాధితుల సౌకర్యార్థం వారికి సత్వరమే న్యాయం జరిగేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు మరిన్ని యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసేలా గట్టి చర్యలు తీసుకుంటే అలాంటి నిర్ణయం బాధితులకు ఒక వరంలా మారడం తథ్యం. ఏమైనా బాధితులకు న్యాయం అనేది అందని ద్రాక్షలా కాకుండా అందేద్రాక్షలా న్యాయస్థానం తీర్పులకు పూర్తిగా,సంపూర్ణంగా వారు సంతృప్తిపడేలా, తీర్పులు అనేవి ఎలాంటి కాలయాపనకు తావులేకుండా వీలైనంత త్వరగా ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల రూపంలో న్యాయం అనేది త్వరితగతిన వారి దరిచేరేలా, న్యాయస్థానాలపట్ల వారి గౌరవ మర్యాదలు మరింత ఇనుమడించేలా, న్యాయస్థానాలు అంటేనే నీతి,న్యాయానికి, ధర్మానికి పట్టం కట్టేలా వారి మనస్సుల్లో, హృదయాల్లో శాశ్వతంగా నాటుకుపోయేలా నిలిచిపోయేలా న్యాయస్థానం వారు తమ తీర్పులను నా భూతో న భవిష్యత్ అన్న విధంగా ఇవ్వగలిగితే నిరాశ, నిస్పృహలతో కొట్టుకు పోతున్న బాధితుల జీవితాలు సుఖసంతోషాలకు నిలయంగా నిలువడం తథ్యం. ●

# సవాల్‌గా మారుతున్న ఎన్నికల హింస!



డాక్టర్ నీలం సంపత్

ప్రజాస్వామ్య వ్యవస్థకు తొలి మెట్టయిన చట్టసభలనునిర్మించడానికి భారత రాజ్యాంగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓ స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన రాజ్యాంగ సంస్థ భారత ఎన్నికల కమిషన్. ఐదేళ్లకోసారి అనివార్యంగా జరిగే ఆయా రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతోపాటు దేశపార్లమెంట్ ఎన్నికల్లో ఆ సమయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పార్టీతోపాటు మిగతా అన్ని ప్రతిపక్ష పార్టీలలో ఏ రాజకీయ పార్టీ పట్లఎలాంటి పక్షపాతాన్ని ప్రదర్శించకుండా నిక్కచ్చిగా నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళిని త్రికరణశుద్ధిగా ఆచరణలో పెడుతూ క్రీడా పోటీల్లో రిఫరీలాగా న్యాయవ్యవస్థలో న్యాయమూర్తిలాగా తన గురుతర బాధ్యతను నిర్వహించాల్సిందే.ఎన్నికల కమిషన్ నియమాల ప్రకారం నోటిఫికేషన్ జారీ అయిన క్షణంనుండే ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల నిర్వహణ యంత్రాంగంగా మారి ఎన్నికల కమిషన్ ఆధీనంలోకి వెళ్లడం రాజ్యాంగబద్ధమైన చర్యగా పరిగణించక తప్పదు. అందులో భాగంగా ఫ్రీ అండ్ ఫేర్ పోల్ కోసం ఆయా ప్రాంతాలలో సుదీర్ఘకాలం నుండి పనిచేస్తున్న జిల్లాపాలన,పోలీసు,రెవెన్యూ శాఖల అధికారులతోపాటు బ్యూరోక్రసీలో భాగమైన ఇతర అనేక ప్రభుత్వశాఖల అధికారులు ఆయా ప్రాంతాలప్రజలతో సుదీర్ఘకాలం పాటు తమకు ఏర్పడిన బంధంతో పరోక్షంగా, అనుచితంగా క్షేత్రస్థాయిలో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలుండవచ్చనే భావనతో ముందస్తుగానే ఎన్నికల నిర్వహణలో పాలుపంచుకోబోయే అధికారులను ఇతర ప్రాంతాలకు బదలీ చేస్తారు. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఈ నియమాన్ని సైతం అనుచితంగా ఉపయోగించుకోవడం ద్వారా అధికారపార్టీ తమకు అనులకూమైన అధికారులను అవసరమైన ప్రాంతాలకు బదలీ చేయడం ద్వారా తమ పార్టీతరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపుకోసం సదరు అధికారులను ఉపయోగించుకుంటారనే ఆరోపణలు కొత్తమీ కాదని చెప్పకతప్పదు. ఈ ఆరోపణలను ధృవీకరించే విధంగా రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత పెద్దమొత్తంలో ఐ.ఎ.ఎస్, ఐపియస్ అధికారులను బదలీ చేయడం అధికారులుగా వారితోపాటు వారిని అలా చేయడానికి పురిగొల్పిన ప్రభుత్వ ప్రతిష్ఠకు మచ్చతెచ్చేవేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఎన్నికల కురుక్షేత్రంలోగెలుపు కోసం పోటీ పడే ఆయా రాజకీయ పార్టీలు వాటి ప్రతినిధులు ఎన్నికల్లో గెలవడం ద్వారా వారి గెలుపు కోసం వాహకాలుగా పనిచేసే ఓటర్లుగావ్యవహరించే ప్రజలు,వారి కుటుంబాల సమాహారమైన సమాజాన్ని సకలసౌకర్యాలను సమకూరుస్తూ ఓ ఆదర్శ,శాంతియుత సమాజంగా తీర్చిదిద్దుతామని వాగ్దానాలు చేయడం పరిపాటే. వారి వాగ్దానాలు చిత్తశుద్ధితో కూడినవి అయినప్పుడు దుబ్బాకలో, ఇబ్రహీంపట్నంలో, అచ్చంపేట, సిర్పూర్‌లో ఎన్నికల ప్రచార పర్వంలో హింస ఎందుకు ప్రజ్వరిల్లుతోందనే ప్రశ్న యక్షప్రశ్నగానే మిగిలిపోతుంది. నిజానికి అన్ని రాజకీయ పార్టీలు తమతమ కార్యకర్తలను సంయమనంలో ఉంచగలిగినప్పుడు వారు హింసకు పాల్పడే అవకాశమే లేదు. మరోవైపు ఎన్నికల ప్రచారంలో అడపాదడపా ఎక్కడైనా హింసాయుత సంఘటనలు జరిగినప్పుడు ఎన్నికల కమిషన్‌కు జవాబుదారీగా పనిచేసే పోలీసువ్యవస్థ, నిఘా సంస్థలు తక్షణమే స్పందించి సదరుహింసాత్మక ఘటనల మూలాలను శోధించి దానికి పాల్పడిన వ్యక్తులను, పార్టీలను ఎన్నికల కమిషన్ నియమాలను అనుసరించి కఠినంగా శిక్షించాలి. ప్రతిచర్యగా అధికార పార్టీ తమ ఎన్నికల వ్యూహకర్తల పకడ్బందీ ప్రణాళికలో భాగంగానే ఇలాంటిడ్రామాలతో గతంలో ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో అమాయకులైన కార్యకర్తలను ఎన్నికల హింసకు బలి చేసి కొన్నిరాజకీయ పార్టీలు సింపతీ రూపంలో పొందినరాజకీయ లబ్ధే ప్రేరణగా నేటి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో అలాంటి వ్యూహాత్మక కుట్రలకు తెరదీస్తుందని ఆరోపిస్తున్నాయి. నిజానికి ఓ విశాలమైన ప్రజావేదికపై లేదా ప్రచార,ప్రసార సాధనాల మాధ్యమంద్వారా ఆయా రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తాము,తమ పార్టీలు గతంలో చేసిన, ప్రస్తుతం చేస్తున్న భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలను సోదాహరణంగా ఏకరువు పెడుతూ ప్రజల మనస్సులను గెలవడం ద్వారా ఓట్ల రూపంలో వారి అభిమతాన్ని కోరే ప్రయత్నాలు చేయాలి.అలాచేయకుండా తమ రాజకీయ ప్రత్యర్థులు అనేక ఆర్థిక నేరాలు, కుంభకోణాలలో పాలుపంచుకునే క్రమంలో రాష్ట్రాభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారంటూ ఉచ్ఛరించడానికి, వినడానికి సైతం అసహ్యం కలిగే భాషలో పరస్పరం నిందించుకుంటూ తమ కార్యకర్తలతోపాటు ప్రజలను రెచ్చగొడుతున్న వైనం బాధాకరమే. యధారాజా తధాప్రజా అన్నట్లు అలాంటి రాజకీయ పార్టీల,నాయకుల నేతృత్వంలో ఎన్నికల హింస ప్రజ్వరిల్లుతోందనీ, ఆ హింసకు ఉద్యోగధర్మంలో భాగంగా ఆయా పార్టీల కార్యకర్తలతోపాటు పోలీసులు సైతం గురవుతున్న వైనం విషాదంగా భావించకతప్పదు. మరోవైపు పోలీసులు అధికార పార్టీ తాబేదార్లుగా వ్యవహరిస్తున్నారని అలాంటి అధికారుల పేర్లు ఎర్రడైరీలో రాస్తున్నామనీ, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మిత్తీతోసహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరికలు చేయడం దురదృష్టకరమే. ఏదేమైనప్పటికీ ఎన్నికల హింసకు కార్యకర్తల రూపంలో మధ్యతరగతి, అట్టడుగు బడుగుబలహీనవర్గాలకు చెందిన ప్రజలే సమిధలవుతున్నారు. రాజకీయ నాయకులు తాము అందలమెక్కడం కోసం కార్యకర్తలను అగాథంలోకి నెట్టడం శోచనీయమే. ఎన్నికల నేరాల్లో పాలుపంచుకుంటున్న యువత తమ ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవడంతోపాటు పోలీసుకేసుల్లో ఇరుక్కొంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు దూరమయ్యే ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటూ తమ భవిష్యత్‌నూ తమ కుటుంబాల భవిష్యత్‌నూ అంధకారంలోకి నెట్టివేసుకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రాజ్యాంగ చట్టాలప్రకారం అస్థిత్వంలోకి వచ్చిన రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమతమ పార్టీల నియమావళితోపాటు ఎన్నికల నియమావళిలో నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఇతర పార్టీలను నిందించడం, తమ ప్రత్యర్థి రాజకీయ పార్టీల నాయకులను అసభ్యపదజాలంతో దూషించడం, కుల,మత, విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్రేకపూరిత ప్రసంగాలు చేయకుండా సంయమనం పాటించాల్సిందే. ఎన్నికల మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిన ఎన్నికల యంత్రాంగం బహిరంగ సభలూ,ఊరేగింపుల సందర్భంగా సౌండ్ సిస్టమ్‌లూ,మైక్‌ల నిర్వహణతోపాటు ఆయా పార్టీల క్రౌడ్ రూడ్ బిహేవియర్‌ను అదుపులో ఉంచడానికి అవసరమైన పాలనా పరమైన చర్యలుతీసుకునే క్రమంలో రెవెన్యూ,పోలీసు శాఖలు అధికార విపక్ష పార్టీల మధ్య ఎలాంటి వివక్షను ప్రదర్శించరాదు. ప్రజలెప్పుడూ శాంతికాముకులే.రాజకీయ నాయకులేతమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వారి మధ్యవిద్వేషపు విషబీజాల్ని నాటుతూ ప్రజాజీవనాన్ని విచ్ఛిన్నం చేస్తారనే పాలన,ఎన్నికల సంస్కరణల నిపుణుల అభిప్రాయం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటున్న వేళ నేడురాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికలహింసకూ, అవినీతికి,అన్నిరకాల ప్రలోభాలకూ అతీతంగా ఎంతో సజావుగా ఎన్నికలను నిర్వహించాలి. ●

# బందీల విడుదలపై హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం?



**జెరూసలేం, నవంబరు 19:** గాజాలో తాత్కాలిక కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు 'ది వాషింగ్టన్ పోస్టు' కథనం ప్రచురించింది. ఈ సమయంలో బందీలను విడుదల చేసేందుకు హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరినట్లు పేర్కొంది. హమాస్‌ను పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ గాజాపై విరుచుకుపడుతోంది. ఈ దాడుల కారణంగా అక్కడి ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. హమాస్ చేతిలో బందీలను విడిపించేందుకు ఇజ్రాయెల్ తీవ్రంగా యత్నిస్తోంది. ఈ క్రమంలోనే కీలక పరిణామం చోటుచేసు కొంటున్నట్లు అమెరికా పత్రికలు చెబుతున్నాయి. కాల్పులవిరమణకు హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరినట్లు 'ది వాషింగ్టన్ పోస్టు' కథనం ప్రచురించింది.

తమ వద్ద బందీలుగా ఉన్న అమెరికా పౌరులుసహా 50 మందిని దశలవారీగా విడుదల చేసేందుకు హమాస్ అంగీకరించినట్లు ఆ పత్రిక పేర్కొంది. దీంతో కొన్ని వారాలుగా కొనసాగుతున్న యుద్ధానికి ఇజ్రాయెల్ విరామంఇచ్చేఅవకాశం ఉందని ప్రచారం జరుగు తోంది. అమెరికా, ఖతార్ మధ్యవర్తిత్వంలో దోహాలో జరిగిన చర్చల్లో హమాస్-ఇజ్రాయెల్‌కు మధ్య ఆరు పేజీల ఒప్పందం కుదిరినట్లు కథనంలో పేర్కొంది.

ఒప్పందం ప్రకారం.. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా ఉండేందుకు ఐదు రోజులపాటు కాల్పుల విరమణ అమలుచేసే అవకాశం ఉందని వెల్లడించింది. వాషింగ్టన్ పోస్టు ప్రకారం.. మరికొన్ని రోజుల్లో కాల్పుల విరమణ ప్రారంభం కానుంది. అయితే వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయ ప్రతినిధి బందీల పరిస్థితి, ఒప్పందంపై మాట్లాడేందుకు నిరాకరించినట్లు కథనంలో పేర్కొంది.

ఇజ్రాయెల్-హమాస్‌లు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించినట్లు వస్తున్న వార్తలను వైట్‌హౌస్ తోసిపుచ్చింది. 'ఇరువైపులా కాల్పుల విరమణకు మేము తీవ్రంగా కృషి చేస్తున్నాం. కానీ, ఇప్పటివరకు ఎలాంటి ఒప్పందం కుదరలేదు' అని వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి ప్రతినిధి అడ్రియన్ వాట్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిగిన మెరుపు దాడిలో 1200 మంది చనిపోగా.. 240 మంది పౌరులను హమాస్ బందీలుగా చేసుకొంది. వీరిలో అమెరికా పౌరులు కూడా ఉన్నారు.




## పాలస్తీనాకు భారత్ మరోసారి మానవతా సాయం

**న్యూఢిల్లీ, నవంబరు 19:** ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా నష్టపోయి, సాయం కోసం ఎదురు చూస్తున్న పాలస్తీనాలోని గాజా ప్రజలను ఆదుకునేందుకు భారత్ మరోసారి సిద్ధమైంది. ఔషధాలు, విపత్తు సహాయ సామగ్రిని ఆదివారం గాజాకు పంపినట్లు భారత్ విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. భారత్ వైమానిక దళానికి చెందిన రెండవ సి17 విమానం 32 టన్నుల సామగ్రిని తీసుకువెళుతోందని తెలిపారు. ఈ సామగ్రి ముందుగా ఈజిప్టులోని ఇఎల్‌అరిష్ విమానాశ్రయానికి చేరుకుంటుంది. అక్కడి నుంచి రఫా సరిహద్దు గుండా గాజాకు తీసుకెళతారు. యుద్ధం కారణంగా అక్కడి రహదారులన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీంతో పాలస్తీనా ప్రజలకు మానవతా సాయాన్ని చేరవేసేందుకు ఉన్న ఏకైక మార్గం రఫా సరిహద్దు మాత్రమే. ఔషధాలు, ఇతర సామగ్రితో ఇప్పటికే విమానం బయలుదేరినట్లు జైశంకర్ తెలిపారు. పాలస్తీనా ప్రజలకు మానవతా సాయం అందించడాన్ని కొనసాగిస్తున్నాం అని పోస్టు పెట్టారు. దీంతో పాటు కొన్ని ఫొటోలను కూడా షేర్ చేశారు.

అక్టోబర్‌లోనూ గాజాకు భారత్ మానవతా సాయాన్ని పంపించింది. ప్రాణాధార ఔషధాలు, గుడారాలు, శస్త్రచికిత్స వస్తువులు, శానిటరీ యుటిలిటీస్ టార్పాలిన్లు, స్లీపింగ్ బ్యాగ్స్, నీటి శుద్ధీకరణ మాత్రలు ఇతర వస్తువులతో కూడిన 6.5 టన్నుల సామగ్రిని గాజాకు చేర్చింది. ఇదిలా ఉండగా హమాస్ ఉగ్రవాదులను ఏరిపారేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసింది. ఉత్తర గాజానే కాకుండా దక్షిణ గాజాపై కూడా ఐడిఎఫ్ దళాలు విరుచుకు పడుతున్నాయి. దీంతో గాజాలోనే అతి పెద్దదైన ఆల్ షిఫా ఆసుపత్రి నుంచి రోగులు, పౌరులు పశ్చిమ ప్రాంతాలకు తరలివెళుతున్నారు.

## చైనా కట్టడికోసం జపాన్‌కు దీర్ఘశ్రేణి క్షిపణులు సరఫరా

### అమెరికా కీలక నిర్ణయం

**వాషింగ్టన్, నవంబరు 19:** జపాన్ తన రక్షణ రంగాన్ని బలోపేతం చేసుకొంటోంది. తాజాగా అమెరికా నుంచి భారీ సంఖ్యలో క్షిపణులను కొనుగోలు చేస్తోంది. చైనా నుంచి ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో ఈ కొనుగోళ్లు చేయడం విశేషం. చైనాను కట్టడి చేసేందుకు అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. జపాన్‌కు సుమారు 400 తోమహాక్ క్షిపణులను సరఫరా చేసేందుకు అమెరికా విదేశాంగ శాఖ అనుమతులు మంజూరు చేసింది. ఓ వైపు చైనాతో చర్చలు జరుపుతూనే మరోవైపు రక్షణ రంగాన్ని బలోపేతం చేసుకొనే ప్రయత్నంలో భాగంగా జపాన్ వీటిని కొనుగోలు చేస్తోంది. ఈ ఒప్పందం విలువ సుమారు 2.35 బిలియన్ డాలర్లు. ఈ విక్రయంపై అమెరికా విదేశాంగ శాఖ స్పందిస్తూ.. 'మా ప్రధాన మిత్రదేశం భద్రతను మెరుగు పరిస్తే అది ఇండోపసిఫిక్ ప్రాంతంలో రాజకీయ సుస్థిరత, ఆర్థిక పురోగతికి కారణమవుతుంది. ప్రస్తుత, భవిష్యత్తులను ప్రమాదాలను ఎదుర్కోవడానికి ఈ విక్రయం జపాన్‌కు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉపరితలంపై నుంచి ఉపరితలం పైకి ప్రయోగించే సంప్రదాయ ఆయుధాలతో పెరుగుతున్న ముప్పును నివారించవచ్చు' అని ఒక ప్రకటనలో పేర్కొంది.

ఈ యేడాది ఫిబ్రవరిలోనే జపాన్ ప్రధాని ఫూమియో కిషిద మాట్లాడుతూ తాము 400 క్షిపణులు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఉత్తర కొరియా భారీగా క్షిపణుల తయారీపై దృష్టి పెట్టింది. వీటిని వేగంగా ప్రయోగించవచ్చు, ఉత్తర కొరియా వద్దనున్న మధ్యశ్రేణి క్షిపణులలోహ్వాసాంగ్-12 క్షిపణి... పసిఫిక్ మహాసముద్రంలో అమెరికా ఆధీనంలోని గ్వామ్ దీవిని తాకగలవు. ఇటీవల ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ రష్యా వెళ్లినపుడు ఆ దేశ సాంకేతిక కోసం ప్రయత్నించి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో చైనా నుంచి ఈ దేశానికి బలమైన మద్దతు లభిస్తోంది.

# ఉత్తరాఖండ్‌లో టన్నెల్ ప్రమాదం

## 170 గంటలుగా సొరంగంలోనే 41 మంది..

### పైపుల ద్వారా మల్టీవిటమిన్, యాంటీ డిప్రెషన్ మాత్రలు



**డెహ్రాడూన్, నవంబరు 19:** ఉత్తరాఖండ్ ఉత్తరకాశీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో 41 మంది కార్మికులు అందులో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. అయితే వారిని రక్షించేందుకు అధికారులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. సొరంగంలో 170 గంటలుగా కార్మికులు చిక్కుకుపోయి ఉండటం వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందనే ఆందోళన పెరుగుతోంది. ఇప్పటి వరకు టన్నెల్ ముందు నుంచి రంధ్రం చేసి కార్మికులను బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి యంత్రాలను రప్పించి డ్రిల్లింగ్ చేశారు. అయితే ఈ ప్రయత్నాలు విఫలం కావడంతో కొండపై నుంచి నిలువుగా రంధ్రం చేసి కార్మికులను వెలికి తీసుకురావాలని ఆపరేషన్ మొదలుపెట్టారు. గత సాయంత్రం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి హై పెర్ఫార్మెన్స్ డ్రిల్లింగ్ మిషన్‌ని తీసుకువచ్చిన తర్వాత నిలువుగా డ్రిల్లింగ్ ప్రారంభించడానికి ప్లాట్‌ఫారం నిర్మించే పనులు ప్రారంభమయ్యాయి.

పిఎంఒ అధికారుల బృందం, ఇతర నిపుణులు 41 మందిని రక్షించేందుకు ఏకకాలంలో 5 ప్లాన్స్ ద్వారా పనిచేస్తున్నారు. అన్ని సహకరిస్తే మరో నాలుగైదు రోజుల్లో కార్మికులు రక్షించబడతారని ప్రధానమంత్రి మాజీ సలహాదారు భాస్కర్‌ఖుల్బే అన్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్‌ధామి పనులను సమీక్షించారు. అయితే కార్మికులందరూ సురక్షితంగా ఉన్నారు. 41 మంది ఏడు రోజులుగా సొరంగంలో చిక్కుకుపోయి ఉండటంతో వారి ఆరోగ్యానికి అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు. మల్టీ విటమిన్, యాంటి డిప్రెషన్ మాత్రలను అందిస్తున్నారు. డ్రైఫ్రూట్స్‌ను కార్మికుల కోసం లోపలికి ఇనుప పైపుల ద్వారా పంపుతున్నారు. లోపల కరెంట్, వెలుతురుఉంది. టన్నెల కూలినప్పుడు విద్యుత్‌కి ఎలాంటి నష్టం వాటిల్లలేదు. నిర్మాణంలో ఉన్న సొరంగం ప్రతిష్టాత్మక చార్ ధామ్ ప్రాజెక్ట్‌లో భాగం, ఇది హిందూ పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రికి కనెక్టివిటీని మెరుగుపరచడానికి ప్రభుత్వం నిర్మిస్తోంది.

# 'డెత్ జోన్‌గా అల్ షిఫా'

## డబ్ల్యుహెచ్‌వో ఆందోళన




**జెరూసలెం, నవంబరు 19:** హమాస్‌ను అంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసింది. ఆసుపత్రులు, పాఠశాలపై కూడా దాడులు చేస్తోంది. గాజాలో అతి పెద్దదైన 'అల్ షిఫా' ఆసుపత్రిని ఖాళీ చేసి రోగులు, పౌరులు, సిబ్బంది సురక్షిత ప్రాంతానికి పయనమయ్యారు. యుద్ధంతో ఆసుపత్రి లోపల బయట ఇలా ఎటు చూసినా మృతదేహాలే. దీంతో ఈ ఆసుపత్రిని డెత్ జోన్‌గా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. అంతేకాకుండా, అక్కడి పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసింది. 'అల్ షిఫా' ఆసుపత్రిని కేంద్రంగా చేసుకుని హమాస్ కార్యకలాపాలు సాగిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇజ్రాయెల్ హెచ్చరికల నఅంతరం రోగులు, పౌరులు, వైద్యసిబ్బంది వేరే చోటకి తరలివెళ్లినట్లు గాజా ఆరోగ్య విభాగం వర్గాలు తెలిపాయి. అయితే తాము అలాంటి ఆదేశాలేమీ జారీ చేయలేదని ఇజ్రాయెల్ సైన్యం స్పష్టం చేసింది. వేరేచోట్టికి వెళ్లాలని భావిస్తున్న వారికి సురక్షితమైన దారి కల్పిస్తామని మాత్రమే చెప్పినట్లు పేర్కొంది. ఇప్పటికే ఈ ఆసుపత్రిని ఆక్రమించిన ఇజ్రాయెల్ సేనలు దాడులు కొనసాగిస్తున్నాయి. అక్కడి పరిస్థితిపై డబ్ల్యుహెచ్‌వో బృందం పరిశోధన జరిపింది. కాల్పులకు సంబంధించిన సాక్ష్యాలను, ఆసుపత్రి ప్రవేశద్వారం వద్ద అధిక సంఖ్యలో మృతదేహాలను చూశామని బృందం తెలిపింది. అంతేకాకుండా, అక్కడ మరణించిన ఓ 80 మంది వ్యక్తుల అవశేషాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొంది.

వీటి ఆధారంగా అధ్యయనం చేసిన ప్రపంచ ఆరోగ్య సంస్థ అల్ షిఫా ఆసుపత్రిని డెత్ జోన్‌గా ప్రకటించింది. ఇజ్రాయెల్ హెచ్చరించిన తర్వాత కొందరు రోగులు వేరే ప్రాంతానికి బయలుదేరారు. కదలలేని స్థితిలో ఉన్న ఎంతో మంది రోగులు ఆసుపత్రిలో ఉన్నట్లు స్థానిక మీడియా కథనాల్లో పేర్కొంది. వారిలో నాలుగు నెలలు నిండక ముందే జన్మించిన శిశువులు కూడా ఉన్నారు. ఔషధాలు, యాంటీ బయాటిక్స్ లేక కొందరు క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపింది.



## కొత్తగా జాతీయ ఫార్మసీ కమిషన్

### కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ముసాయిదా బిల్లు విడుదల

**న్యూఢిల్లీ, నవంబరు 19:** దేశంలో ఫార్మా విద్య నియంత్ర కోసం కొత్తగా జాతీయ ఫార్మసీ కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును ప్రజాభిప్రాయం కోసం విడుదల చేసింది. ఇప్పుడున్న ఫార్మసీ యాక్ట్-1948ను రద్దుచేసి, ప్రస్తుతం మనుగడలో ఉన్న ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ ఫార్మసీ కమిషన్‌ను తీసుకురానుంది. ఫార్మసీ విద్య ప్రమాణాలను పెంచడం, దేశవ్యాప్తంగా అత్యంత నాణ్యమైన ఫార్మసీ నిపుణులు లభ్యమయ్యేలా చూడడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. దేశవ్యాప్తంగా అందరికీ సమానస్థాయిలో వైద్య సౌకరాక్యలను అందుబాటులోకి తెచ్చి జాతీయ ఆరోగ్య లక్ష్యాలను చేరుకోవడం కోసం ఈ మార్పు చేస్తున్నట్లు తెలిపింది. ఆధునిక పరిశోధనల దిశగా ఫార్మసీ వృత్తి నిపుణులను ప్రోత్సహించేందుకు ఈ కొత్త బిల్లు బాటలు వేస్తుందని పేర్కొంది.

**కమిషన్ ఏం చేస్తుందంటే..**

కొత్తగా ఏర్పడే జాతీయ ఫార్మసీ కమిషన్.. ఫార్మసీ విద్యా సంస్థలను క్రమం తప్పకుండా పరిశీలించి పారదర్శకంగా వాటి పనితీరు అంచనా వేస్తుంది. ఫార్మసీ రిజిష్టర్ నిర్వహించేలా నిబంధన విధిస్తారు. ఫార్మసీ సేవల్లో నైతిక ప్రమాణాలను పెంపొందిస్తారు. ఫిర్యాదుల పరిష్కారంకోసం పటిష్ట వ్యవస్థను నెలకొల్పుతారు. కమిషన్ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది. దీనికి ఒక ఛైర్మన్, 13మంది ఎక్స్‌అఫీషియో సభ్యులు, 14 మంది పార్ట్ టైమ్ సభ్యులు ఉంటారు.

# 16 మంది చిన్నారులపై లైంగిక వేధింపులు

## నిందితుడికి 707 యేళ్ల జైలు శిక్ష!



**వాషింగ్టన్, నవంబరు 19:** చిన్నారుల సంరక్షణ చూడాల్సిన ఓ వ్యక్తి వారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దాదాపు 16 మంది అబ్బాయిలపై ఆ దుర్మార్గుడు వేధింపులకు పాల్పడటం గమనార్హం. ఈ కేసులో అతడికి తాజాగా 707 యేళ్ల జైలు శిక్ష పడింది. దర్యాప్తులో నేరం చేసినట్లు తేలినప్పటికీ, తన చర్యలను నిందితుడు సమర్థించుకోవడం గమనార్హం. కాలిఫోర్నియాకు చెందిన మాథ్యూ జాక్‌జేవ్‌స్కీ (34) స్థానికంగా చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూస్తుంటాడు. ఈ క్రమంలో తమ కుమారుడితో అసభ్యకరంగా ప్రవరిస్తున్నట్లు ఓ కుటుంబం గుర్తించింది. వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు వాస్తవం బయటపడింది. ఇలా 2014 నుంచి 2019 మధ్యకాలంలో దాదాపు 16 మంది బాలురపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.

బాధిత చిన్నారులంతా 2 నుంచి 14 ఏళ్ల వయసులోపు వారేనని పోలీసులు గుర్తించారు. ఇటీవల నిందితుడిని కోర్టు ముందు ప్రవేశపెట్టారు. చిన్నారులపై వేధింపులకు పాల్పడినప్పటికీ న్యాయస్థానం ముందు కూడా నిందితుడు నేరాన్ని అంగీకరించకపోగా తాను చేసింది కరెక్టేనంటూ వాదించడం గమనార్హం. అతడి తీరుపై న్యాయస్థానం తీవ్రంగా వ్యాఖ్యానించింది.పిల్లల సంరక్షణ చూసే బాధ్యత ఇతడికి లేదు. ఇతడు ముసిముసి నవ్వులతో మారువేశంలో ఉన్న ఓ రాక్షసుడు అంటూ ఆరెంజ్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నిందితుడికి మొత్తంగా 707 ఏళ్లజైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.



## బ్రిటీష్ కాలపు తుపాకులకు చెల్లుచీటి

**న్యూఢిల్లీ, నవంబరు 19:** ఎప్పుడో మూలనపడేసిన బ్రిటిష్ కాలంనాటి తుపాకులనుశాశ్వతంగా ధ్వంసం చేయడానికి ఢిల్లీ పోలీసులు సన్నద్ధమయ్యారు. మొదట పాయింట్ త్రీ నాట్ త్రీ రైఫిళ్లను, ఆపై స్టెన్‌గన్‌లను ముక్కలు చేసి లోహ భాగాలను కరిగిస్తారు. రెండు ప్రపంచ యుద్ధాలలో, 1962 చైనాతో యుద్ధంలో భారతసైన్యం పాయంట్ త్రీ నాట్ త్రీ రైఫిళ్లను వాడింది. ఆపైన వాటిని వదిలేసి ఆధునిక రైఫిళ్లు, మర తుపాకులను చేపట్టింది. సైన్యం పక్కన పడేసిన ఈ రైఫిళ్లను రాష్ట్ర పోలీసు దళాలకు ఇచ్చారు. 26,11 దాడిలో పాక్ ఉగ్రవాదులు ఆధునిక ఎకె 47లను వాడగా ముంబయి పోలీసులు కాలం చెల్లిన పాయింట్ త్రీ నాట్ త్రీ రైఫిళ్లతో వారిని సమర్థంగా ఎదుర్కోలేకపోయారు. ఆ దాడి తరువాత మహారాష్ట్ర పోలీసులు పాత తుపాకులను వదిలి ఆధునిక ఆయుధాలు చేపట్టారు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లతో సహా పలు రాష్ట్రాల పోలీసు శాఖలు ఇదే పనిచేశాయి.

కేంద్ర హోం శాఖ నియమించిన కమిటీ ఆధ్వర్యంలో సంయుక్త కమిషనర్ స్థాయి పోలీసు అధికారి పర్యవేక్షణలో త్వరలో 7 వేల పాయింట్ త్రీ నాట్ త్రీ రైఫిళ్లను ఢిల్లీ పోలీసులు ధ్వంసం చేయనున్నారు. ఈ రైఫిల్ ఒక్కోటి అయిదు కిలోల బరువు ఉంటుంది. వీటిని ముక్కలుగా విడదీసి, లోహ భాగాలను కరిగిస్తారు. ఇతర భాగాలను ధ్వంసం చేస్తారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన యస్‌యువి వాహనం

## రాజస్థాన్ రోడ్డు ప్రమాదంలో ఆరుగురు పోలీసులు మృతి

**జైపూర్, నవంబరు 19:** రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ముందు వెళుతున్న ట్రక్కును వెనుక నుంచి వేగంగా వచ్చిన ఎస్‌యూవి వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా ప్రధానిమోడీ ఎన్నికల ప్రచారంలో విధులు నిర్వహించేందుకు వెళుతున్నారని తెలిపారు. రాజస్థాన్‌లోని చురూ జిల్లా నాగౌర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఏడుగురు సిబ్బందిని వివిపి భద్రత కోసం కేటాయించారు. ఆదివారం ఝున్‌ఝున్‌లో ప్రధాని ఎన్నికల సభలో విధులు నిర్వహించేందుకు నాగౌర్ నుంచి ఉదయాన్నే ఎస్‌యువి వాహనంలో బయల్దేరారు. ఈ క్రమంలో వాళ్లు ప్రయాణిస్తున్న వాహనం బఘసరా గ్రామానికి దగ్గర్లో ఉండగా దట్టమైన పొగ మంచు కారణంగా ముందున్న ట్రక్కు కనిపించకపోవడంతో దాన్ని వెనుక నుంచి ఎస్‌యువి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనం ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. దాంతో ఎస్‌యువిలో ప్రయాణిస్తున్న ఏడుగురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనస్థలికి చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. మరొకరిని మెరుగైన చికిత్స కోసం జైపూర్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై రాజస్థాన్ సిఎం అశోక్ గహ్లోత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకుప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన పోలీసు సిబ్బంది త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్‌లోపోస్టు చేశారు.

## కొలీజియం సిఫార్సులలో జాప్యంపై సుప్రీంకోర్టు విచారణ నేడే

**న్యూఢిల్లీ, నవంబరు 19:** న్యాయమూర్తుల నియామకాలు, బదలీలకు సంబంధించి కొలీజియం చేసిన సిఫార్సుల విషయంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపిస్తూ దాఖలైన రెండు పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరపనుంది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధూలియా, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు విననుంది. కొలీజియం సూచించిన పేర్లలో ప్రభుత్వం కొన్నింటికే ఆమోదం తెలుపుతూ, మరికొన్నింటిపై జాప్యం చేయడం ఇబ్బందికరంగా మారుతుందని ఈ నెల 7న విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తెలిపింది. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు అటార్నీ జనరల్ సర్వోన్నత న్యాయస్థానానికి వివరించారు. కొలీజియం పంపిన వాటిలో 14 సిఫార్సులపై ప్రభుత్వ స్పందన ఇంకా రాలేదని సుప్రీంకోర్టు పేర్కొంది. రెండోసారి సిఫార్సు చేసిన పేర్లలోనూ మరో ఐదు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపింది. ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ మరికొంత సమయం కోరడంతో కేసు విచారణ వాయిదా పడింది.

# ఇంఫాల్ ఎయిర్‌పోర్టు గగనతలంలో డ్రోన్లు

### విమానాశ్రయం మూసివేత

**ఇంఫాల్, నవంబర్ 19:** గగనతలంలో గుర్తుతెలియని డ్రోన్లు కనిపించాయి. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని మూసివేశారు. అల్లర్లు, హింసాత్మక సంఘటనలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం మధ్యాహ్నం రాజధాని ఇంఫాల్‌లోని బిర్‌టికేంద్రజిత్ అంతర్జాతీయ విమానాశ్రయం గగనతలంలో గుర్తుతెలియని డ్రోన్లు ఎగురుతుండటాన్ని గమనించారు. ఈ నేపథ్యంలో వెంటనే ఎయిర్‌పోర్టును మూసివేశారు. విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేశారు.

అక్కడికి చేరుకోవాల్సిన విమానాలను ఇతర ఎయిర్‌పోర్టులకు మళ్లించారు. కాగా, మణిపూర్‌లోని మైతీ వర్గానికి ఎస్టీ హోదా కల్పించేందుకు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించింది. కొండ ప్రాంతాల్లో అత్యధికంగా నివసించే కుకీ వర్గం ప్రజలు దీనిని వ్యతిరేకించారు. మే నెలలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించగా నాటి నుంచి ఇరు వర్గాల మధ్య ఘర్షణలుజరుగుతున్నాయి. హింసాత్మక సంఘటనల్లో సుమారు 200 మంది మరణించగా వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. మరోవైపు శాంతిభద్రతలు అదుపులోకి రాకపోవడంతో మణిపూర్ ప్రభుత్వం ఇంటర్‌నెట్‌పై నిషేధాన్ని నవంబర్ 23 వరకు పొడిగించింది.

## మోడీ బౌలింగ్ చేస్తే అమిత్ షా బ్యాటింగ్..

### శివసేన నేత సంజయ్‌రౌత్ ఎద్దేవా

**ముంబయి, నవంబరు 19:** భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో శివసేన నేత సంజయ్‌రౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యక్రమం రాజకీయ రంగు పులుముకుంటుందని వ్యాఖ్యానించారు. మోడీ బౌలింగ్ చేస్తే అమిత్ షా బ్యాటింగ్ చేస్తారని బిజెపి నేతలు బౌండరీ లైన్ వద్ద నిలబడతారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ ఉన్నందువల్లే మనం వరల్డ్ కప్ గెలిచామని ఆ ఘనతను వీరు తమ ఖాతాలో వేసుకుంటారని చెప్పారు. కేంద్రంలో, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఒక్కటీ రాజకీయం చేస్తున్నారని మండి పడ్డారు. ఎవరైనా మరణించినా, స్పోర్ట్స్ ఈవెంట్ అయినా అన్నీ రాజకీయ రంగు పులుముకున్నాయని అన్నారు. ఈ రోజుల్లో ఏదైనా జరగవచ్చని రౌత్ వ్యాఖ్యానించారు. ఇక ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య అహ్మదాబాద్‌లో వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

వార్త, ఖమ్మం, సోమవారం 20 నవంబరు 2023



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

# కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను నమ్మొద్దు

**పనిచేయని ఎమ్మెల్యేకు ఓటేసుడెందుకు!**

**మంథని నియోజకవర్గాన్ని కెసిఆర్ దత్తత తీసుకున్నట్టే**

**భారత జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** సర్కారు మాది లేదు.. నేను పనెట్ల చేయాలని ప్రజలకు పనిచేయని ఎమ్మెల్యే మనకెందుకని భారత జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలకేంద్రంలో పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుతో కలిసి ప్రజాఆశీర్వాద సభకు ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో పుట్ట మధును గెలిపిస్తే కెసిఆర్ సర్కారు ఏర్పడ్డాక వుయ్యి కోట్ల నిధులను మంజూరు చేసేందుకు కెసిఆర్ హామీ ఇచ్చారన్నారు. కెసిఆర్ నియోజకవర్గం మాదిరిగా మంథని నియోజకవర్గంపై కేసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో వస్తుందని అవి గ్యారంటీలు కాదని వాటికి వారంటీ కూడా ఉండదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మొద్దని, వారికి ఓటేసి 10 ఏండ్ల కిందటి పరిస్థితులను మనం తెచ్చుకోవద్దని అన్నారు. రాష్ట్రంలో 24గంటల విద్యుత్ అందిస్తున్నది కేవలం తెలంగాణ రాష్ట్రం, ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్‌కు పట్టం కడితే విద్యుత్ కోతలు తప్ప వని, అందరూ ఆగం కావల్సి వస్తుందన్నారు. భూమి లేదు రైతుబంధు వస్తలేదు అనుకునే వారికి రూ.3వేలు సౌభాగ్యలక్ష్మి పథకం కింద అందిస్తామని తెలిపారు. రేషన్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ రక్ష అనే దానితో రూ.5లక్షల బీమా ప్రతి ఇంటికి వర్తించేలా ఉంటదని తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ ద్వారా రూ.15లక్షల వరకు కూడా ఆసుపత్రి ఖర్చుల కింద భరించుకుంటుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి అన్నింటికీ ధరలు పెంచేసిందని అన్నారు. అధికారంలోకి రాగానే గ్యాస్ సీలిండర్ ధర రూ.400కే వచ్చేలా చేస్తామని అన్నారు. ఈప్రాంతంలో అసైన్డ్ భూములలో అనేక సమస్యలు ఉన్నాయని, అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు కూడా పూర్తి హక్కులు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం, మహాముత్తారం, పలిమెల మండలాల అధ్యక్షులు తోట జనార్ధన్, కల్వచర్ల రాజు, జవ్వాజి తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ మంథని డివిజన్ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాలు, హోటళ్లు, పబ్‌లు, బార్లకు సవరించిన వేళలు

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** జంట నగరాలలో హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు, మద్యం దుకాణాలు, పబ్‌లకు టైం టేబుల్‌ను సిటీ పోలీసు శాఖ ప్రకటిం చింది. ఈ మేరకు కొత్వాల్ సందీప్ శాండిల్యా ఆదివారం నాడు ఆదేశాలు జారీచేశారు. దుకాణాలు ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు, హోటళ్లు, రెస్టారెంట్లు ఉదయం ఐదు గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు తెరిచి వుంచేందుకు అనుమతిచ్చారు. బార్ అండ్ రెస్టారెంట్లు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి 12 గంట వరకు, శని, ఆదివారాల్లో ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు తెరిచి వుంచేందుకు అ నుమతించారు. కాగా పబ్‌లు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి 12 గంట వరకు, శని, ఆదివారాల్లో ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు తెరిచి వుంచేందుకు అనుమతించారు. మద్యం దుకాణాలు ఉదయం పది గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు తెరిచి వుంచేందుకు అనుమతించారు. ఈ ఆదేశాలను ఎవరు ఉల్లంఘించినా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

# నారాయణఖేడ్‌లో మొదలైన ఆట

**భయపడాల్సిన పనిలేదు: ఎంపి బండి సంజయ్‌కుమార్**

**నారాయణఖేడ్, నవంబరు 19, ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌లో ఎవరు భయపడాల్సిన పనిలేదని మీ వెనుక మేం ఉన్నామని ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో ఆదివారం బిజేపీ అభ్యర్థి జనవాడే సంగప్ప తరపున ఎన్నికల ప్రచా రంలో భాగంగా రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్‌కు విచ్చేసిన బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు ప్రజలు బ్రాహ్మరథం పట్టారు. బిజేపీ అభ్యర్థి సంగప్పతో కలిసి మా ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న రాజశ్యామల యాగానికి హాజరైన బండి సంజయ్ అక్కడి నుంచి భవానీ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి మంగల్‌పేట్ మీదుగా రాజీవ్‌గాంధీ చౌక్ మీదుగా బసవేశ్వర చౌక్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు ఒక సారి ఆలోచించి బిజేపీ అభ్యర్థి జనవాడే సంగప్పకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఈ ప్రాంతాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. మనం తెలంగాణలో ఉన్నామా అనిపిస్తుంది .. నీళ్ల లేవు, పనులు లేవు, ఉద్యోగాలు లేవు, ఇళ్ల లేవు, ఇడి చూస్తుం టే ఈ ప్రాంతం చాలా వెనుకబాటుకు గురైందన్నారు. ఒక వైపు మంజీరా ..ఇంకో వైపు సింగూరు మరో వైపు నిజాంసాగర్, నాలుగో దిక్కు నల్లవాగు, అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా ఉందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నా యని అన్నారు. ఖేడ్‌లో 60 సంవత్సరాల నుంచి మూడు కుటుంబాల పాలనే కొనసాగుతుందన్నారు. ఈనెల30 జరిగే ఎన్నికల్లో బిజేపీ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో సంగప్పకు గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఔరద్ ఎమ్మెల్యే ప్రభుచౌహాన్, రజినీకాంత్, సంగమేశ్వర్, పట్నం మాణిక్యం కాశీనాథ్, సాయిరాం, నియోజకవర్గంలోని కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజిన్ సర్కార్

**బిజెపి అధికార ప్రతినిధి అమర్‌నాథ్**

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో ఖచ్చితంగా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని బిజెపి అధికార ప్రతినిధి అమర్‌నాథ్ అన్నారు. ఆదివారం బిజెపి మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపిని గెలిపించుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. మేనిఫెస్టో అనేది ర్పజలకు సుపరిపాలన ఎలా అందిస్తామనే దానికి ప్రమాణపత్రం అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాత్రం అర్రాస్ పాట పాడినట్లుగా మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, యువత, మహిళలు, వృద్దులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు అవసరమయ్యే విధంగా మేనిఫెస్టో రూపకల్పన జరిగిందన్నారు. మేనిఫెస్టో అంటే ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావిస్తున్నామన్నారు. మేనిఫెస్టోను ప్రమాణ పత్రంగా తీసుకుంటూ రాష్ట్రంలో బిజెపి గెలిచాక మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతాం అన్నారు.

# ఎన్నికల ముందే దళిత సిఎం ప్రకటన చేయాలి: వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ నోట మళ్లీ దళిత ముఖ్యమంత్రి మాట రావడానికి ఎన్నికలే కారణం అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దళితుల బిడ్డల ఓట్లు అవసరమైతే గానీ దొరకు 10 సంవత్సరాల కింద ఇచ్చిన మాట గుర్తుకురాలేదన్నారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితుడే అంటూ ఉద్యమంలో దొంగ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. స్వరాష్ట్రంలో రెండుసార్లు పీటమెక్కి దళిత సిఎం అని ఏనాడూ అనలేదని, దళితులను అవమానించారన్నారు. కనీసం రెండో దఫా ఉప ముఖ్య మంత్రి కూడా ఇవ్వకుండా దళిత సమాజాన్ని కించపరిచారన్నారు. పాలనలో సంక్షేమాన్ని తుంగలో తొక్కి, మూడెకరాల భూమి నుంచి దళితబంధు వరకు ఇబ్బందులే అన్నారు. డబుల్ బెడ్ ఇండ్ల నుంచి కార్పోరేషన్ దుకాణాల వరకు అన్ని మోసాలే అన్నారు.

# ఎన్నికల ప్రచారంలో క్రికెట్ ఫీవర్!

**ఏమాత్రం సమయం దొరికినా టివిల ముందుకే**

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ప్రధాన పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు వ్యూహ ప్రతి వ్యూహాలతో దూసుకు పోతున్నారు. అభ్యర్థుల మధ్య ప్రచార పోరు నువ్వా నేనా అనే రీతిలో సాగుతోంది. పోలింగ్ తేదీకి సమయం ఇంకా పది రోజులే ఉండటంతో రాజకీయ పార్టీలన్నీ ప్రచారంలో దూకుడు పెంచాయి. ఓ వైపు జోరుగా ఎన్నికల ప్రచారం నడుస్తున్న వేళ మరోవైపు క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఫీవర్ కూడా గట్టిగానే సాగింది. ఆదివారం సెలవు దినం కావడంతో ప్రజలంతా ఇళ్లకే పరిమితమయ్యారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అభ్యర్థులు అపార్ట్‌మెంట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేతలు, కార్యకర్తలు ఓ వైపు ప్రచారంలో పాల్గొంటూనే మరోవైపు క్రికెట్ పైనా ఆసక్తిని కనబరిచారు. అటు అభ్యర్థులు కూడా ప్రచారాన్ని నిర్వహిస్తూనే మధ్య మధ్యలో తమకెంతో ఇష్టమైన క్రికెట్ మ్యాచ్‌ను కూడా వీక్షించారు. అయితే, అటు కార్యకర్తలు ఇటు ఓటర్లలో కూడా క్రికెట్ అభిమానులు ఉండటంతో ప్రచార కార్యక్రమాలకు కూడా క్రికెట్ ఫీవర్ అంటుకుంది. అసలే వరల్డ్ కప్ అందులోనూ భారత్ ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ కావడంతో సమయం ఎప్పుడు దొరికితే అప్పుడు వీక్షిస్తూ ఎంజాయ్ చేశారు. ప్రచారంలో ఏమాత్రం సమయం దొరికినా తమ మొబైల్స్‌లో మ్యాచ్‌ను వీక్షించారు. మరోవైపు, భారత్ ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ కావడంతో హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్లిక్ ప్లేస్‌లలో భారీ డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రికెట్ అభిమానులు ఎక్కడికి వెళ్లినా ఈ డిజిటల్ స్క్రీన్లు ఉన్న రెస్టారెంట్లకు వెళ్లడానికే ఆసక్తి కనబరిచారు.

# ట్రై కమిషనరేట్లలో ఆగని రేషన్ బియ్యం స్మగ్లింగ్

- ప్రతీనెల 50 వేల కిలోల బియ్యం అక్రమ రవాణా
- శివార్లలో రహస్య గోదాములు.. అక్కడి నుంచి కర్ణాటక, మహారాష్ట్రకు తరలింపు.. స్మగ్లర్ల మధ్య పలుమార్లు గొడవలు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో రేషన్ బియ్యం స్మగ్లింగ్ ఆగడం లేదు. పోలీసులతో పాటు పౌర సరఫరాల విభాగం సిబ్బంది రేషన్ దుకాణాలపై నిఘా వుంచడంతో పాటు బియ్యం అక్రమంగా తరలిస్తున్న వారిని తరచూ పట్టుకుంటున్నా స్మగ్లింగ్ దందా నిరంతరాయంగా కొనసాగుతూ నే వుంది. పోలీసుల అంచనా ప్రకారం ప్రతీ నెల సుమారు 50 వేల కిలోల రేషన్ బియ్యం స్మగ్లింగ్ అవుతున్నట్లు తెలిసింది. మొదట ఈ బియ్యాన్ని శివార్లలో రహస్య ంగా వున్న గోదాముల్లోకి తరలించి అక్కడి నుంచి కర్నాటక, మహారాష్ట్రకు అక్రమంగా రవాణా చేస్తున్నారు.

ప్రభుత్వం బీద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యంలో చాలా వరకు అక్రమార్కుల పాలవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ దందా జరుగుతు న్నా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో ఎక్కువగా జరుగుతోందని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి.

సగటున ప్రతీ కుటుంబంలో పది కిలోల ను ంచి 20 కిలోల వరకు ఉచిత బియ్యాన్ని సర్కారు అందజేస్తోంది. ఈ బియ్యం కొన్నిసార్లు సన్న బియ్యం (సోనా మసూరీ), ఇంకొన్ని సార్లు దొడ్డు బియ్యం (హంస బి య్యం) ఇస్తున్నారు. సన్న బియ్యం అందజేసిన సమయంలో వీటిని ఎవరూ అమ్మడం లేదు. కానీ దొడ్డు బియ్యం ఇచ్చిన సమయంలో వాటిని చాలా మంది రేషన్ షా పుల వద్దే కిలో పది రూపాయలకు అమ్మేస్తున్నారు. మరికొందరు తమ ఇళ్లకు తెచ్చిన తరువాత దళారులకు అమ్మేస్తున్నారు. ఇంకొన్ని సందర్భాలలో రేషన్ దుకాణాల డీ లర్లే దొడ్డు బియ్యాన్ని తీసుకుని, కిలో పది రూపాయల చొప్పున కార్డులు కలిగిన వారిని నగదు ఇచ్చేస్తున్నారు. ట్రై కమిషనరేట్లలో దొడ్డు బియ్యం సేకరణకు ప్రత్యేకంగా కొందరు దళారులను స్మగ్లర్లు నియమించుకున్నారు. ఈ దళారులు మురికివాడలతో పాటు బీద, మధ్య తరగతి ప్రజలు వుండే బస్తీలలో తిరుగుతూ దొడ్డు బియ్యాన్ని సే కరిస్తారు. కిలో బియ్యం పది రూపాయలకు సేకరిస్తారు. దీని తరువాత ఈ బియ్యాన్ని శివార్లలోని పలుచోట్ల రహస్యంగా వుండే గోదాముల్లోకి తరలిస్తారు. ఈ గోదా ముల్లో వేల కిలోల బియ్యాన్ని నిలువ చేస్తారు. అనంతరం ఈ బియ్యాన్ని 50 కిలోల నుంచి వంద కిలోల బస్తాలుగా మార్చి కర్నాటక, మహారాష్ట్రకు తరలిస్తారు.

ఈ రెండు రాష్ట్రాలలో వరిసాగు తక్కువగా వుండడం, వినియోగం ఎక్కువగా వుండడంతో తెలంగాణ రేషన్ బియ్యం (దొడ్డు బియ్యం)కు బాగా డిమాండ్ వుంది. ఇక్కడ ప ది రూపాయలకు కొంటున్న దొడ్డు బియ్యాన్ని కర్నాటక, మహారాష్ట్రలో కిలో 35 రూపాయల వరకు అమ్ముతున్నారు. కర్నాటక, మహారాష్ట్రలో దొడ్డు బియ్యం వాడకం ఎక్కువగా వుండడం కూడా దీనికి బాగా డిమాండ్ ఏర్పడింది.

**తెలంగాణ దొడ్డు బియ్యంతో మహారాష్ట్రలో బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వల తయారీ**

ఇక తెలంగాణ రేషన్ బియ్యం (దొడ్డు బియ్యం)తో మహారాష్ట్రలో బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వ తయారవుతోందని పోలీసులు చెబుతున్నారు. ముఖ్యంగా బొంబాయి రవ్వలో తెలంగాణ రేషన్ బియ్యం కీలకంగా వుందని వారంటున్నారు. మహారాష్ట్రలో బియ్యం ధరలు ఎక్కువగా వుండడం వల్ల తెలంగాణ నుంచి అక్రమం గా తరలించి అక్కడ దీనిని బొంబాయి రవ్వగా మారుస్తున్నట్లు గతంలో అనేకమార్లు వెల్లడయిన విషయాన్ని పోలీసులు ఉదహరించారు.

మహారాష్ట్రలో వరిసాగు అంత గా లేక పోవడం వల్ల అక్కడి మిల్లర్లు బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వల తయారీలో తెలంగాణ రేషన్ బియ్యాన్ని వాడుతున్నారని పోలీసులు చెబుతున్నారు.

బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వకు దేశ వ్యాప్తంగా మంచి డిమాండ్ వుండడం, వీటిని అన్ని ప్రాంతాల వారు ఎక్కువగా వాడుతుండడంతో తెలంగాణ నుంచి రేషన్ బియ్యం మహారాష్ట్ర మిల్లర్లకు అక్రమంగా తరలి వెళుతోంది. మహారాష్ట్రతో పాటు కర్నాటకలోని పలుచోట్ల గల బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వల త యారీ యూనిట్లకు తెలంగాణ రేషన్ బియ్యం తరలుతోంది. మొత్తం మీద ట్రై కమిషనరేట్ల నుంచి నెలకు సుమారు 50 వేల కిలోల వరకు రేషన్ బియ్యం కర్నాటక, మహారాష్ట్రలకు తరలి వెళుతోందని పోలీసులు అంచనా వేయసాగారు.

ఈ క్రమంలో పలుమార్లు స్మగ్లర్లలో పరస్పరం గొడవలు జరిగిన ఉదంతాలు కూడా వున్నాయి. ఈ గొడవల కారణంగా హైదరాబాద్‌లో ఒకరు, సంగారెడ్డిలో మరొకరు హత్యకు గురయ్యారు. రేషన్ బియ్యం స్మగ్లర్లు తరచూ దొరికిపోతున్నా ఈ దందా మాత్రం ఆగకపోవడం గమనార్హం.

# విద్యుత్ సరఫరా ఒప్పందాలు పొడిగింపు

**పాత జెన్‌కోలకే మరోసారి అవకాశం**

**దీర్ఘకాలిక అగ్రిమెంట్ల గడువు 11 నెలల పెంపు**

**ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ కీలక నిర్ణయం**

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త** విద్యుత్ సరఫరా చేసే విషయంలో పాత కంపెనీలకే ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ప్రాధాన్యతనిచ్చింది. దేశంలోని మూడు విద్యుత్ ఎక్స్ఛేంజీలలో ఒకటైన ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ వచ్చే ఏడాది నుండి ప్రస్తుతం ఒప్పందాలు చేసుకుంటున్న విధంగా మూడు నెలలకు బదులుగా 11 నెలల వరకూ దీర్ఘకాలిక ఒప్పందాలను (ఎల్‌డిసిలు) అందించాలని యోచిస్తోంది. ఇందుకు గాను విద్యుత్ పంపిణీ కోసం ఆటోమేటెడ్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ను అందించేందుకు ఉద్దేశించిన ప్రముఖ శక్తి మార్పిడి సంస్థ ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ కీలక నిర్ణయం తీసుకుంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సిఇఆర్‌సి) ఆమోదానికి లోబడి 2024 జనవరి నాటికి 11 నెలల వరకూ దీర్ఘకాలిక ఒప్పందాలను ప్రారంభించనుంది. ఇప్పటికే చేసుకున్న దీర్ఘకాలిక ఒప్పందాల గడువును పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త కాంట్రాక్టులకు సంబంధించి ప్రస్తుతం మూడు నెలల కాంట్రాక్టుల మాదిరిగా కాకుండా పాత పంపిణీ సంస్థల ఒప్పందాలను పొడిగించడం ద్వారా విద్యుత్ ఉత్పత్తిని సమర్ధవంతంగా నిర్వహించడం, అందుకు అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లేందుకు సహాయపడతాయని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే కరెంట్ సరఫరా చేసే విషయమై విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో (జెన్‌కోలు) చేసిన అగ్రిమెంట్ల కాలపరిమితిని మరో 11 నెలల పాటు పొడిగిస్తూ తాజాగా ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ పొడిగించింది. ఈ పొడిగింపు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్‌లు) వారి కాలానుగుణంగా స్థాని కంగా కరెంటుకు ఉన్న డిమాండ్‌ను తీర్చడానికి అనుగుణంగా విద్యుత్ సేకరణను సమర్థ వంతంగా చేసే వీలుం టుందని ఈ సంద ర్భంగా వెల్లడించింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రమాణాల ప్రకారం ఒక సంవత్సరం వరకూ ఉండే ఒప్పందాలను స్వల్పకాలికంగా పరిగణించబడతాయని పేర్కొంది. అయితే నిబంధనలకు ముందు ఇటువంటి ఒప్పందాలు 90 రోజులకూ అనుమతించబడ్డాయి. ఇది స్వల్పకాలిక మార్కెట్ నుండి ఎక్కువ కాలం పాటు విద్యుత్ సేకరణను పరిమితం చేస్తుందని ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ తెలిపింది. గత ఏడాది జూన్ 27వ తేదీ నుండి 90 రోజుల ఒప్పందాలను ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజీ ప్రారంభించగా, మరో రెండు ఎక్స్ఛేంజ్‌లు హిందుస్థాన్ పవర్ ఎక్స్ఛేంజ్, పవర్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ కూడా ఇలాంటి ఒప్పందాలను అందించడం మొదలు పెట్టాయి. అయితే అధిక బొగ్గు ధరల కారణంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలు తాము చేసుకున్న ఒప్పందాల ప్రకారం కరెంటు సరఫరా చేయడంలో విఫలమయ్యాయి. అలాగే ద్వైపాక్షిక ఒప్పందాలుగా పిలవబడే ఇలాంటి కాంట్రాక్టులు, డిస్కంల ద్వారా స్వల్పకాలిక విద్యుత్ సేకరణకు వేదిక అయిన ప్రభుత్వ డిస్కవరీ ఆఫ్ ఎఫిషియెంట్ ఎలక్ట్రిసిటీ ప్రైస్ (డీఈపీ) పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. దాదాపు 50 బిలియన్ యూనిట్ల (బియు) కాంట్రాక్టులు ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉంచాయి. అయితే సాధారణంగా చల్లని వాతావరణం నెలకొనే సెప్టెంబరు, అక్టోబరులో దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరగడంతో ఎక్స్ఛేంజ్‌లలో దీర్ఘకాలిక ఒప్పందాలకు డిమాండ్ బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో జెన్‌కోల ఒప్పందాలను 11 నెలలకు పొడిగిస్తూ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ ఏక్స్ఛేంజ్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వెల్లడించింది.

# ఇందిరాగాంధీకి గాంధీభవన్‌లో ఘనంగా నివాళి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త** స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 106వ జయంతి పురస్కరించుకొని హైదరాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం నివాళి అర్పించారు. నక్లెస్ రోడ్డులో ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళ్ళు అర్పించారు. అలాగే గాంధీభవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ దేశం కోసం చేసిన సేవలు గుర్తుచేసుకొని ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడానికి పునరంకితం అవాలని సంకల్పం చెప్పుకున్నారు.

# దేశ ప్రజలను బిజెపి, రాష్ట్ర ప్రజలను బిఆర్ఎస్ దగా చేశాయి

**సిపిఐ సీనియర్ నేత నారాయణ**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణ

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోటీపడుతూ అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలను విడుదల చేశారని సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణ మండిపడ్డారు. యువతకు భ్రమలు కల్పించి ఏమీ చేయలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కనీస పోటీ పరీక్షలు నిర్వహించలేకపోయిందన్నారు. దేశ ప్రజలకు బిజెపి, రాష్ట్ర ప్రజలను బిఆర్ఎస్ దగా చేశాయన్నారు. ఒకప్పుడు దళితుడిని సిఎం చేస్తానని కెసిఆర్ అన్నారు. ఇప్పుడు బిసిని సిఎం చేస్తామని బిజెపి చెబుతోందని సెటైర్ వేశారు. బిసని సిఎం చేస్తానని చెబుతున్న బిజెపి ఉన్న బిసి అధ్యక్షుడిని తొలగించిందన్నారు. ఎప్పుడైతే ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి తప్పించారో అప్పుడే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని బయటపడిందన్నారు. ఓట్ల కోసం బిఆర్ఎస్ నానా గడ్డి కరుస్తుందన్నారు. బిజెపి, ఎంఐఎం, ఒక్కటి కాకపోతే గోషామహల్‌లో ఎంఐఎం ఎందుకు పోటీలో లేదని ప్రశ్నించారు. జలగం వెంగళరావు వారసుడు వెంకట్రావ్ బిఫాం కొనుక్కును దుస్థితి పట్టిందన్నారు. ఎప్పటికైనా బిఆర్ఎస్, బిజెపి ఒక్కటే అని ప్రజలు ఆలోచించాలన్నారు. ఒకే దెబ్బకు మూడు పిట్టలు ఖతం అవుతాయన్నారు.

# హైదరాబాద్‌లో రూ.97.30 లక్షల హవాలా నగదు పట్టివేత




టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన హవాలా డబ్బుతో నిందితులు

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల వేళ హవాలా నగదు, అక్రమ నగదు తరలింపు ఆగడం లేదు. పోలీసులు వరుసగా దాడులు చేస్తూ పదుల కోట్ల రూపాయల నగదును పట్టుకుంటున్నా మరికొందరు భారీ నగదుతో దొరికిపోతూనే వున్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు పంజగుట్ట వద్ద ఇన్నోవా కారులో 97.30 లక్షల రూపాయల హవాలా నగదును తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డి సిపి నికితా పంత్ మీడియాకు వెల్లడించారు. వరంగల్‌కు చెందిన మంద అనిల్ గౌడ్ (31), శివార్లలోని బోడుప్పల్‌లో వుంటూ హైదరాబాద్‌కు చెందిన సివిల్ కాంట్రాక్టర్ రాజు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనితో పాటు మహబూబాబాద్‌కు చెందిన ఆర్పుల రవి (35) అనే వ్యక్తి కూడా డ్రైవర్‌గా వున్నాడు. తన యజమాని ఆదేశాల మేరకు అనిల్ గౌడ్, రవిలు ఆదివారం ఉదయం సోమాజిగూడలో గల తిరుమల్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన కార్యాలయం నుంచి 97.30 లక్షల రూపాయలను తీసుకుని, దానిని ఇన్నోవా కారు (నంబర్ ఎపి 28 సిఎ 1189)లో భద్రంగా దాచివుంచారు. అనంతరం ఈ నగదును హనుమకొండలోని తిరుమల్ రెడ్డి కార్యాలయానికి తరలి స్తుండగా పంజాగుట్ట వద్ద ఉదయం పది గంటల సమయంలో ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి నేతృత్వంలోని పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా అనిల్ గౌడ్, రవిలు ప్రయాణిస్తున్న కారు వేగంగా వెళ్లడం గమనించారు. అనంతరం ఈ కారును ఆపి సోదా చేయగా 97.30 లక్షల రూపాయల నగదు వుంది. ఈ నగదుకు సంబంధించి అనిల్ గౌడ్, రవి ఎలాంటి సమాధానం చెప్పలేక పోయారు. పత్రాలు కూడా చూపలేక పోయారు. తాము ఎవరి దగ్గర పనిచేస్తున్నామనే విషయాన్ని చెప్పడంతో పాటు ఈ నగదు ఎక్కడ తీసుకుంది...? ఎక్కడకు తరలిస్తు న్నదీ... వివరించారు. అయితే ఈ నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేక పోవడ ంతో హవాలా నగదుగా పోలీసులు తేల్చి దానిని జప్తు చేశారు. పట్టుబడ్డ నగదును ఐటి శాఖకు అప్పగించి. ఈ కేసు తదుపరి విచారణ కోసం నిందితులను, కారును పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు.

# 11 మంది సీనియర్ సివిల్ జడ్జీల బదలీలు

ఉత్తర్వులు జారీ చేసిన రిజిస్ట్రార్ జనరల్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 11 మంది సీనియర్ సివిల్ జడ్జీలను బదలీ చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వారిలో ఆరుగురు న్యాయాధికారులను హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్న కోర్టులకు బదలీ చేశారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జీగా టి నాగరాణి, ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీగా మహ్మద్ అబ్దుల్ జావీద్, రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ జడ్జిగా డి వరూధిని,రంగారెడ్డి జిల్లా ఫస్ట్ అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా వి మాధవిలత, రంగారెడ్డి జిల్లా 4 వ అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా ఎ నాగరాజు, హనుమకోండ ఒకటవ సీనియర్ సివిల్ జడ్జిగా జె ఉపేందర్, హనుమకొండ సీనియర్ సివిల్ జడ్జిగా ఎం సాయికుమార్, హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా కెవి చంద్రశేఖరరావు, హైదరాబాద్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌గా రాధా జైస్వాల్, మహబూబ్‌నగర్ ప్రిన్సిపల్ జడ్జిగా ఎం సంధ్యారాణి, హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు 4 వ అదనపు జడ్జిగా వి భవాని బదలీ అయ్యారు.

# సుమధుర ప్రాజెక్ట్‌కు రెరా రిజిస్ట్రేషన్ ఉంది

## జారీ చేసిన నోటీసులను వెనక్కి తీసుకున్న టిఎస్ రెరా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** జారీ చేసిన షోకాజ్ నోటీసులపై సుమధర ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందిన తెలంగాణ రాష్ట్ర రెరా తాజాగా నోటీసులు విత్‌డ్రా చేసుకుంది. రెరా రిజిస్ట్రేషన్ లేకుండానే ఈ కంపెనీ ఫ్లాట్స్ అమ్ముతున్నట్లు ఓ వెబ్‌సైట్‌లో యాడ్స్ రావడంతో సుమధర ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు టిఎస్ రెరా షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కంపెనీ ఇచ్చిన వివరణను పరిశీలించి,ఫ్యాక్ట్స్ చెక్ చేశాక జారీ చేసిన నోటీసులను విత్‌డ్రా చేసుకుంటున్నామని టిఎస్ రెరా వెల్లడించింది.

సుమధుర ఇన్‌ఫ్రాకాన్‌కు చెందిన ప్రాజెక్టు సుమధుర గార్డెన్స్ బై ది బ్రూక్‌లో ఫ్లాట్స్ అమ్మకానికి ఉన్నాయని చెబుతూ ఓ వెబ్‌సైట్‌లో యాడ్స్ వచ్చాయి. ఈ యాడ్‌లో రెరా రిజిస్ట్రేషన్ నెంబర్‌ను ఉదహరించలేదు. ఫలితంగా కంపెనీపై ఎందుకు పెనాల్టీ వెయ్యి కూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులు ఇష్యూ చేశాం అని టిఎస్ రెరా పేర్కొంది.

హైదరాబాద్‌లో చేపడుతున్న మా అన్ని ప్రాజెక్టులకు రెరా అప్రూవల్స్ ఉన్నాయి. రెరా పేర్కొన్న అన్ని రూల్స్‌ను ఫాలో అవుతున్నాం. తరచూ అన్ని రిటర్న్‌లను ఫైల్ చేస్తున్నాం. రెరా రిజిస్ట్రేషన్ నెంబర్‌తోనే అన్ని యాడ్స్ ఇస్తున్నాం. రెరా నోటీసులు ఇచ్చిన ప్రాజెక్టుపై కొన్ని థర్డ్ పార్టీ రియల్ ఎస్టేట్ ఏజెన్సీలు వెబ్‌సైట్‌లో అడ్వర్టయిజ్ చేశాయి.

ఈ విషయం తమకు తెలియదు' అని సుమధుర ఇన్‌ఫ్రాకాన్ వివరణ ఇచ్చిందని టిఎస్ రెరా పేర్కొంది.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకం లభించని ఇల్లంటూ లేదు: ఎమ్మెల్సీ కవిత

**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ అంధకారంలో ఉండేదని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వ ర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని ఇల్లు అంటూ లేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గం లోని బ్రాహ్మణ సంఘం భవనంలో మహిళల సమావేశానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మరింత అభివృద్ధి చేసేం దుకు బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవు తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ వారు 55 సంవత్సరాలు పాలించారని,వారి పాలనను ప్రజలందరూ గుర్తుంచుకున్నారని కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం మళ్లీ వెనుక పడతదని అన్నారు.కాంగ్రెస్ హయంలో కేవలం రూ.200 పెన్షన్ అందించేవారని, ఇతరులకు పెన్షన్ ఇవ్వాలంటే పెన్షన్ లభించే అవకాశం ఉండేదని పేర్కొన్నారు.బారాసా ప్రభుత్వం వచ్చాక రూ.2 వేల పెన్షన్ అందించడం జరిగిందని,మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపిస్తే బారాస ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చాక దశలవారిగా రూ.5 వేలు పెన్షన్ అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.కళ్యాణలక్ష్మితో పేదవారు తమ కూతుర్ల వివాహాలను సంతోషంగా జరుపుకున్నారని,కెసిఆర్ కిట్‌తో బాలింతలకు ఎంతో లబ్ది చేకూరిందన్నారు. సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాటా ్లడుతూ ధర్మపురిని సుందరీకరణంగా తీర్చిదిదు ్దకోవడం జరిగిందని, ప్రజలు మరోసారి ఆశీర్వ దించి తనను గెలిపించాలని ధర్మపురి నియోజక ్వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.

# కార్తీక దీపోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

## నేడు తిరుపతిలో, 27న కర్నూలులో, డిసెంబర్ 11న విశాఖలో

**తిరుమల,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పవిత్రమైన కార్తీకమాస సోమవారాలు పుర స్కరించుకుని సామూహిక కార్తీకదీపోత్సవాలు నిర్వహిస్తోంది. ఈ దీపోత్సవాలను ఆయా సోమవారాల్లో విజయవంతంగా చేపట్టేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, చర్యలుపై ఆదివారం టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, విఎస్ఒ బాలి రెడ్డి, ధార్మికప్రాజెక్టు ప్రోగ్రామ్‌ల అధికారి రాజగోపాల్, ఎస్వీసంగీత నృత్యకళాశాల ప్రిన్సిపాల్ ఉమాముద్దుబాల,పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు కలసి తిరుపతిలో టిటిడి పరిపాలన భవనంలో ఏర్పాట్లు పరిశీ లించారు. అవసర మైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక భక్తి కార్యక్ర మాలు ఏర్పాట్లు,దీపాల సరళి, రంగ వల్లుల తీర్చిదిద్దడంపై స్పష్టమైన ఆదేశాలి చ్చారు. దీపోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్ర పంచవ్యాప్తంగా ఉన్నభక్తుల కోసం ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తుందన్నారు. ఆయా రోజు ల్లో సాయంత్రం 5.30గంటలకు స్వస్తితో దీపో త్సవం ప్రారంభమవుతుందని, అనంతరం దీపప్రశస్తి, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాలక్ష్మి పూజ, దీపలక్ష్మి నృత్యరూపకం, చివరగా కుం భహారతితో రాత్రి 8.30 గంటలకు దీపోత్సవం ముగుస్తుందని వివరించారు.

# తెలంగాణలో మొదలైన యాసంగి



**ఇప్పటి వరకూ 2.55 లక్షల ఎకరాల్లో సాగు**

**సాగు లక్ష్యం 80 లక్షల ఎకరాలు**

**18.64 లక్షల టన్నుల ఎరువుల అవసరం**

**యాసంగిలో పెరిగిన మద్దతు ధరలు**

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి సాగు ప్రారంభమైంది. రాష్ట్రం మొత్తం మీద యాసంగి సాగు సాధారణ విస్తీర్ణం 54,93,444 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 4.65 శాతం మేర 2,55,206 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో ప్రధానంగా వేరుశెనగ 1,06,779 ఎకరాల్లోను, శెనగ 61,932 ఎకరాల్లో వేశారు. అయితే గత ఏడాది ఇదే సమయానికి అన్ని పంటలూ కలిపి 3,04,857 ఎకరాల్లో యాసంగి సాగైంది. కాగా ఈ యాసంగి సీజనులో వివిధ సాగు నీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలలో నీటి లభ్యత, విద్యుత్ సరఫరాను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయాలని లక్ష్యంతో వ్యవసాయ శాఖ ప్రణాళికలు వేసింది. గత యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 74 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు పండించారు. దీని కంటే రానున్న యాసంగి సీజనులో అదనంగా మరో 6 లక్షల ఎకరాల్లో మొత్తంగా 80 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన విత్తనాలను అందు బాటులోకి ఉంచే ప్రయత్నం చేస్తోంది. మరోపక్క యాసంగిలో అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల టన్నుల వరకూ అవసరం అవుతాయి. ఇందులో ప్రధానంగా 9.8 లక్షల టన్నుల యూరియా వినియోగిస్తారని కేంద్రానికి సమర్పించిన నివేదికలో స్పష్టం చేయడంతో 9.2 లక్షల టన్నులను కేటాయించింది. ఇక ఈ యాసంగి (రబీ) సీజనుకు సంబంధించి వివిధ పంటలకు కనీస మద్దతు ధరను కేంద్రం పెంచింది. సన్‌ఫ్లవర్, కందులు, శెనగ, ఆవాలు, గోధుమ, బార్లీ పంటలకు కనీస మద్దతు ధర పెంచింది. ఈ సీజనులో గోధుమల కనీస మద్దతు ధరను 150 రూపాయలు పెంచడంతో క్వింటా ధర 2,275 రూపాయలకు చేరింది. అలాగే బార్లీ ధరను 115 రూపాయలకు పెంపుదల చేయడంతో క్వింటాల్ ధర 1,850 రూపాయలకు చేరింది. ఇక శెనగ కనీస మద్దతు ధరను 105 రూపాయలకు పెంచింది. ఈ పెంపుతో క్వింటా శనగ ధర 5,440 రూపాయలకు పెరిగింది. మసూర్ పంట మద్దతు ధర 425 రూపాయలకు పెంపుదల కారణంగా క్వింటాల్ ధర 6,425 రూపాయలకు, ఆవాల మద్దతు ధర 200 రూపాయలు పెంచడం వల్ల క్వింటాల్ ధర 5,650 రూపాయలు, కుసుమ పంట మద్దతు ధర 150 రూపాయలకు పెంచడం వల్ల క్వింటాల్ ధర 5,800 రూపాయలుకు చేరింది.

# మా చెల్లి చాలా డైనమిక్...

# ఫ్యామిలీలో అంత ధైర్యవంతులు లేరు!

**మహిళల కోసం నాలుగు ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు**

**అధికారంలోకి వస్తే మహిళలకు చాలా తక్కువ వడ్డీతో రుణాలు**

**మేమే గెలుస్తామని తెలుసు.. వాళ్లు నటిస్తున్నారు: కెటిఆర్ వ్యాఖ్య**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** తమ తండ్రి కెసిఆర్ ప్రజా జీవితంలో ఉండటం వల్ల చిన్నతనంలో ఆయన ప్రభావం తనపై తక్కువగా ఉండేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తమ తల్లిని చూసి చాలా నేర్చుకున్నామన్నారు. బేగంపేటలోని ఐటీసి కాకతీయలో ఫ్యూచర్ ఫార్వర్డ్ తెలంగాణలో భాగంగా ఉమెన్ ఆస్క్ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా తమ కుటుంబం గురించి కెటిఆర్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన సతీమణి చాలా ఓపికగా ఉంటారని చెప్పారు. తన చెల్లి చాలా డైనమిక్ అని.... కుటుంబంలో ఆమె అంత ధైర్యవంతులు లేరన్నారు.

తన కుమార్తె చిన్న వయసులోనే చాలా బాగా ఆలోచిస్తోందన్నారు. పిల్లలిద్దరినీ సమానంగా చూస్తానని చెప్పారు. కూతురు పుట్టాక తన జీవితం చాలా మారిందని కెటిఆర్ అన్నారు. ప్రతిపక్షాలకు కూడా మేమే గెలుస్తామని తెలుసు... కానీ వాళ్లు నటిస్తున్నారు' అని కెటిఆర్ వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ, మైనారిటీల పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించామని పేర్కొన్నారు. మహిళలకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, అందుకే రాష్ట్రానికి చెందిన విద్యార్థినులు ఐఐటీల్లో సీట్లు సాధిస్తున్నారని చెప్పారు. ఉమ్మడి కుటుంబాల్లో మహిళలది ప్రధాన పాత్ర. ఉమ్మడి కుటుంబంలోనే తన చిన్నతనం గడిచింది. నా జీవితంలో ఎంతో మంది స్ట్రాంగ్ ఉమెన్ లీడర్లను చూశాను. సానియా మీర్జా, సైనా నెహ్వాల్,నిఖత్ జరీన్ వంటి ఎంతో మంది మహిళలు హైదరాబాద్ నుంచి క్రీడల్లో రాణిస్తున్నారు.

శ్రీనిధి వంటి కార్యక్రమాలు మహిళల అభ్యున్నతికి పాటుపడుతున్నాయ'ని తెలిపారు. ఏపీ,తెలంగాణ మహిళలు స్త్రీ నిధి రుణాలు తీసుకుని 99శాతం చెల్లిస్తున్నారని, ఆ రుణాలతో వాళ్ల వ్యాపారాలు ప్రారంభించి విజయం సాధిస్తున్నారన్నారు. మహిళ అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. సంపద సృష్టించాలని మహిళలు వడ్డీలేని రుణాలు అందిస్తున్నా మన్నారు. దీంతో చిన్న తరహా పరిశ్రమలు ప్రారంభించారని, మహిళల కోసం సుల్తాన్‌పూర్, నందిగామ సహా మొత్తం నాలుగు చోట్ల ఇండస్ట్రీయల్ పార్కులు ఏర్పాటు చేశామన్నారు. దేశంలోనే తొలిసారిగా మహిళా ఎంట్రప్రెన్యూర్‌ల కోసం వి-హబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు చాలా తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామని కెటిఆర్ చెప్పారు.

డీప్ ఫేక్ మహిళలకు మాత్రమే కాకుండా రాజకీయ నేతలకు సైతం ప్రమాదమేనని చెప్పారు.

ప్రత్యర్థులు డీప్ ఫేక్ వాడి తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తాను రష్మిక అంత ఫేమస్ కాదని ఈ సందర్భంగా ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో మహిళలకు సరైన సంఖ్యలో టిక్కెట్లు ఇవ్వలేదని, దీనిపై బాధగా ఉందని, ఈ సంఖ్య పెరిగేలా చూస్తామని చెప్పారు.మహిళలు మానసికంగా చాలా బలంగా ఉంటారని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో లేకున్నా కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్, అమ్మఒడి,కెసిఆర్ కిట్ వంటి పథకాలను ప్రత్యేకంగా మహిళల కోసం ప్రారంభించామన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో మహిళలు,గర్భిణులకు ప్రత్యేక సదుపాయలు కల్పిస్తున్నామన్నారు. దీంతో దవాఖానాల్లో డెలివరీల శాతం పెరిగిందని, మైనారిటీల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి చిన్నారిపై రూ. 10వేలకు పైగా ఖర్చు చేస్తున్నామని, హైదరాబాద్‌ను మహిళలు సురక్షితంగా భావిస్తున్నారన్నారు.

గచ్చిబౌలిలోని ఐటీ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులు ఇంటికి ఆలస్యంగా వస్తున్నారని ఈ సందర్భంగా కెటిఆర్‌ను ఓ మహిళ ప్రశ్నించారు. ఉప్పల్‌వైపు ఆ కంపెనీలు వస్తే తమ పిల్లలు త్వరగా ఇంటికి చేరుకుంటారని అభిప్రాయపడ్డారు. దీనిపై స్పందించిన కెటిఆర్... రజనీకాంత్‌కు కూడా గచ్చిబౌలి నచ్చుతోందని సరదాగా వ్యాఖ్యానించారు. ఉప్పల్‌వైపు ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి ఉద్యోగులు త్వరగా ఇంటికి వచ్చేలా చేద్దామని చెప్పారు.

# ఆకలిచావులే.. ఇందిరమ్మ రాజ్యమా!

≫ పరిశీలించిన అనంతరమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. బలవంతంగా తీసుకుపోయి ఆంధ్రాలో కలిపింది ఇదే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. హైదరాబాద్ సిటీ కాలేజీలో 7మంది విద్యార్థులకు కాల్చి చంపి బలవంతంగా ఆంధ్రాలో విలీన చేశారని చెప్పారు. 1969లో తొలి తెలంగాణ ఉద్యమంలో 400 మందిని పిట్టలు కాల్చినట్లు కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. 2000 సంవత్సరంలో జై తెలంగాణ నినాదంతో టిఆర్ఎస్ పుట్టుకొచ్చిందని, 2004లో పొత్తు పెట్టుకుంటేనే తెలంగాణ ఇస్తామని చెప్పి అప్పుడు కూడా తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. 2014వరకు ఎంతో మంది విద్యార్థుల బలిదానాలు, ధర్నాలు, మిలియన్ మార్చ్‌ల అనంతరం తెలంగాణ వచ్చుడో కేసిఆర్ సచ్చుడో అని నినదించి చావు నోట్లో తల పెడితే తెలంగాణ ఏర్పడిందన్నారు. తెలంగాణ ఊరికే ఏర్పాటు కాలేదని చెప్పారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి చావులే అని, ప్రజలను కాల్చి చంపుడు, నక్సలైట్ ఉద్యమాలు జరిగాయని వివరించారు. ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీఆర్ పార్టీ ఎందుకు పెడుతుంటే, రైతులు ప్రజలు సుభిక్షంగా ఉంటే ఎన్టీ రామారావు రెండు రూపాయల కిలోబియ్యం అనే పథకాన్ని ఎందుకు ప్రవేశపెట్టాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో రాసి రంపాన పెట్టి దోపిడీ చేశారని విమర్శించారు.

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఉమ్మడి పాలమూరు జిల్లా మొత్తానికి అన్నంపెట్టే ప్రాజెక్టు అని చెప్పారు. 20లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఉమ్మడి పాలమూరు సస్యశ్యామలం అవుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు ఒక్క రూపాయి అయినా ఇచ్చిండ్రా, బ్యాంకుల లోన్ తీసుకుటే అప్పు కట్టకపోతే ఇండ్ల దర్వాజాలు పీక్కపోయిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆరోపించారు. తెలంగాణ వచ్చాక రైతుబంధు పేరుతో ఎకరాకు 5వేలు అందజేస్తున్నామని అన్ని విడతల వారిగా ఎనిమిది వేలకు పెంచుతామని చెప్పారు. పదేళ్ల తండ్లాడి ఒక అభివృద్ధి బాటలో పయనించేలా చేసిన తెలంగాణను కాంగ్రెస్ పార్టీ వాళ్ల ఎడారిగా మారుస్తారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంలోని మోడీ తెలంగాణలోని రైతుల బోరుబావుల దగ్గర మోటార్లకు మీటర్లు పెట్టమని చెప్పాడని కానీ తాను ససేమిరా ఒప్పుకోలేదని తేల్చి చెప్పారు. రైతుల మోటార్లకు మోటార్లు పెట్టకుంటే ఏడాదికి 5000 కోట్ల చొప్పున ఐదేళ్లకు రూ.25వేల కోట్లు బడ్జెట్‌లో కోత విధించారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని చెబుతున్నారని ధరణి లేకపోతే రైతుల బతుకులు మళ్లీ ఆగమైతాయన్నారు. ఇప్పుడు వచ్చింది ఓట్లు ఎన్నికలు కావని తెలంగాణ బతుకు పోరాటమని ఆలోచించి ఓటేయాలని, ఎవరు మంచి చూసిండ్రో చర్చ జరపాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరిగే ఎన్నికలు తెలంగాణ జీవన్మరణానికి సంబంధించిన ఎన్నికలన్నారు.

# ముగ్గురు ఎపి అధికారులపై ఎసిబి దాడులు

## హైదరాబాద్‌లో సోదాలు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** ఎపిలోని కాకినాడ జిల్లా బెండపూడి ఆర్‌టిఎ చెక్‌పోస్టు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, నంద్యాల జిల్లా గనుల శాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ గండికోట వెంకటేశ్వరరావు, ఎన్టీర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ లలా బాలనాగ ధర్మసింగ్‌లపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి వున్నారనే ఆరోపణలపై ఎపి ఎసిబి అధికారులు శని, ఆదివారాల్లో వారి కార్యాలయాలు, ఇళ్లలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు పది కోట్ల రూపా యల వరకు అక్రమాస్తులు గుర్తించారు. ఈ దాడులు ఎపితో పాటు హైదరాబాద్‌లోని వారి బంధువుల ఇళ్లలోనూ కొనసాగాయి.


# నిన్నటి వరకు కలిసున్న కొడవళ్లు

## కాంగ్రెస్‌తో పొత్తు..

## సిపిఎంకు సిపిఐ దూరం!

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** నిన్నటి వరకు ఆ రెండు కొడవళ్లు ఒకే ఒరలో ఉన్నాయి. కలిసే ఎన్నికల్లో పోటి చేద్దామని రెండు లెఫ్ట్ పార్టీల నేతలు అనుకున్నారు. ఉమ్మడిగా ఎన్నో సభలు, సమావేశాలు నిర్వహించారు. తమ రెండు పార్టీలు కలవటం కాదు...విలీనం జరగాలని తపనపడ్డారు. కానీ, ఎన్నికల పొత్తులు వికటించాయి. సీపీఐ,సీపీఎం ఈ రెండు వామపక్ష పార్టీలు రాజకీయంగా దూరమయ్యాయి. కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు కుదిరింది. సీపీఎంతో కాంగ్రెస్ పొత్తు వికటించింది. దీంతో చెరోదిక్కుగా మారాయి. కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుని ఎర్రజెండా పార్టీ సీపీఐ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తుండగా, మరో ఎర్ర జెండా పార్టీ సీపీఎం ఒంటరిగానే బరిలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా సీపీఐ కొత్తగూడెంలో పోటి చేస్తోంది. ఈ స్థానం నుంచి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె సాంబశివరావు స్వయంగా పోటి చేస్తున్నారు. మిగతా స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతునివ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీపీఎం ఒంటరిగానే 19 నియోజకవర్గాలలో పోటి చేస్తోంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నుంచి బరిలో ఉన్నారు. కొత్తగూడెం నుంచి కూనమనేని సాంబశివరావు పోటీ చేస్తున్నందున ఆ స్థానం మినహా మిగతా సెగ్మెంట్లలో కూడా అభ్యర్థులను ప్రకటించి ఆ పార్టీ ప్రచారంలో దూసుకుపోతోంది. కాంగ్రెస్‌తో తమ రెండు పార్టీలకు పొత్తు కుదురుతుందని అనుకున్నాయి. కానీ, సీపీఎం కోరిన సీట్లు ఇవ్వకపోవడంతో పొత్తు కుదరలేదు.అసలు సమస్య ఆ పార్టీలకు ఇప్పుడొచ్చింది. ఎన్నికల ప్రచారంలో పాలేరు మినహా నియోజకవర్గాలలో సీపీఎంకు వ్యతిరేకంగా సీపీఐ ప్రచారం చేస్తోంది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్‌తో ఒకే వేదికను పంచుకుని మిత్రపక్షమైన సీపీఎం అభ్యర్థులను ఓడించాలని పిలుపునివ్వటం విశేషంగా చెప్పవచ్చు. వామపక్షాలకు కంచుకోటగా ఉన్న ఖమ్మంలో సైతం మిత్ర ధర్మంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సీపీఐ శ్రేణులు ప్రచారంలో ఉన్నాయి. తమ్మినేని పోటి చేస్తున్న పాలేరులో మాత్రం తటస్థంగా ఉంది. సీపీఎం తాను పోటి చేయని స్థానాలలో బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో ఏ పార్టీ బలంగా ఉంటే ఆ పార్టీకి మద్దతు ఇస్తోంది. సీపీఎం పార్టీ పాలేరుతో పాటు ఖమ్మం, సత్తుపల్లి, భద్రాచలం, అశ్వారావుపేట, మధిర,వైరా, మిర్యాలగూడ, నకిరేకల్, భువనగిరి, జనగాం, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్, ఇల్లందు, మునుగోడు, కోదాడ, నల్గొండ, హుజూర్‌నగర్ నియోజనవర్గాలలో పోటి చేస్తున్న విషయం తెలిసిందే.

# గిరిజనేతరులకు పోడు పట్టాలిస్తాం



మంత్రి కెటిఆర్‌కు గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు

**అంబసత్రం భూముల సమస్య పరిష్కరిస్తాం**

**సింగరేణి కార్మికులకు రూ.711 కోట్ల బోనస్ ఇచ్చిన ఘనత కెసిఆర్‌దే**

**కొత్తగూడెం రోడ్‌షోలో మంత్రి కెటిఆర్**

**కొత్తగూడెం, నవంబరు 19, ప్రభాతవార్త:** రాజకీయ చాణక్యుడు వనమా వెంకటేశ్వరరావు ఈ వయస్సులో కూడా నియోజకవర్గం అభివృద్ధితో పాటు నియోజకవర్గ ప్రజల సంక్షేమంపైన ఆయన తపన అని అటువంటి పెద్దాయనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కోరారు. కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ కేటీఆర్ ఆదివారం కొత్తగూడెం రోడ్‌షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్‌బజార్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కొత్తగూడానికి కీలకపాత్ర అని, అందుకే తనకు కొత్తగూడెంపై ఎంతగానో ప్రేమ ఉందని అన్నారు. అదే స్ఫూర్తితో ఉద్యమంలా ఉవ్వెత్తున ఎగిసిపడుతూ ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గురునతపై ఓటేసి వనమాను అసెంబ్లీకి పంపించాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా కొన్ని సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. గిరిజనేతరులకు సైతం ఎన్నికల అవగానే పోడు పట్టాలు ఇస్తామని, అంబసత్రం భూముల సమస్యలను పరిష్కరిసానతమని అన్నారు. అదే విధంగా 1/70 యాక్టు సమస్య పరిష్కారానికి కూడా ఏదో ఒక పరిష్కారాన్ని వెతుకుతామన్నారు. సింగరేణి సంస్థను ప్రధాని నరేంద్రమోడీ మింగేయాలని చూస్తున్నారని, సంస్థను ప్రైవేట్‌పరం చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

సింగరేనిని కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నప్పటికీ పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్‌లకు ఓటేస్తే సింగరేణి నిర్వీర్యం చేస్తారని విషయాన్ని సింగరేణి కార్మికులతో పాటు కార్మిక కుటుంబాలు గుర్తించాలని అన్నారు. సంస్థ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక వ్యక్తి కేసీఆర్ అని కేసీఆర్‌తోనే సంస్థ మనుగడ ఉందని అన్నారు. సింగరేణి కార్మికులకు రూ.711 కోట్లు దసరా, దీపావళి బోనస్‌గా ఇవ్వడంతో పాటు లాభాల్లో 34 శాతం వాటా ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతీ విషయాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించి సంస్థ మనుగడ కోసం కొత్తగూడెంలో కారును గెలిపించాలని కోరారు. మూడోసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండని ప్రతీ మహిళకు నెలకు రూ.3 వేలు అందిస్తామని, రూ.400 ఉన్న గ్యాస్ ధరను మోడీ రూ.1200 పెంచాడని, రూ.800లను కేసీఆర్ భరించి రూ.400కే గ్యాస్ అందిస్తామన్నారు. దేశంలో ఎకనకడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ క్రేన్ ద్వారా టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు కుపటీఆర్‌కు గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుతో పాటు ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జేవీఎస్ చౌదరి పాల్గొన్నారు.

# ఆదిలోనే ఈ కేన్సర్‌ను గుర్తించేలా ..



ఈ పరికరం అభివృద్ధి చేయడం వెనకున్న అసలు కథ తెలుసుకుందాం.. గీతది బెంగళూరు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో పిహెచ్‌డి పూర్తిచేసిన ఆమె. పలు ప్రముఖ ఐటి సంస్థల్లో పాతికేళ్లపాటు పనిచేశారు. ఈ క్రమంలోనే మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తన నైపుణ్యాల్నీ మెరుగుపరచుకుంటూ వచ్చారామె. అంతే కాదు. అల్ట్రాసౌండ్, రేడియేషన్, ఎక్స్‌రే, ఎంఆర్‌ఐ, వంటి పరీక్షలకు సంబంధించిన థర్మల్ చిత్రాల్ని జనరేట్ చేసే పద్ధతుల పైనా తన బృందంతో కలిసి ఆదిలోనే క్యాన్సర్‌ను గుర్తించే ఓ పరికరాన్ని అభివృద్ధి చేయాలన్న ఐడియా తట్టింది. ఇదే 2018లో నిరాయ్ హెల్త్ అనలిటిక్స్ పేరుతో ఓ సంస్థను ప్రారంభించేలా చేసింది. అంటున్నారు గీత. తన సంస్థ కోసం ఉద్యోగాన్నీ వదులుకున్నారామె. ఈ వేదికగానే థర్మల్ ఇమేజింగ్ పద్ధతికి, కృత్రిమ మేధను జోడించి 'థర్మలిటిక్స్' అనే పరికరాన్ని తన నిపుణుల బృందంతో కలిసి అభివృద్ధి చేశారు గీత.

**ఉష్ణోగ్రతను బట్టి ...** చిన్న సైజు కెమెరాను పోలి ఉండే ఈ పరికరంతో పావుగంటలోనే క్యాన్సర్ ఉందో, లేదో పూర్తి కచ్చితత్వంతో నిర్ధరించ వచ్చంటున్నారు గీత. 'థర్మలిటిక్స్ ఒక చిన్న సైజు కెమెరాకు పోలి ఉంటుంది. దీన్ని సులభంగా పట్టుకోవడానికి ఓ హ్యాండిల్‌ను అనుసంధానించాం. క్యాన్సర్ పరీక్ష చేయించుకునే వారికి ఈ పరికరాన్ని మూడడుగుల దూరంలో ఉండాలి. ఇందులోని ఇన్‌ఫ్రారెడ్ కెమెరాలు వక్షోజాల్లో వేర్వేరు భాగాల్లో ఉన్న

రొమ్ము కేన్సర్.. ముందస్తు లక్షణాలు కనిపించకుండా చాప కింద నీరులా విస్తరిస్తోంది మహమ్మారి. మహిళల్లో క్యాన్సర్ సంబంధిత మరణాల్లో రొమ్ము క్యాన్సర్‌దే అగ్రస్థానం అని గణాంకాలు చెబుతున్నాయి. ఇదంతా వ్యాధిని తొలినాళ్లలో గుర్తించకపోవడం వల్లే అంటున్నారు నిపుణులు. సరైన వైద్య సదుపాయాల్లేకపోవడం, అవగాహన లోపం, వ్యాధి నిర్ధారణకయ్యే ఖర్చు, వ్యక్తిగత ప్రైవసీ.. ఇలాంటివే వ్యాధి ముదిరి ప్రాణాల మీదకు తెచ్చేందుకు కారణమవుతున్నాయి. అందుకే కృత్రిమ మేధతో ఈ సమస్యలన్నింటికీ ఒకే ఒక్క పరిష్కారం కనుక్కున్నారు బెంగళూరుకు చెందిన గీతా మంజునాథ్. థర్మోగ్రఫీతో ఆదిలోనే రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించేలా ఓ పరికరాన్ని అభివృద్ధి చేశారామె. కేవలం పావుగంటలోనే కచ్చితత్వంతో కూడిన ఫలితాల్ని అందించే ఈ పరికరంతో.. వేలాది మంది ప్రాణాల్ని కాపాడుతున్నారు గీత. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం' సందర్భంగా ఆమె పనిచేశారామె.

**ఆలోచన మార్చిన ఫోన్ కాల్ ...** అయితే ఇలా తన ఉద్యోగంలో బిజీగా ఉన్న సమయంలోనే.. ఓ రోజు గీతకు అనుకోకుండా ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఆమె ఇద్దరు కజిన్స్‌కి రొమ్ము క్యాన్సర్ నిర్ధరణ అయిందనేది ఆ కాల్ సారాంశం. నా కజిన్స్ ఇద్దరూ 45 ఏళ్లలోపు వారే. తరచూ మమోగ్రామ్ పరీక్ష కూడా చేయించుకుంటుంటారు. అయితే ఈ పరీక్షలో భాగంగా క్యాన్సర్‌ను ఆదిలోనే గుర్తించలేక పోవడం వల్లే అది వారి ప్రాణాల మీదకు తెచ్చింది. యుక్త వయసులో ఉన్న వారిలో ఒక్కోసారి మమోగ్రామ్ పరీక్షలోనూ క్యాన్సర్ కణతులు బయటపడవు. అలా కొన్నాళ్లకు వారిద్దరూ చనిపోవడం నన్ను కలచివేసింది. ఎలాగైనా ఈ సమస్యకు పరిష్కారం చూపాలనుకున్నా. ఇలా ఆలోచిస్తున్నప్పుడే

ఉష్ణోగ్రతను రికార్డ్ చేస్తాయి. ఈ ఉష్ణోగ్రతలోని హెచ్చుతగ్గులను బట్టి ఓ థర్మల్ ఛాయాచిత్రం సిద్ధమవుతుంది. కృత్రిమ మేధతో పని చేసే ఈ పరికరం రొమ్ముల్లో ఉన్న ఉష్ణోగ్రతను బట్టి మూడు పేజీల క్యాన్సర్ స్క్రీనింగ్ రిపోర్ట్‌ను తయారుచేస్తుంది. ఈ ఫొటోల్ని, రిపోర్ట్‌ను డాక్టర్‌కు చూపిస్తే వ్యాధి ఉందో, లేదో సులభంగా నిర్ధరిస్తారు. అవసరమైతే అల్ట్రాసౌండ్ స్కాన్, ఇతర పరీక్షలు చేయించుకోమని సలహా ఇస్తారు. నిజానికి మా పరికరం క్యాన్సర్ లక్షణాలు బయట పడకముందే క్యాన్సర్‌ను నిర్ధరించడంలో సమర్థంగా పనిచేస్తుంది. తద్వారా తొలినాళ్లలోనే రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడం వీలవుతుంది. ఇక ఈ పరికరంతో ఎప్పుడంటే అప్పుడు ఎవరికి వారే స్వయంగా పరీక్ష చేసుకోవచ్చు. ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లచ్చు.' అంటున్నారామె. ❑

# యాంటీ యాక్నె డ్రింక్ తాగారా ?



అరకప్పు ధనియాలు, పదిహేను కరివేప ఆకులు, అరకప్పు గులాబీ రేకులను రెండు గ్లాసుల నీటిలో వేసి బాగా మరిగించాలి. నీళ్ల రంగు మారాక స్టవ్ ఆపేసి వడగట్టాలి. వడగట్టిన నీటిని తాగాలి. వారానికి మూడు గ్లాసులు ఈ నీటిని తాగాలి. దీనిలో ఉండే విటమిన్ ఎ, కొల్లాజన్‌లు హార్మోన్ల అసమతుల్యం వల్ల వచ్చే మొటిమలను తగ్గిస్తాయి.

**గ్రీన్ టీ :** ఇతర అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలతో పాటు, ఈ అధునాతన పానీయం ఎపిగాల్లోకాటెచిన్ గాలెట్‌తో సహా యాంటీ ఆక్సిడెంట్‌లతో నిండి ఉంది. మొటిమల రూపానికి ముందు ఏర్పడే సెబమ్ ఆక్సీకరణను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది.

**పసుపు టీ :** పసుపులో ఉండే కర్కుమిన్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీవైరల్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఫంగల్ లక్షణాలకు విస్తృతంగా ప్రసిద్ధి చెందింది.

వేడినీటిలో ఒక టేబుల్ స్పూన్ పసుపు వేసుకుని తాగండి ఈజీగా మొటిమలు మాయం అవుతాయి. వీటితోపాటు పులియబెట్టిన మజ్జిగ వంటివి తీసుకోవడం వల్ల కూడా ఈ సమస్య నుంచి ఇంకా సులభంగా బయటపడొచ్చు.

**చివరిగా వంటింటి చిట్కా !...**
అలాగే జీడిపప్పును పాలలో నానబెట్టి, తరువాత నెయ్యిలో ఎర్రగా వేయించాలి. ఇవి చల్లారాక పేస్టు చేయాలి. ఈ పేస్టుని కూరలో వేసి పదినిమిషాలు మగ్గనిస్తే గ్రేవీ చిక్కగా వస్తుంది. ❑



# ఆకాశ దీపం

ఆకాశదీపం ఎందుకు వెలిగించాలి? ఆకాశ దీపం ప్రాముఖ్యత ఏమిటి? శివకేశవులకి ఎంతో ప్రియమైనది కార్తీకమాసం. ఈ మాసం ప్రారంభం కాగానే దేవాలయాల్లో ధ్వజ స్తంభానికి 'ఆకాశదీపం' వేళ్లాడదీస్తుంటారు. చిన్ని చిన్న రంధ్రాలు చేయబడిన ఓ గుండ్రని ఇత్తడి పాత్రలో నూనెపోసి ఈ దీపాన్ని వెలిగి స్తారు. ఆకాశదీపం పితృదేవత లకు మార్గాన్ని చూపుతుంది. తాడు సాయం తో ఈ పాత్రను పైకి పంపించి, ధ్వజస్తంభం పై భాగాన వేలాడ దీస్తారు. అయితే దీనిని ఆకాశ దీపం అని పిలవడానికి.. ధ్వజ స్తంభానికి వేలాడదీయడానికి ఓ కారణం వుంది. ఆకాశ మార్గాన ప్రయాణించే పితృదేవతల కోసమని కార్తీకపురాణం చెబుతోంది. కార్తీక శుద్ధ పాడ్యమి నుంచి పితృదేవతలంతా ఆకాశమార్గాన తమ తమ లోకాలకు ప్రయాణం చేస్తుంటారు. ఈ సమయంలో వారికి దారి సరిగ్గా కనిపించడం కోసం ఆలయాలలో ఆకాశదీపాన్ని వెలిగిస్తుంటారు. ఆకాశ దీనం శివకేశవుల తేజస్సు జగత్తుకు అందిస్తుంది. ఆకాశదీపం మరో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే శివకేశవుల శక్తితో ఈ దీపం ధ్వజస్తంభం పైనుండి జగత్తుకు అంతా వెలుతురు ఇస్తుంది. ఇవ్వాలిఅని వెలిగిస్తారు. దీపాన్ని వెలిగిస్తూ 'దామోదరమా వాహయామి' అని త్రయంబకమానా హయామి' అని శివకేశవు లను ఆహ్వానిస్తూ వెలిగిస్తారు. ఒక్కో చోట రెండు దీపాలు శివకేశవుల పేరుతో వెలిగిస్తారు. లేదా ఒక దీపం పెట్టి శివకేశవుల్లో ఎవరో ఒకరిని దీపంలోకి ఆహ్వానిచాలి.

ఇలా శివకేశవుల తెజస్సుతో ఈ దీపం జగత్తుకు వెలుగు నిందిస్తుంది. అంటే సమాజంలో అజ్ఞానపుల్లో ఏవరో ఒకరిని దీపంలోకి ఆహ్వానిచాలి. ఇలా శివకేశవుల తేజస్సుతో ఈ దీపం జగత్తుకు వెలుగునందిస్తుంది. అంటే సమాజంలో అజ్ఞానపు చీకట్లు తొలిగి పోతాయి. కాంతి వలే మనలో ఆధ్యాత్మిక జ్యోతి ప్రజ్వలనం అవుతుంది అని అర్థం.





దీపానికి ఎంతో ప్రాధాన్యత ఉన్న కార్తీక మాసం ప్రారంభం కూడా ఆకాశ దీపంతోనే జరుగుతుంది. ఆకాశ దీపం వెలిగించినా, దీపంలో నూనె పోసినా, ఈ దీపాన్ని దర్శించుకుని నమస్కరించుకున్నా పుణ్యప్రాప్తి కలుగుతుంది. మన లోని అజ్ఞాన అవివే కాలు తొలగిపోతాయి. అంతేకాకుండా పితృదేవతలు కూడా సంతుష్టులవుతారు. దేవాలయాల్లోనే కాకుండా ప్రతి ఇంట్లో కూడా ఆకాశదీపం వెలిగించ వచ్చు. దీపానికి పూజచేసి దీప, దూప నైవేద్యాలు సమర్పించి శివకేశవులను సమర్పిస్తూ సమస్కరిస్తూ ఆకాశదీపం వెలిగించి ఎత్తుగా ఒక కర్రకట్టి దానికి వేలాడదీయవచ్చు.

**దీపం జ్యోతి పరబ్రహ్మ దీపం**
**సర్వతమెపహమ్!**
**దీపిన సాధ్యతే సర్వమ్ దీప లక్ష్మీ**
**నమోస్తుతే !!**

# దుస్తులు ఎక్కువ మన్నికగా..



**ఎంతో ఇష్టపడి కొనుక్కున్న చీర.. త్వరగా ముడతలు పడినా, కోరి డిజైన్ చేయించుకున్న లాంగ్ తౌన్ కాస్తా త్వరగా పాడైపోయినా..** మనసు చివుక్కుమంటుంది కదూ! మరి దుస్తులు ఎక్కువ కాలం మన్నికగా ఉండాలంటే శుభ్రపరిచే, భద్రపరిచే విషయాల్లోకాస్త జాగ్రత్తగా ఉండాలి. అదెలాగంటే..

**కొత్తవీ, పాతవీ..** అన్ని దుస్తుల్నీ ఒకేసారి నానబెట్టేస్తున్నారా? అల అస్సలు చేయొద్దు. రంగుల్ని బట్టీ, దుస్తుల తీరును బట్టి వేరుచేసి ఉతకాలి. ముఖ్యంగా కొత్తవాటిని అన్నింటితో ఎట్టి పరిస్థితుల్లోనూ కలపకూడదు. ఈ సూత్రం వాషింగ్ మెషిన్‌లో ఉతికేవారికీ వర్తిస్తుంది. అప్పుడే ఇతర వస్త్రాలరంగులు వీటికి పట్టకుండా ఉంటాయి. మెరుపుని కోల్పోవు.
**దుస్తులు ఏవైనా సరే!** మొదటిసారి వాటిని నీళ్లల్లో నానబెట్టిఉతికేయకండి. ఓసారి డ్రై వాష్ చేయిస్తే త్వరగా పాడవకుండా ఉంటాయి. తర్వాత నాలుగైదు ఉతుకుల వరకూ చన్నీటిలో గుప్పెడు రాళ్ల ఉప్పుని కలిపి శుభ్రం చేయండి. ఎక్కువ రోజులు కొత్త వాటిలానే కనిపిస్తాయి. జిప్‌లు, హుక్స్ వంటివి పెట్టి దుస్తుల్ని ఉతకాలి. లేదంటే అవి మిగిలిన వాటికి చిక్కుకుని పాడయ్యే ప్రమాదం ఉంది. ❑

# బుర్జ్ ఖలీఫా వద్ద 'యానిమల్' గర్జన



రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం ప్రపంచంలోనే అత్యం త ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫా వద్ద అద్భుతం సృష్టించింది. దుబాయ్‌లోని ఐకానిక్ బుర్జ్ ఖలీఫా వద్ద జరిగిన లార్జ్‌దెన్ లైఫ్ గ్రాండ్‌ఈవెంట్‌లో బుర్జ్ ఖలీఫాపై యానిమల్ స్పెషల్ కట్‌ను ప్రదర్శించారు.. రణబీర్ కపూర్, బాబీ డియోల్‌తో పాటు నిర్మాత భూషణ కుమార్ వేదికపై సందడి చేశారు. ఈ అద్భుతాన్ని చూడటానికి పెద్దఎత్తున అభిమానులు తరలివ చ్చారు.. సహనిర్మాతలు శివ చనన, ప్రణయ్‌రెడ్డి వంగా కూడ ఈగ్రాండ్ ఈవెంట్‌లో పాల్గొన్నా రు. ఇటీవలే ఈచిత్రం మాన్‌హాటన్ ఐకానిక్ టైమ్స్ స్క్వేర్‌లో సందడి చేసింది.. అక్కడి డిజిటల్ బిల్‌బోర్డ్‌లపై ప్రదర్శించిన టీజర్ అందరినీ ఆకట్టుకోవ టంతో యానిమల్ గ్లోబల్ దృష్టిని ఆకర్షించింది. తాజాగా బుర్జ్ ఖలీఫా ఈవెంట్ యానిమల్ గ్రాండియంకు ప్రతీకగా నిలుస్తూ లార్జన్ దేన్ లైఫ్ నెరేటివ్‌కు సరైన కాన్వాస్‌ను అందించి సినిమా కోసం మరింత ఎక్సయిటింగ్‌గా ఎదురు చూసేలా చేసింది. యానిమల్‌లో రణబీర్‌కపూర్, బాబీ డియోల్, రష్మిక మందన్న, అనిల్‌కపూర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. భూషణ్ కుమార్ టి.సిరీస్, మురాద్ ఖేతాని సినీ1 స్టూడియోస్, ప్రణయ్‌రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్, యానిమల్ చిత్రాన్ని నిర్మించాయి.. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహిం చారు.. ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ రైడ్‌ని అందించే ఈ క్రైమ్ డ్రామా డిసెంబర్ 1న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'సైరన్' టీజర్ రిలీజ్

'జయం' రవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం సైరన్.. హెమ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సుజాత విజయ్ కుమార్ ఈచిత్రాన్ని రూపొందిందిస్తున్నారు. అంటోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం ఈసినిమా టీజర్‌ను టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ దిల్‌రాజువిడుదల చేవారు. కోలీవుడ్‌లో వరుస విజయాలతో సెన్సేషన్‌క్రియేట్ చేస్తున్న జయం రవి మరోసారి సైరన్ వంటి డిఫరెంట్ చిత్రంతో రాబోతున్నారు. ఆయన ఇందులో సరికొత్తగా తొలిసారి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లోకన్పించనున్నారు. సినిమాపై అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలు పెరుగు తున్నాయి.. సైరన్‌తో వెళ్లే అంబులెన్స, జయం రవి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో ఖైదీగా కన్పించటం క్యూరియాసిటీని పెంచాయి.. పెరోల్‌పై జయం రవి జైలు నుంచి బయటకు వచ్చే సీన్ ద్వారా హీరో క్యారెక్టర్‌ను రివీల్ చేశారు మేకర్స్.. ప్రధానంగా రెండు పాత్రల మధ్య నడిచే కథనుచూపించారు. ఖైదీ పాత్రలో జయం రవి నటిస్తున్నారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ పాత్రలోకీర్తి సురేష్ నటిస్తున్నారు. సినిమాలోడ్రామా, ట్విస్టులు చూస్తుంటే అంచనాలు మరింత పెరుగుతున్నాయి.. ప్రముఖరైటర్ భాగ్యరాజ్ సైరన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కాంబినేషన్‌లో ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రూపొందిస్తు న్నారు. జయం రవి తన కెరీర్‌లో ఇప్పటి వరకు చేయని విధంగా రెండు డిఫరెంట్ షేడ్స్‌తో మెప్పించబో తున్నారు. అలాగే జయం రవి సరసన కీర్తిసురేష్ తొలిసారిగా నటించారు. యోగిబాబు తనదైన కామెడీ పంచులతో నవ్వించటానికి సిద్ధమవుతున్నారు.. విలక్షణ నటుడు, దర్శకుడు సముద్రఖని ఇందులో కీలకపాత్రలో నటిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ముగింపుదశకు చేరుకున్నాయి.. త్వరలోనే సినిమా ట్రైలర్, ఆడియో, మూవీ రిలీజన డేట్‌కు సంబంధించిన వివరాలను మేకర్స్ తెలియ జేయనున్నారు.











# 'పర్‌ఫ్యూమ్'కు పెద్ద విజయం అందించాలి: చంద్రబోస్

స్మెల్ బేస్డ్ థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో ఇంత వరకు ఏ సినిమా రాలేదు. అలాంటి ఓ కొత్త కాన్సెప్ట్‌తో పర్‌ఫ్యూమ్ అనే చిత్రం రాబోతోంది.. శ్రీమాన్ మూవీస్ ప్రెజెంట్స్, మిత్ర మూవీ మేకర్స్, ఫరెవర్ ఫ్రెండ్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో చేనాగ్, ప్రాచీ థాకర్ జంటగా నటించారు. జెడి స్వామి దర్శకత్వంలో తెరకెక్కగా, జె.సుధాకర్ , శివ.బి, రాజీవ్‌కుమార్ బి. లావురి శ్రీనివాస్, రాజేంద్ర



కనుకుంట్ల, శ్రీధర్ అక్కినేని (అమెరికా) సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజయ్ సంగీతం అందిస్తునాననరు. ఈచిత్రాన్ని నవంబర్ 24న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా సినిమ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు.. ఈ క్రమంలో ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌ను యూనిట్ ఘనంగా సత్కరించింది.. అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఎస్.విష్ణుమూర్తి, ఐఆర్‌ఎస్ మురళీ మోహన్, గ్రీన్ హార్స్ కంపెనీ అధినేత ప్రవీణ్‌రెడ్డి, ఆచార్య భట్టు రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. చంద్రబోస్ మాట్లాడుతూ, జెడీ ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించారని, నేను రాసిన పాటకు ఎంతో చక్కటి బాణీలను అజయ్ అందించారని అన్నారు..

**రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోటబొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మిశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు. గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడినిర్మించారు. నవంబర్ 24న ఈచిత్రం విడుదల అవుతున్న సందర్భంగా రాహుల్ విజయ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## జిఏ2 పిక్చర్స్ గొప్పతనం అలాంటిది..

మంచి కథ కోసం చూస్తున్న సమయంలో గీతా ఆర్ట్స్ నుంచి కాల్ రావటంతో ఆశ్చర్య పోయాను. గీతా ఆర్ట్స్ ఆఫీసుకు వెళ్లేవరకు కూడ నమ్మకం కలగలేదు. నాలాంటి అప్ కమింగ్ యాక్టర్‌కి అవకాశం రావటం అదృష్టంగా భావిస్తా.. నయట్టు చిత్రంలో మంచి పాయింట్ మాత్రమే తీసుకని మిగతాదంతా తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా మార్పులు చేశారు. శ్రీకాకుళంలో ఉన్న కోట బొమ్మాళి అనే ఊరిలో ఉన్న పోలీసు స్టేషన్‌లో ఏం జరిగిందనేది మెయిన్‌కాన్సెప్ట్.. కానిస్టేబుల్ రవి పాత్రలో నటిం చాను.. ఎస్ఐ రామకృష్ణగా శ్రీకాంత్ గారు కన్పిస్తారు.. దేశం లో ఉన్న రాజకీయ పరిస్థితులను ఇందులో చూడొచ్చు.. బయట జరుగుతుంది మాత్రమే చూపిం చాము.. తేజ మార్ని క్లారిటీ ఉన్న దర్శ కుడు. ప్రతి ఒక్కరి నుంచి దిబెస్ట్ రాబట్టుకున్నారు.. స్క్రీన్‌ప్లే రేసీగా, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఉం టుంది. చివరి అర గంట చాలా ఎమోషనల్‌గా కూడ ఉంటుంది.. శ్రీకాంత్ గారు అమేజింగ్ హ్యూమన్ బీయింగ్..ప్రతిఒక్కరితోనూ కలిసి పోతారు.. మళ్లీమళ్లీ ఆయన తో కలిసి పనిచే యాల ని అన్పిస్తుంది.. వరలక్ష్మీశరత్‌కుమార్ గారు సెట్‌లో చాలా చిల్‌గా ఉంటారు. ఆమెచలా పెర్ఫా ర్మర్..లింగిడి. లింగిడి పాటకు ఇంత హ్యూజ్ రెస్పాన్స్ వస్తుందని ఊహించ లేదు. ఈ పాటవల్లే సినిమాకు మరింత బజ్ వచ్చింది. యూనిక్ పాయింట్‌తో బ్యూటిఫుల్ ఎమోషన్స్‌తో రాబోతున్న కోట బొమ్మాళి పిఎస్ చిత్రం ప్రతిఒక్కరికీ నచ్చు తుంది.. ఇక గీతా ఆర్ట్స్‌లో నాన్నగారు అసిస్టెంట్ ఫైటర్ గా, ఫైట్‌మాస్టర్‌గా వర్క్‌చేశారు . అదే సంస్థలో నేను హీరోగా చేయటం ఆయన హ్యాపీగా ఫీల య్యా రు.. నాకు కూడ ఇది గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ లాం టిది. షూటింగ్ మొదలైన వారం రోజులకే నా కాలు ఫ్రాక్చర్ అవటంతో ఈ ప్రాజెక్టు నుంచి నన్ను తప్పిస్తారనుకున్నా..కానీ బన్నీవాస్ గారు విద్యాగారు అలా చేయలేదు.. నేను తిరిగి కోలుకునే వరకు నాలుగు నెలలు వెయిట్ చేయటం వాళ్లగొప్పతనం .ఇలాంటి సంస్థలో సినిమా చేయటం చాలా హెల్తీగా ఉంటుంది.. ఈసినిమా నా కెరీర్‌కు చాలా ప్లస్ అవుతుందని అనుకుంటున్నా... లీడ్‌గానే కాకుండా మంచి పాత్ర దొరికితే ఎలాంటి క్యారెక్టర్ చేయటానికి అయినా సిద్ధంగా ఉన్నా..



# ట్రైలర్‌తోనే 'సౌండ్ పార్టీ' రీసౌండ్

ఇటీవల కాలంలో ట్రైలర్, సాంగ్స్ సినిమా సక్సెస్‌ను ముందే చెప్పేస్తున్నాయి. అలాంటి హిట్ సాంగ్స్‌తో ఇప్పటికే టాలీవుడ్‌లో మంచి బజ్ క్రియేట్ చేసి సౌండ్ పార్టీ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రెండున్న నిముషాల నిడివిగల ఈ ట్రైలర్ మొదటి నుంచి ఎండింగ్ వరకు అదిరిపోయే పంచ్ డైలాగులతో ఆకట్టుకుం టోంది.. ముఖ్యంగా హీరో వీజీ సన్నీ, శివన్నారాయణకు మధ్య వచ్చే డైలాగులు క్రేజీగా ఉంటూ యూత్ ను ఎట్రాక్ట్ చేస్తున్నాయి. అందుకు మచునతునకే ప్రస్తుతం యూత్ అంతా జియో.. ఓయో మీదే నడుస్తోంది.. అంటూ శివన్నారాయణ చెప్పిన డైలాగ్ వీరితో పాటు ఇందులో సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృథ్వీ, ఇంకా టాలీవుడ్ కమెడియన్లు కన్పించారు.. మోహిత్ రెహ మానికి మ్యూజిక్ అందించారు. ఫుల్ మూన్‌మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతోంది.. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. .జయశంకర్ సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి సంజయ్‌శేరి దర్శకుడు.. ఈనెల24న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..






**సత్తుపల్లి - ప్రభాతవార్త:**

# సత్తుపల్లి నియోజకవర్గంలో త్రిముఖపోటీ

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే సత్తుపల్లి నియోజకవర్గానికి ఓ చరిత్ర ఉంది. ఈ నియోజకవర్గం ఏర్పడిన దగ్గరి నుండి ఇప్పటి వరకు 16 సార్లు ఎన్నిక జరగగా, ఈ నెల 30న ఈ నియోజకవర్గానికి 17వ సారి ఎన్నిక జరగనుంది. ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే రాష్ట్రంలో అదే పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండేదనేది ఆనవాయితీగా వస్తుండేంది. రాష్ట్ర, దేశ స్థాయిలో పేరు ప్రతిష్టలు పొందిన మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు, తుమ్మల నాగేశ్వరరావు, జలగం ప్రసాద్‌రావులు ఈ నియోజకవర్గానికి చెందిన వారే. అలాగే ఇదే నియోజకవర్గానికి చెందిన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ఎందరో వ్యక్తులకు రాజకీయ భిక్ష పెట్టిన ఈ నియోజకవర్గానికి ప్రత్యేక పేరు ప్రతిష్టలున్నాయి. రాష్ట్ర, దేశ స్థాయిలో చరిత్ర కలిగిన ఈ నియోజకవర్గానికి ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలకు చెందిన మరియు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 23 మంది రంగంలో ఉన్నారు. ఎంత మంది పోటీలో ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన ముగ్గురు వ్యక్తుల మధ్య పోటీ కొనసాగుతుందని రాజకీయ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుండి తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కారు గుర్తుపై



బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర | కాంగ్రెస్ అభ్యర్థి డా. రాఘమయి | బీజేపీ అభ్యర్థి నంబూరి

పోటీ చేస్తుండగా, సీపిఐ, తెలుగుదేశం వైఎస్ఆర్‌టిపి పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. రాఘమయి దయానంద్ హస్తం గుర్తుపై పోటీ చేస్తున్నారు. జన సేన బలపరిచిన బీజేపీ పార్టీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. రంగంలో ఉన్న ఈ అభ్యర్థుల వెనుక ఆర్థిక, అంగలం గల రాజకీయ ఉద్దండులు ఉండటంతో గెలుపు ఓటమిలపై విశ్లేషకులు సైతం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెట్రో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి నియోకవర్గ ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరిస్తూ సండ్ర గెలుపు కోసం తీవంగా కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో సిఎం కేసీఆర్ సహాయ, సహకారాలతో కోట్లాది రూపాయలతో సండ్ర అభివృద్ధి పనులు చేశారని, ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే తిరిగి సండ్రను గెలిపించి మరింత అభివృద్ధి చేసుకోవాలని ఎంపి పార్థసారథిరెడ్డి పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్నారు.

అలాగే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా. రాఘమయి దయానంద్ అత్త, మామలు ఆరోగ్యం, కృష్ణమూర్తిల దగ్గరి నుండి ఈ ప్రాంతంలో వైద్య రంగంతో పాటు రాజకీయంగా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు అని, అలాగే కాంగ్రెస్ అభ్యర్థి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్తూ రాఘమయి ప్రచారం చేస్తున్నారు.

ఈ మె గెలుపు కోసం మాజీ మంత్రి, మాజీ ఎంపీలు, కాంగ్రెస్ నేతలు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సైతం గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అలాగే బీజేపీ, జనసేన అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాష్ట్రంలో అధికార పార్టీ అవలంభిసున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీని గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

# అభ్యర్థులకు గుదిబండగా పార్టీ నేతల తీరు

## ప్రచారంలో సహకరించేందుకు భారీగా వసూళ్లు!

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి - ప్రభాతవార్త**

ఎన్నికల రంగంలో తలపడుతున్న అభ్యర్థులకు ప్రత్యర్థుల కంటే స్వంత పార్టీ నాయకులతోనే తల నొప్పిగా మారిందనే విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. గత నెల రోజులుగా ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు తమకు టికేట్ కావాలంటు పదేపదేగా ప్రయత్నాలు చేయగా, కొంతమందికి మాత్రమే టికేట్లు రాగా కొంత మంది టికేటు రాక నిరాశతో ఉన్నారు. అయితే ఈ పరిస్థితులు టికేట్ వచ్చిన వారికి కొత్త తల నొప్పులు తెస్తున్నాయి. టికేట్ రాక అలక పూనిన వారిని సముదాయించడంలోనే తమకు అధిక సమయం అవుతుందని తలలు పట్టుకుంటున్నారు. ఇక కింది స్థాయిలోని నాయకులు ప్రచారంలో పాల్గోనడానికి కొంత మంది తరుచుగా వెనుకంజ వేస్తున్నారు. జిల్లాలో ముఖ్యంగా ప్రధానమైన మూడు పార్టీలకు కూడా ఈ సమస్యలు ఎదురవుతున్నాయి. బిఆర్ఎస్, కాంగ్రేస్, బిజెపి పార్టీలకు జిల్లాలోని పలు నియోజకవర్గాలో అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాలు, పదవులు రాక మరికొందరు ఇలా ఒకరేమి పదుల సంఖ్యలో అలకపూనుతున్నారు. దీంతో ప్రతి రోజు ఈ మూడు పార్టీల అభ్యర్థులు జిల్లాల్లో ఎక్కడో ఒక దగ్గర అలక పూనిన నాయకులను, కార్యకర్తల ఇళ్లకు వెళ్లడం బుజ్జగించడం నాయానో భయనో ముట్టజెప్పడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శలు వస్తున్నాయి. గతంలో ఎన్నడ లేనంతగా పార్టీ అభ్యర్థులకు తమ స్వంత పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతి నిధులు నానా ఇబ్బందులు పెడుతున్న సంఘటనలు జిల్లాలోని పలు నియోజకవర్గాలో చోటు చేసుకుంటున్నాయి. పైగా ఈ కీలక సమయంలో పార్టీ అభ్యర్థులకు ఇలాంటి సంఘటనలతో మరింత ఇబ్బందికి గురవుతున్నారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. ఎందుకు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని పరిశీలిస్తే ఆసక్తికర విషయాలు వ్యక్తమవుతున్నాయి. రెండు జాతీయ పార్టీలు కాంగ్రేస్, బిజెపి పార్టీలు కూడా ఈ సారి పార్టీ అభ్యర్థులను అన్ని నియోజకవర్గాల్లో బలమైన వారిని రంగంలోకి దింపారు. ఈ అభ్యర్థుల విజయం కోసం వ్యూహా ప్రతివ్యూహాలతోముందుకు సాగుతున్నారు. ఈ రెండు పార్టీలకు భిన్నంగా మరింత బలంగా బిఆర్ఎస్ పార్టీ కూడా గతంలో అధికారంలో ఉన్న ఎమ్యేల్యేలనే బిఆర్ఎస్ అభ్యర్థులుగా రంగంలో తిరిగి నిలుపడం జరిగింది. ఈ మూడు పార్టీలు కూడా ఈ సారి పోటా పోటిగా ప్రచారంతో పాటు, బహిరంగ సభలు ర్యాలీలు ఉరేగింపులు సభలు సమావేశాలతో పట్టణాలు గ్రామల్లో మున్సిపాల్టీల్లో నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ మూడు పార్టీల అభ్యర్థులు ప్రచారం కోసం జన సమీకరణ చేయడానికి కూడా పార్టీలో సీనియర్ నాయకులు, అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులకు కొన్ని బాధ్యతలు అప్పగిస్తున్నారు. జనసమీకరణ, బైక్‌ర్యాలీలు, బోజనాలు, ఉరేగింపులు, వాహానాలు ఏర్పాటు కోసం ఆయ్యే ఖర్చులకోసం పార్టీ అభ్యర్థులు కొంతమంది కీలక వ్యక్తులకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. బాధ్యతలు తీసుకున్న ఆయా పార్టీల నాయకులు ఎంతో బాధ్యతగా డబ్బులు ఖర్చు చేయవల్సింది పోయి కొంతమంది అందిన కాడికి వెనుకేసుకోవడానికి శ్రీకారం చుటినట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఇటువంటి నాయకులపై స్వంత పార్టీ నాయకులే ప్రత్యక్షంగా పరోక్షంగా విమర్శలకు దిగుతున్నారు. ఈ విషయంపై పార్టీ అభ్యర్థుల ముందే ఎన్నికల ప్రచారం డబ్బులపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకోవడం సోషల్ మీడియాలో ట్రోల్ కావడం వంటివి జరుగుతున్నాయి. కొన్ని పార్టీల్లో ఈ సంఘటనలను ఆయా పార్టీ అభ్యర్థులు గొప్యంగా ఉంచినప్పటికి స్థానికంగా పార్టీలో కింది స్థాయిలోని నాయకులే ప్రచారం చేసుకుంటున్నారు. తుక్కుగూడలో ఒక జాతీయ పార్టీకి చెందిన అభ్యర్థి విషయంలో కూడా ఇదే తతంగము జరిగినట్లు ప్రచారం జరుగుతుంది. పార్టీ అభ్యర్థి ఇచ్చిన ఎన్నికల ప్రచార ఖర్చులను కొంతమంది సీనియర్ నాయకులు తమకు ఏమాత్రం చెప్పకుండ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనితో పార్టీలోని కింది స్థాయి నాయకులు కొన్ని రోజులు పాటు ప్రచారానికి వెళ్ళడం లేదని తెలియడంతో పార్టీ అధిష్టానం హుటాహుటిన రంగంలోకి దిగి పార్టీ సీనియర్లతో సమావేశమై దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారు. ఇక మహేశ్వరం మండలంలో కూడా ఒక జాతీయ పార్టీకి చెందిన అభ్యర్థి ఇస్తున్న ఎన్నికల ఖర్చు వ్యయాన్ని ఇష్టానుసారంగా ఖర్చుచేయడంతో పార్టీలోని సీనియర్లు అభ్యర్థి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినట్లు ప్రచారం, ఇక బైక్ ర్యాలీలు ఉరేగింపులు సభలు సమావేశాలకోసం పార్టీ నాయకులు జనసమీకరణ పేరుతో 500 మందికి 1000 మంది అంటు కూడా డబ్బులు నోక్కుతున్న నాయకులు మహేశ్వరం మండలంలోఅధిక మవుతున్నారని పార్టీ నాయకులే బహిరంగ విమర్శలు చేసుకుంటున్నారు. ప్రతి రోజు ఆయా బూతుల వారిగా ప్రచారం చేస్తున్న నాయకులకు కార్యకర్తలకు బోజనాలు రవాణ ఖర్చులు కూడా ఇవ్వడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గతంలో జరిగిన సభలు సమావేశాలకు వచ్చిన మహిళలకు అనేక మందికి రవాణ ఖర్చులు ఇవ్వలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటనలపై ఆ పార్టీ అభ్యర్థికి తెల్సిన ఇంతవరకు మహేశ్వరం మండలంలో దిద్దుబాటు చర్యలు చేపట్టక పోవడంతో సీనియర్ పార్టీ నాయకులు గుర్రు మీద ఉన్నారు. ఇప్పటికే కాంగ్రేస్ పార్టీని వీడిన అనేక మంది సీనియర్లు కింది స్థాయి నాయకులు బిజెపి బిఆర్ఎస్ పార్టీలోకి వెళుతున్నా మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు మాత్రం ఎలాంటి దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టలేదనే అభిప్రాయం వ్యక్త మవుతుంది. జిల్లా పరిధిలోని రాజేంద్రనగర్, షాద్‌నగర్, ఇబ్రాహింపట్నం, చేవేళ్ల , ఎల్‌బినగర్, కల్వకూర్తి వంటి నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు ఆయా పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులపట్ల కార్యకర్తల పట్ల పార్టీల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలనే అభిప్రాయం అన్ని పార్టీలో వ్యక్తమవుతుంది.



## రౌడీషీటర్లపై పోలీసుల నజర్

**హైదరాబాద్ - ప్రభాతవార్త**




ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండటంతో పోలీసులు తమ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లపై దృష్టి సారించారు. రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్‌లో పది నుంచి 50 మంది వరకు రౌడీషీటర్లు ఉంటారు. వీరిలో కమ్యూనల్, పొలిటికల్ రౌడీషీటర్లు ఉంటారు. పండుగల సమయంలో కేవలం కమ్యూనల్ రౌడీషీటర్లను అదుపులో పెట్టుకుంటే సరిపోతుంది. అయితే ఎన్నికల సమయం కావడంతో అన్ని వర్గాలకు చెందిన రౌడీషీటర్లు ఘర్షణలకు కారణంగా నిలుస్తుంటారు. దీనివల్ల శాంతిభద్రతల సమస్యలతో పాటు ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలుగుతుంది. దీనితో అన్ని పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌వోల ఇప్పటికే ఒక విడత సమావేశాలను నిర్వహించి రౌడీ షీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసులతో సహకరించాలని కోరారు. ఎక్కడైనా ఘర్షణలు జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులకు ఈ వారం రోజులు అందుబాటులో ఉండాలని, పోలీసు స్టేషన్‌కు తరచుగా వచ్చి హాజరు వేయించుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఒకవేళ తమ స్టేషన్ పరిధిని దాటి వేరే ప్రాంతాలకు వెళ్లవలసి వస్తే ఆ వివరాలను ముందుగానే తెలపాలని సూచిస్తున్నారు. వేరే పోలీసు స్టేషన్ల పరిధిలోకి వెళ్లినట్లు అయితే ఆయా స్టేషన్ అధికారులకు సమాచారం అందిస్తున్నారు. కాగా పోలింగ్‌కు ముందు రోజున కొందరు రౌడీషీటర్లను బైండోవర్ చేసే అవకాశం ఉంటుంది, పోలింగ్‌కు ముందు రోజు రాత్రి నుంచి స్టేషన్‌లో ఉంటే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయి. రౌడీషీటర్లు కూడా ఎన్నికల సమయంలో వివాదాలకు దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. తము ఎటు వంటి దుందుడుకు వ్యవహారాలకు పాల్పడమని వారు పోలీసులకు హామీ ఇస్తున్నారు. పోలీసులు కూడా వీరితో మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా జరిగితే ఎటువంటి ఇబ్బందులు ఉండవని, అవాంఛనీయ ఘటనలు జరిగితే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# కరీంనగర్ నియోజకవర్గంలో గెలుపు ఎవరిది?

- ఉద్యమాల పురిటి గడ్డపై అంతుచిక్కని ఓటర్ల నాడీ
- ప్రధాన పార్టీల మధ్య గట్టి పోటీ

**కరీంనగర్ బ్యూరో - ప్రభాతవార్త**

ఉద్యమాల పురిటి గడ్డ, చైతన్యవంతమైన ప్రజలు, ఓటర్లు కలిగిన జిల్లా అది. అక్కడ ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రం అంతా ఏం జరుగుతుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. మరి ఆ జిల్లా కేంద్రంలో ఓటర్ల నాడి సర్వేలకు సైతం అంతుచిక్కడం లేదు. అది కరీంనగర్ జిల్లా ..! ఎన్నో పోరాటాలకు పురుడు పోసుకున్న ప్రాంతం. మరి అటువంటి కరీంనగర్ జిల్లా కేంద్రం కరీంనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయం వేడి రాజుకుంది. ఎవరు గెలుస్తారు ..? ఎవరికి కరీంనగర్ నియోజకవర్గం ఓటర్లు పట్టం కట్టబోతున్నారు అనే విషయాలపై వార్త దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం ...



గంగుల కమలాకర్, బీఆర్ఎస్ అభ్యర్థి | పురుమల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థి | బండి సంజయ్, బిజేపీ అభ్యర్థి | అంబటి జోజిరెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జిల్లా కరీంనగర్, ఉద్యమాలకు పురిటి గడ్డగా నిలిచిన కరీంనగర్ నియోజకవర్గంలో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. గతంలో కరీంనగర్ జిల్లాలో ఏ ఎన్నికల జరిగిన నువ్వా నేనా అన్నట్లు కొనసాగింది. కరీంనగర్ నియోజకవర్గం ఓటర్లు ప్రతి ఎన్నికలలో విలక్షణమైన తీర్పునిస్తూ అందరి నాయకులను ఆదరించిన ఓటర్లు గడిచిన మూడుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నేతలను ఆదరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులందరూ ఒకే సామాజిక వర్గానికి (బీసీ) చెందిన వారే కావడం విశేషం. అంతేకాకుండా గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు సైతం బరిలో నిలిచి గట్టి పోటీలో ఉండనున్నట్లు స్పష్టం అవుతుంది. రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరు కరీంనగర్ నియోజకవర్గం. కరీంనగర్ ఎందరో ఉద్దండులైన నేతలకు పుట్టినిల్లు. రాష్ట్ర రాజకీయాల్లో ఏ క్రియాశీల మలుపు చోటు చేసుకున్నా అక్కడ కరీంనగర్ పాత్ర ఉంటుందదనడంలో అతిశయోక్తి లేదు. అలాంటి కరీంనగర్ నియోజకవర్గం ప్రజలు ఒకప్పుడు పూర్తిగా ఒక సామాజికి వైపు నిలబడ్డారు. ఈ నియోజకవర్గం నుండి పలువురు ప్రముఖులు రాష్ట్ర, జిల్లా రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. జువ్వాడి చొక్కరావు, ఎం.సత్యనారాయణరావు, గంగుల కమలాకర్‌లు రాష్ట్ర రాజకీయాలలో తమదైన శైలిలో ముద్ర వేశారు. నియోజకవర్గం ఆవిర్భావం నుండి మొత్తం 15 సార్లు ఎన్నికలు జరగగా 9 సార్లు వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు ఎన్నిక కాగా రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గం వారు తలోక్కసారి విజయం సాధించారు. అయితే 2009 తరువాత నియోజకవర్గాల పునర్విభజన తరువాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కరీంనగర్ రూరల్ మండలం, కరీంనగర్ అర్బన్ మండలంతో పాటు, కొత్తపల్లి మండలాలతో కరీంనగర్ నియోజకవర్గం ఏర్పడింది. ప్రస్తుతం 3లక్షల 34వేల మంది ఓటర్లు ఉండగా మహిళలు 1లక్ష70వేల మంది ఉన్నారు. 2009 మొదటిసారి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన గంగుల కమలాకర్ గెలుపొంది శాసనసభ్యుడిగా అసెంబ్లీలో అడుగు పెట్టాడు. ఆ తరువాత తెలంగాణ ఉద్యమం విస్తృత స్థాయిలో ఉండడంతో టీఆర్ఎస్ పార్టీలో చేరి 2014, 2018లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విజయం సాధించారు. రెండుసార్లు ప్రస్తుత కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌పై గంగుల కమలాకర్ విజయం సాధించారు. 2009 వరకు పూర్తిగా అగ్రకులాల నాయకులను మాత్రమే ఆదరించిన ఓటర్లు ఆ తరువాత బీసీ నాయకుడు అయిన గంగుల కమలాకర్ 3 సార్లు గెలిపించి హ్యాట్రిక్ సాధించేలా తీర్పు ఇచ్చారు. 2023లో బీఆర్ఎస్ పార్టీ తరుపున గంగుల కమలాకర్ నాలుగో సారి బరిలో నిలవగా గతంలో రెండు సార్లు ఓటమి పాలైన బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ఈసారి ఎలాగైనా గెలిచి కరీంనగర్ లో పాగా వేయాలే దిశగా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన పురుమల్ల శ్రీనివాస్‌కు టిక్కెట్ కేటాయించారు. ఈ మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు బీసీలు కావడం అందులో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందడం విశేషం. వీరితో పాటు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అంబటి జోజిరెడ్డి నుండి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం కనిపిస్తుంది.

ఇవే కాకుండా ఇతర గుర్తింపు పొందిన పార్టీలు స్వతంత్ర్య అభ్యర్థులుగా పలువురు పోటీ చేస్తున్నారు. ఈ సారి కరీంనగర్‌లో పోటీ తీవ్రంగా ఉండబోతుంది. అయితే ఓటర్లు ఎవరిని గెలిపిస్తారో చెప్పడం చాలా కష్టంగా మారింది.

కరీంనగర్ నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు, సమస్యలు కూడా అధికంగానే ఉన్నాయి. స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ పట్టణాన్ని అనేక రంగాలలో అభివృద్ధి సాధించిన విషయం విధితమే. హైద్రాబాద్ తరువాత రెండవ అభివృద్ధి చెందిన నగరంగా కరీంనగర్ కొనసాగుతుంది. రహదారులు, సెంట్రల్ లైటింగ్, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించినప్పటికి, రీ డిజైన్ పేరుతో నగరంలోని కూడళ్ళను మళ్ళీ మళ్ళీ నిర్మిస్తుండడంతో ప్రభుత్వ ధనం అధికారంగా దుర్వినియోగం అవుతుందనే వాదనలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి. నగరంలో ప్రధాన సమస్యగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో డంపింగ్ యార్డ్‌తో అక్కడి ప్రజలు నిత్యం చెత్త వాసనలతో ఇబ్బంది పడుతున్నారు. ఎండాకాలం అయితే చెత్త నుండి కాలుష్యం, పొగ రావడంతో స్థానికులు శ్వాసకోస వ్యాధులతో ఇబ్బంది పడుతున్నామని పలువురు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని అక్కడి కాలనీ వాసులు చెప్తున్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో కరీంనగర్‌లో తీగల వంతెన, ఐటీ టవర్, మానేరు రివర్ ఫ్రంట్ పనులు, సింథటిక్ స్పోర్ట్స్ ట్రాక్, పార్కులు, ఫుడ్‌కోర్ట్, నైట్ బజార్ ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరిగి నెల రోజులు గడవక ముందే రోడ్డు పగులు రావడం, నాణ్యత లోపాన్ని ఎత్తి చూపిస్తుంది. నగరంలో ప్రధాన రహదారులు సుందరంగా ఉన్నప్పటికి కాలనీలలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. అభివృద్ధి పేరుతో తవ్విన రోడ్లను వేయడానికి నెలల తరబడి అలాగే ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీటి సమస్య, ట్రాఫిక్ సమస్య కూడా అధికంగానే ఉన్నట్లు చెప్పవచ్చు. కరీంనగర్ నగర పాలక సంస్థలో కలిసిన విలీన గ్రామాలలో అభివృద్ధి కరువైంది. స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్‌లో అభివృద్ధి జరిగినప్పటికి పనులలో నాణ్యత లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత 50 ఏండ్లలో లేని అభివృద్ధి ఈ 9 సంవత్సరాలల్లో జరిగిందని, అభివృద్ధి చూసి ఓటయ్యండని ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ ప్రజల్లోకి వెళ్తున్నారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పేదల ప్రభుత్వం, బీసీ ముఖ్యమంత్రి నినాదంతో ముందుకు సాగుతున్నారు. మరో వైపు కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ మేనిఫెస్టోలో 6 గ్యారెంటీ పథకాలతో ముందుకు సాగుతున్నారు. అదేవిధంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అంబటి జోజిరెడ్డి కొత్త వారికి అవకాశం ఇవ్వండి, కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్తూ, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. వివిధ పార్టీల నేతలు నగరంలో సమస్యలను ఎత్తి చూపుతూ వారి ప్రచారం నిర్వహిస్తున్నారు.

మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకునే యువత ఓట్లు, ముస్లిం ఓటు బ్యాంకుతో పాటు మున్నూరు కాపు సామాజిక వర్గం, పద్మశాలి, ముదిరాజ్ సామాజికవర్గంల ఓట్లు ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి. గతంలో జరిగిన ఎలక్షన్ ఒక ఎత్తు. అయితే ప్రస్తుతం నవంబర్ 30న జరిగే కరీంనగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలపై మరింత ఉత్కంఠ నెలకొంది. కాగా మూడు ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

దీంతో పాటు ఈ సారి పోలింగ్ శాతంను పెంచేందుకు జిల్లా అదికారులు తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ పెరిగిన ఓటింగ్ శాతం ఎవరికి వరం, మరి ఎవరికి శాపంగా మారుతోంది అనే విషయాలపై మరింత స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. కాగా ఆ మూడు ప్రధాన పార్టీల్లో గెలుపు మాత్రం ఎవరిని వర్తిస్తుందో తెలుసుకోవాలంటే ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు అంటే డిసెంబర్ 3 వరకు వేచి చూడాల్సిందే మరి.

## పేరుకే వేదిక ... లోపల దావత్‌లు

**హైదరాబాద్ - ప్రభాతవార్త**

మండల కేంద్రంలో రియల్ ఏస్టేట్ సంస్థ పేరుతో ఒక భారీ సమావేశం ఏర్పాటుచేశారు. భోజనాలు, మద్యం సిద్ధం చేశారు. చూసేందుకు అంతా రియల్‌ఏస్టేట్ సంస్థ వ్యక్తిగత సమావేశం అనుకుంటారు. అయితే అందులో జరిగేది ఫక్త్ రాజకీయ సమావేశం. పార్టీ పేరుతోనో, అభ్యర్థి పేరు మీదనో సమావేశం ఏర్పాటుచేస్తే ఎన్నికల అధికారుల దృష్టి పడుతుందని అభ్యర్థులు తెలివిగా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ ప్రాంతంలోని ఓటర్లను. పార్టీ కార్యకర్తలను, సానుభూతిపరులను ఈ సమావేశాలకు ఆహ్వానించి వారిని మచ్చిక చేసుకుంటున్నారు. ఇలాంటి సమావేశాలు చాలా ప్రాంతాల్లో జరుగుతున్నాయి. అదేవిధంగా కుల సంఘాల సమావేశాలు కూడా ఇదే విధంగా జరుగుతున్నాయి. పేరుకే కుల సంఘ సమావేశం. ఖర్చులన్నీ అభ్యర్థిగాని, పార్టీగాని భరిస్తుంది. ఈ సమావేశానికి అందరినీ ఆహ్వానిస్తారు, అభ్యర్థి కేవలం అతిథిగా వచ్చినట్లు చెబుతారు. అయితే అభ్యర్థి పూర్తి ఖర్చులతో ఈ సమావేశం నిర్వహిస్తారు. వచ్చిన వారికి భోజనం, మద్యం సరఫరా చేసి ఓట్లు తనకే వేయాలని అభ్యర్థిస్తారు. ఇలాంటి సమావేశాలు ఎక్కువగా రాత్రి వేళల్లో ఏర్పాటుచేస్తున్నారు. దాదాపుగా అన్ని పార్టీల అభ్యర్థులు ఇలాంటి సమావేశాలు ఏర్పాటుచేయడంతో రాత్రి కాగానే దావతులకు కొరత లేకుండా ఉంది. రోజుకో పార్టీ దావత్‌లో ఓటర్లు సేద తీరుతున్నారు, ఓట్లు ఎవరికి వేస్తారో తెలియదు కాని ఒకే ఓటరు నాలుగైదు దావత్‌లకు హాజరు అవుతున్నాడు. ఇంటింటి ప్రచారం నిర్వహించడానికి అయ్యే ఖర్చుతో సమానంగా దావత్ ఖర్చులు కూడా తేలడంతో అభ్యర్థులు కూడా ఇలాంటి సమావేశాలకు ఆసక్తి చూపిస్తున్నారు. ఉదయమంతా తిరిగి తిరిగి అలిసిపోయిన అభ్యర్థులు, అతనితో పాటు ఉండే సహాయకులు కూడా ఇదే దావత్‌లో సేద తీరుతున్నారు. అర్ధరాత్రి వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఒకవేళ ఎన్నికల అధికారులు కాని, పోలీసులు కాని వస్తే ఇది తమ కుల సంఘ సమావేశమని, లేకపోతే ఒక సంస్థ ప్రమోషన్ టీమ్ సమావేశమని చెబుతున్నారు. ఎన్నికల అధికారులకు, పోలీసులకు విషయం తెలిసినా చర్య తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం సుమారు వారం రోజుల నుంచి ఇలాంటి దావతులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున జరుగుతున్నాయి.



# వరల్డ్‌కప్ ఆసీస్‌దే

## 6 వికెట్ల తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం
## ఉత్కంఠ పోరులో ఆరోసారి కప్ కైవసం
## తక్కువ స్కోర్లకే ఔటయిన భారత్ స్టార్ బ్యాట్స్‌మన్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** విశ్వకప్ విజేతగా ఆస్ట్రేలియా నిలిచింది. భారత్‌పై 6 వికెట్ల తేడాతో వరల్డ్ కప్ ఫైనల్ సమరంలో 4 వికెట్లు కోల్పోయి 43 ఓవర్లలో భారత్ నిర్దేశిచిన 241 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో ఆసిస్ చేతిలో భారత్ క్రికెట్ జట్టుకు మరోసారి ఘోర పరాభవం తప్పలేదు. ప్రపంచ కప్‌ను సాధించడంలో కోట్లాది మంది భారతీయల ఆశలపై రోహిత్ సేన నీళ్లు చిమ్మింది. వన్డే వరల్డ్ కప్ మెగా టోర్నీ మొత్తం అద్భుతమైన బౌలింగ్, బ్యాటింగ్‌తో ఇరగదీసిన భారత్ జట్టు ఫైనల్‌లో మాత్రం చతికిలపడిపోయింది. బ్యాటింగ్ వైఫల్యానికి తోడు, నాసిరకమైన బౌలింగ్‌తో భారత్ జట్టుకు ఓటమి ఎదురైంది. ఇదే సమయంలో అటు ఔటింగ్‌లో, ఇటు బ్యాటింగ్‌లో రాణించిన ఆస్ట్రేలియా 6వ సారి వరల్డ్ కప్ టైటిల్‌ను దక్కించుకుంది. ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులు, 15 ఫోర్లు, 4 సిక్సర్లు, సెంచరీతో చెలరేగగా, మార్నస్ లబూషేన్ 110 బంతుల్లో 58 పరుగులు, 4 ఫోర్లతో నాటౌట్‌గా రాణించి ఆసిస్‌కు వరల్డ్ కప్ ట్రోఫీని అందించారు. అయితే స్వల్ప లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియాకు వరుసగా షాక్‌లు తాకాయి. రెండో ఓవర్లోనే షమీ 7 పరుగులు చేసిన డేవిడ్ వార్నర్‌ను ఔట్ చేయగా, మిచెల్ మార్ష్‌ను 15 పరుగులకే బుమ్రా ఐదో ఓవర్లో ఔట్ చేశాడు. తన మరుసటి ఓవర్లోనే బుమ్రా 4 పరుగులు చేసిన స్మిత్‌ను కూడా ఔట్ చేశాడు. 47 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన దశలో ట్రావిస్ హెడ్ మరోసారి ఆస్ట్రేలియా జట్టుకు ఆపద్బాంధవుడి పాత్రను పోషించాడు. భారత్ బౌలర్లు కట్టడి చేసినప్పుడు సంయమనంతో ఆడిన హెడ్ ఆ తర్వాత క్రీఉలో కుదురుకున్నాక బ్యాట్‌కు పని చెప్పాడు. లబూషేన్ కూడా అతడికి తోడ్పాటునందించడంతో హెడ్ వీరవిహారం చేశాడు. అర్ధ సెంచరీ తర్వాత మరింత దూకుడు పెంచిన హెడ్ 95 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేవాడు. ఈ విధంగా హెడ్, లబూషేన్‌లు క్రీజులో పాతుకుపోవడంతో భారత్‌కు వికెట్ల రాకే గగనమైంది. ఈ ఇద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 192 పరుగులు జోడించి ఆసిస్‌కు తిరుగులేని విజయాన్ని అందించారు. కాగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ జట్టు తొలి నుండి వైఫల్యం చెందుతూ వచ్చింది. టోర్నీ అసాంతం పరుగుల వరద పారించిన భారత స్టార్ ఆటగాళ్ల ఫైనల్‌లో మాత్రం పేలవంగా ఆడారు. బ్యాంటిగ్, బౌలింగ్‌లోనూ ఏ మాత్రం రాణించ లేకపోయారు. నిర్ణీత 44.5 ఓవర్లలో 241 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా అవలీలగా అధిగమించింది. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం జరిగిన ప్రపంచ కప్ టైటిల్ పోరులో భారత్ తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. అయితే మొదటి నుండి రోహిత్ సేన తడబడుతూ వచ్చింది. దీంతో భారత్ వికెట్లు వరుసగా కూలాయి. ఆసిస్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడమే గాక, మిడిల్ ఓవర్స్‌లో పరుగుల కట్టడి చేసి భారత్‌ను పరుగులు చేయకుండా నిలువరించారు. ఓపెనర్ శుభమన్ గిల్ 7 బంతుల్లో 4 పరుగులకే ఔట్ అయ్యాడు. స్టార్క్ బౌలింగ్‌లో 4.2 ఓవర్లకు ఆడమ్ జంపా చేతికి క్యాచ్ ఇచ్చాడు. దీంతో 30 పరుగుల వద్ద భారత్ తొలి వికెట్‌ను నష్టపోయింది. తర్వాత బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ 4 పరుగులకే ఔట్ అయ్యాడు. కిమిన్స్ బౌలింగ్‌లో షాట్ ఆడటానికి ప్రయత్నించి జోష్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చాడు. మరో ఓపెనర్ రోహిత్ శర్మ 31 బంతుల్లో 47 పరుగులు, 4 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ అయ్యాడు. అయితే కొద్ది సేపు రోహిత్‌తో విరాట్ కోహ్లీ బ్యాట్‌ను ఝుళిపించి 63 బంతులకు 54 పరుగులు చేసి స్కోరు బోర్డును మరింతగా పెంచాడు. ఆ తర్వాత వచ్చిన కేఎల్ రాహుల్ 66 పరుగులు, 4 ఫోర్లతో క్రీజులో నిలకడగా ఆడి భారత్ స్కోరును పరుగెత్తించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రవీంద్ర జడేజా 22 బంతుల్లో 9 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 28 బంతుల్లో 18 పరుగులు, ఒక ఫోరు చేసి పెవిలియన్ చేరాడు. ఇక శ్రేయస్ అయ్యర్ 3 బంతుల్లో 4 పరుగులు, ఒక ఫోర్ చేయగా, మొహమ్మద్ షమీ 10 బంతుల్లో 6 పరుగులు, ఒక ఫోరు, జస్‌ప్రీత్ బుమ్రా 3 బంతుల్లో ఒక పరుగు, కులదీప్ యదవ్ 18 బంతుల్లో 10 పరుగులు, మహ్మద్ సిరాజ్ 8 బంతుల్లో9 పరుగులు, ఒక ఫోర్ చేసి తేలిపోయారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ ఒక దాని వెంబడి మరొకటిగా 3 వికెట్లు తీయగా, జోష్ హాజెల్‌వుడ్ 2 వికెట్లు, పాట్ కమ్మిన్స్ 2 వికెట్లు, గ్లెన్ మాక్స్‌వెల్ ఒక వికెట్, ఆడమ్ జంపా మరోక వికెట్‌ను పడగొట్టాడు.

## భారత్ జట్టుకు కొత్త కెప్టెన్



### టీ-20 మ్యాచ్‌లకు సారథిగా సూర్యకుమార్!
### 23 నుండి విశాఖ వేదికగా తొలి మ్యాచ్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** వరల్డ్‌కప్ మెగా టోర్నీ ముగిసిన తర్వాత భారత్ క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్ రాబోతున్నాడు. భారత్ జట్టుకు సారథిగా సూర్యకుమార్ యాదవ్‌ను నియమించే అవకాశాలు ఉన్నాయి. వరల్డ్ కప్ ఫైనల్‌లో తన ప్రత్యర్థి ఆస్ట్రేలియాను ఢీ కొట్టిన భారత్ మళ్లీ అదే జట్టుతో టీ-20లో తలపడబోతోంది. ఈ నెల 23వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ విశాఖ వేదిక కాగా జరగబోతోంది. టీ-20 సిరీస్‌లో మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు ప్రారభం కానున్నాయి. వరల్డ్ కప్ మెగా టోర్నీ ముగిసిన తర్వాత ఆస్ట్రేలియాతో టీ-20 సిరీస్‌లో 5 మ్యాచ్‌లను భారత్ జట్టు ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో టీ-20 సిరీస్ కోసం భారత్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను నియమించేందుకు కసరత్తు జరుగుతోంది. రెగ్యులర్ టీ-20 కెప్టెన్ పాండ్య గాయపడటంతో అతని స్థానంలో కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేయాలని బోర్డ్ ఆఫ్ క్రంట్రోల్ ఫర్ కికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) నిర్ణయించినట్లు తెలియవచ్చింది. వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసిన తర్వాత కొత్త కెప్టెన్ పేరును భారత్ క్రికెట్ బోర్డు ప్రకటించనుంది. ఈ టీ-20 సిరీస్ నుండి స్టార్ ఆటగాళ్లు విశ్రాంతి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, మహ్మద్ షమీ, శుహ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి ఆటగాళ్లకు సెలక్టర్లు టీ-20 నుండి రెస్ట్ ఇవ్వనున్నారు. దీంతో యువ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహించనున్నారు. కాగా ప్రపంచ కప్ టోర్నీ పూర్తియిన తర్వాత భారత్ జట్టును సెలక్టర్లు ప్రకటించనున్నారు. ఈ టీ-20 సిరీస్‌కు భారత్ జట్టులో రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, రింకూ సింగ్, ఇషాక్ కిషన్, సంజు శాంసన్, రాహుల్ త్రిపాఠి, అర్షదీప్ సింగ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, ముఖేష్ కుమార్ వంటి యువ ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

## కోహ్లీతో హాగ్ కోసం బిగ్ రిస్క్



### జెండా, టీ షర్ట్‌తో గ్రౌండ్‌లోకి యువకుడు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వరల్డ్ కప్ తుది పోరులో ఓ అనూహ్యమైన సంఘటన జరిగింది. స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ హగ్ కోసం విదేశీయుడొకరు పెద్ద రిస్క్ చేసి చిక్కుల్లో పడ్డాడు. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం భారత్, ఆసిస్ మధ్య వరల్డ్ కప్ ఫైనల్‌లో హోరాహోరీగా తలపడుతున్న సమయంలో మైదానంలోకి అనుకోకుండా విదేశీ యువకుడు ప్రవేశించాడు. తెల్ల టీషర్టు, ఎర్ర షార్టు వేసుకున్న ఒక యువకుడు బ్యాటింగ్ చేస్తున్న కోహ్లీ వద్దకు దూసుకొచ్చాడు. కోహ్లీ వద్దకు వచ్చి అతడి భుజంపై చేయి వేసి హగ్ ఇచ్చాడు. ఇది గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వేగంగా ఆ యువకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో వారిని చూసి ఆ యువకుడు తప్పించుకోబోయినా సెక్యూరిటీ సిబ్బందికి పట్టుకున్నారు. వారు అతడిని మైదానం వెలుపలికి పంపించారు. అయితే ఆ యువకుడి ముఖానికి పాలస్తీనా జెండా రంగులతో మాస్క్ ఉంది. అంతే కాకుండా టీ షర్టు ముందు భాగంలో స్టాప్ బాంబింగ్ పాలస్తీనా అని రాసి ఉంది. ఈ షర్టు వెనుక భాగంలో పాలస్తీనా జెండాతో ఫ్రీ పాలస్తీనా అని ఉంది. దీంతో పాటు, యువకుడి చేతిలో ఎల్‌జీబీటీ క్యూ హక్కుల జెండా ఉండటం గమనార్హం. అయితే ఈ ఘటనపై అహ్మదాబాద్‌లో పోలీసులు వెంటనే స్పందించారు. ఆ యువకుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ యువకుడిని విచారిచగా తన పేరు జాన్ అని, ఆస్ట్రేలియా నుండి వచ్చినట్లు తెలిపాడు. అంతేకాకుండా తాను పాలస్తీనాకు సపోర్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు.

## డోప్ టెస్టులో భారత్ స్టార్ అథ్లెట్ నీరజ్ ఫెయిల్



**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** భారత సనఖటర్ పారా అథ్లెట్ నీరజ్ యాదవ్ డోప్ టెస్టులో పట్టుబడ్డాడు. ఏషియన్ పారా గేమ్స్‌కు ముందు నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) నిర్వహించిన డోప్ టెస్టులో నీరజ్ పాజిటివ్‌గా తేలాడు. నిషేధిత అనబాలిక్ స్టెరాయిడ్‌ను వాడినట్లు పరీక్షలో తేలింది. ఈ విషయాన్ని తాజాగా పారాలింపిక్స్ కమిటీ ఆఫ్ ఇండియా (పీసీఐ) ధృవీకరించింది. అయితే గత మూడు సందర్భాల్లో నిర్వహించిన టెస్టుల్లో అతను నెగిటివ్‌గా తేలాడని, నాలుగోసారి మాత్రం పాజిటివ్‌గా వచ్చిందని తెలిపింది. ఈ క్రమంలోనే అతనికి నోటీసు జారీ చేసినట్లు తెలిపింది. అయితే నాడా యాంటీ డోపింగ్ డిసిప్లినరీ ప్యానెల్ ముందు నీరస్ తన నిర్ధోషిత్వాన్ని నిరూపించుకునేందుకు అవకాశం ఉంది. కాగా గత నెలలో చైనాలో జరిగిన ఏషియన్ పారా గేమ్స్‌లో నీరజ్, జాబెలిన్, డిస్కస్ త్రో ఈవెంట్లలో గోల్డ్ మెడల్ సాధించాడు. కానీ డోప్ టెస్టులో విఫలం కావడంతో అతను పథకాలను వెనక్కి ఇవ్వాల్సి ఉంటుంది.

## మల్టీక్యాప్ ఫండ్స్‌తో లాభాలెక్కువే..

**ముంబై, నవంబరు 19:** ఈ మధ్య మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెరిగాయి. అయితే మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేసే ముందు ఫండ్ వర్గం, స్థూల ఆర్థిక అంశాలు, ఫండ్ మేనేజర్ పనితీరు బేరీజు వేసుకోవడం




తప్పనిసరిగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. మీరు మల్టీక్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లయితే గత ఐదేళ్లుగా స్థిరంగా మంచి రాబడిని అందించిన వాటిని పరిగణనలోకి తీసుకోవాలి. మల్టీక్యాప్ మ్యూచువల్ ఫండ్‌లు మార్కెట్లోని వివిధ రంగాలు, విభాగాల స్టాక్‌లలో పెట్టుబడితో ఈక్విటీ, ఈక్విటీ-సంబంధిత సాధనాలలో కనీసం 65శాతం ఆస్తులను పెట్టుబడి పెడతాయి. వాటిని డైవర్సిఫైడ్ ఈక్విటీ ఫండ్స్ అని కూడా పిలుస్తారు. డైవర్సిఫికేషన్ కొన్ని స్టాక్‌లు, సెక్టార్‌లు, సెగ్మెంట్‌లకు ఎక్కువ ఎక్స్పోజర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. సెప్టెంబరు 30, 2023 నాటికి నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు రూ.93.756 కోట్లతో ఈ వర్గంలో 22 పథకాలు ఉన్నాయి. ఇది ఒక సంవత్సరం క్రితం సెప్టెంబర్ 30, 2023 నాటికి మొత్తం రూ.62,435 ఎయుఎంలతో ఉన్న 14 పథకాల కంటే చాలా ఎక్కువ. ఇక్కడ గత ఐదేళ్లలో బెంచ్‌మార్క్ ఇండెక్స్ రాబడిని అధిగమించగలిగిన కొన్ని మ్యూచువల్ ఫండ్స్ ఉన్నాయి. క్వాంట్ యాక్టివ్ ఫండ్‌ను ఫిబ్రవరి 12, 2001న ప్రారంభించారు. అప్పటి నుంచి 19శాతం రాబడిని అందించింది. కీలకమైన స్టాక్‌లు (ట్రెప్స్), హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఆర్ఐఎల్, అరబిందో ఫార్మా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో పెట్టుబడి పెట్టింది. దీని ఎయుఎం విలువ రూ.503 కోట్లుగా ఉంది. మహీంద్రా మాన్యులైఫ్ మల్టీ క్యాప్ ఫండ్‌ను మే11,2017న ప్రారంభించారు. ప్రారంభం నుంచి 15.42శాతం వార్షిక రాబడిని అందించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఆర్ఐఎల్, టెక్ మహీంద్రా, టిటాగర్‌రైల్ సిస్టమ్స్, బిర్లాసాఫ్ట్‌లో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. దీని ఎయుఎమ్ విలువ మొత్తం రూ.2,120కోట్లుగా ఉంది. నిప్పాన్ ఇండియా మల్టీక్యాప్ ఫండ్‌ను మార్చి 28,2005న ప్రారంభించారు. ప్రారంభమైనప్పటి నుంచి 17.80శాతం వార్షిక రాబడిని అందించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, లిండేఇండియా, ఐఐహెచ్, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంకులో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. ఈ ఫండ్ ఎయుఎమ్ విలువ రూ.20.192 కోట్లుగా ఉంది.

## ఫేక్ వాట్సాప్ మెసేజ్‌లతో జాగ్రత్త..

**ముంబై, నవంబరు 19:** స్మార్ట్‌ఫోన్ల వాడకం, ఇంటర్నెట్ సర్వీసుల పరిధి పెరిగినప్పటి నుంచి డిజిటల్ స్కామ్ కూడా పెరిగి పోతున్నాయి. ప్రజలను మోసం చేసేందుకు స్కామర్లు ఎప్పటికప్పుడు కొత్త యాప్‌లను వాడుతున్నారు. డిజిటల్ లిటరసీపై పెద్దగా అవగాహన లేని సామాన్యులతో పాటు బాగా చదువుకున్న వారు కూడా ఈరకం మోసాలకు బలవుతూ డబ్బు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఫోన్లకు కొన్ని ఫేక్ మెసేజ్‌లు, వాట్సాప్ మెసేజ్‌లను నమ్మినవారు మోసపోతున్నారని ఒక నివేదిక తెలిపింది. మెకాఫీ అనే సెక్యూరిటీ కంపెనీ ఇటీ వల విడుదల చేసిన గ్లోబల్ స్కామ్ మెసేజ్ స్టడీలో ఆశ్చర్యకర విషయాలు వెల్లడించింది. ప్రతి ఇండియన్ కు ప్రతిరోజూ వివిధ మార్గాల నుంచి 12 ఫేస్ మెసేజ్‌లు వస్తున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే స్మార్ట్‌ఫోన్లను హ్యాక్ చేయడానికి లేదా ప్రజల డబ్బును దొంగిలించడానికి స్కామర్లు ఎస్ఎం వాట్సాప్‌లో స్కామర్లు పంపే 7 ప్రమాదకరమైన, ఫేక్ మెసేజ్‌లను మెకాఫీ స్టడీ రిలీజ్ చేసింది. ఇటీవల ఒటిటి ప్లాట్‌ఫామ్స్‌కు ఆదరణ పెరగడంతో స్కామర్లు నెట్‌ఫ్లిక్స్ లేదా ఇతర ఒటిటి సబ్‌స్క్రిప్షన్ ఆఫర్ అంటూ ఫేక్ మెసేజ్‌లు పంపుతున్నారు. సబ్‌స్క్రిప్షన్ టైమ్ అయి పోతోందని, ఈ లింక్ క్లిక్ చేస్తే ఉచితంగా సబ్‌స్క్రిప్షన్ వస్తుందని స్కామర్లు ఊరిస్తుంటారు. జాబ్ పోర్టల్స్‌లో మాత్రమే ఉద్యోగాలకు సంబంధించిన వివరాలు తెలుసు కోవాలి. సోషల్ మీడియాలో లేదా మీ వాట్సాప్‌కు వచ్చే జాబ్ ఆఫర్ మెసేజ్‌లు, ఫేక్ ఎస్ఎంఎస్‌లను నమ్మ కూడదు. అసలు కంపెనీలు మెసేజ్‌ల ద్వారా ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవు. 'మీకు ఒక ప్రైజ్ వచ్చింది', భారీగా డబ్బు గెలుచుకున్నారు అనే మెసేజ్‌లు అందరి ఫోన్లకు ఏదో ఒక సమయంలో వచ్చే ఉంటాయి. ఇది స్కామ్ చేయడానికి, ప్రజలను బురిడీ కొట్టించడానికి స్కామర్లు పంపే మెసేజ్. వీటిపై క్లిక్ చేస్తే రిసీవర్ల వ్యక్తిగత వివరాలు లేదా డబ్బు ను మోసగాళ్లు దొంగిలించడానికి 99శాతంఅవకాశముంది. కెవైసి ఫ్రాడ్స్ చేసే వారు యూజర్లు పంపే మెసేజ్‌లో ఫేక్ లింక్ సెండ్ చేస్తారు. ఈ యుఆర్ఎల్ లింద్ ద్వారా కెవైసిని పూర్తి చేయమని హెచ్చరిస్తారు. బ్యాంకు నుంచి ఈ మెసేజ్ వచ్చినట్లు నమ్మిస్తారు. ప్రజల డబ్బును దొంగిలించడమే ఈ ఫేక్ లింక్స్ టార్గెట్.



## వాణిజ్యం

## రెండు ఎన్‌బిఎఫ్‌సిల రిజిస్ట్రేషన్స్ రద్దు: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, నవంబరు 19:** దేశంలోని ఆర్థిక సంస్థలను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నియంత్రిస్తూ ఉంటుంది. నిబంధనలు పాటించని, ఆర్థిక క్రమశిక్షణ లోపించిన వివిధ ఎంటిటిలను ఆంక్షలు, జరిమానాల ద్వారా దారిలో పెడుతుంటారు. తాజాగా ఆర్‌బిఐ రెండు ఆర్థిక సంస్థలపై కన్నెర్రజేసింది. రెండు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్‌ను రద్దుచేస్తూ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. వాటిలో ఒకటి టుడేస్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాగా మరొకటి ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఈ మేరకు ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది.

మరో ప్రత్యేక నోటిఫికేషన్‌లో హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో సహా 4 ఎన్‌బిఎఫ్‌సిలు మరియు 2 హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు లైసెన్సులను సరెండర్ చేసినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. ఫోర్డ్ క్రెడిట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎకొస్టిక్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్, విఎస్‌జి ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు సెంట్రల్ మైక్రో క్రెడిట్ లిమిటెడ్‌లు లైసెన్స్‌ను వదులుకున్నాయి. తమ అనుబంధ బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనం కావడంతో అది తన లైసెన్స్ సరెండర్ చేసింది. ఏప్రిల్ 4, 2022న రెండు సంస్థలూ ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి. కాగా లైసెన్స్ సరెండర్ చేసిన మరో హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ నేషనల్ ట్రస్ట్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఆర్‌బిఐ పేర్కొంది.




## జెన్సోల్ ఇంజినీరింగ్ ఇన్వెస్టర్లకు లాభాల పంట

**ముంబై, నవంబరు 19:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ వినియోగం తారాస్థాయికి చేరుతోంది. ఇదే క్రమంలో అనేక దేశాలు శిలాజ ఇంధనాల నుంచి రెన్యూవబుల్ ఎనర్జీ వైపు తమ ప్రయాణాన్ని మార్చాయి. ఈ క్రమంలో కొన్ని కంపెనీల షేర్లు దిగ్గజ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్నాయి. సోలార్ ఇండస్ట్రీకి చెందిన జెన్సోల్ ఇంజినీరింగ్ కంపెనీ షేర్లు భారీగా పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చాయి. గడయిన రెండేళ్ల కాలాన్ని పరిశీలిస్తే, స్టాక్ ధర రూ.19 నుంచి రూ.750కి పెరిగాయి. ఈ క్రమంలో జెన్సోల్ స్టాక్ 3900 శాతం కంటే ఎక్కువ రాబడిని ఇన్వెస్టర్లకు అందించింది. ఈ కంపెనీ షేర్లపై ప్రముఖ ఇన్వెస్టర్ ముకుల్ అగర్వాల్ కూడా భారీగా పందెం వేస్తూ ఏకంగా 2 లక్షల షేర్లను కొనుగోలు చేశారు. ఎవరైనా ఇన్వెస్టర్ రెండెళ్ల కిందట రూ. లక్ష పెట్టుబడిగా పెట్టినట్లయితే రూ.40.45 లక్షలుగా మార్చేసింది. డిసెంబర్ 22, 2021న జెన్సోల్ ఇంజినీరింగ్ షేర్ ధర రూ.19.67 వద్ద ఉంది. అయితే తాజాగా నవంబరు 17, 2023న ఒక్కో షేరు ధర ర.795.80కి చేరుకుంది. అంటే ఈ కాలంలో ఇన్వెస్టర్లు ఏకంగా 3,945శాతం రాబడిని అందుకున్నారు. దీంతో దీర్ఘకాలం పాటు కంపెనీలో తమ పెట్టుబడులను కొనసాగించిన పెట్టుబడిదారుల సంపద అనేక రెట్లు పెరిగింది. ప్రముఖ ఇన్వెస్టర్ ముకుల్ అగర్వాల్ కంపెనీలో 1.64శాతం వాటాను కలిగి ఉన్నారు. సెప్టెంబర్ త్రైమాసికంలో జెన్‌సోల్ ఇంజినీరింగ్ షేర్‌హోల్డింగ్ పరిశీలిస్తే, ఆయన 2 లక్షల షేర్లను కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. దీనికి ముందు జూన్ త్రైమాసికంలో ఇన్వెస్టర్ల జాబితాలో ఆయన పేరు లేదు. అంటే సెప్టెంబర్ త్రైమాసికంలోనే ప్రముఖ పెట్టుబడిదారు ముకుల్ అగర్వాల్ జెన్సోల్ ఇంజినీరింగ్‌పై పందెం కాశారు. పైగా కంపెనీ ఇటీవల తన పెట్టుబడిదారులకు 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇన్వెస్టర్లకు అందించింది.



## సైబర్ స్కిల్స్ ఉన్న ఎంప్లాయీస్‌కు డిమాండ్!

**ముంబై, నవంబరు 19:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్కీలు అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అయితే కొన్ని ప్రత్యేక స్కిల్స్ ఉండే టెక్కీలకు మాత్రం డిమాండ్ రోజురోజుకూ పెరిగిపోతోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఒక వార్త మాత్రం టెక్కీల్లో కొత్త ఆశలను చిగురింపచేస్తోంది. అదేంటంటే సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన స్కిల్స్ ఉన్న నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ రోజురోజుకూ పెరిగిపోతోంది. డిజిటలైజేషన్ పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ స్కిల్స్ కలిగిన ఉద్యోగుల లభ్యత తగ్గుతూ అంతరం పెరుగుతోంది. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు కలిగిన నిపుణుల డిమాండ్ దాదాపు 30 లక్షలకుపైగా ఉన్నట్లు వెల్లడైంది. సైబర్-సెక్యూరిటీ సంస్థ ఫోర్టినెట్ నివేదిక ప్రకారం 2022లో దాదాపు 92శాతం భారతీయ సంస్థలు సైబర్ ఉల్లంఘనలను ఎదుర్కొన్నాయని వెల్లడైంది. 2023 గ్లోబల్ సైబర్‌సెక్యూరిటీ స్కిల్స్ గ్యాప్ రిపోర్ట్‌లో 24 శాతం భారతీయ సంస్థలు ఐదు లేదా అంత కంటే ఎక్కువ ఉల్లంఘనలను ఎదుర్కొన్నాయని కనుగొంది. పెరుగుతున్న సైబర్ ముప్పు ల్యాండ్‌స్కేప్‌లో ముందుండడానికి, సంస్థలు సైబర్ సెక్యూరిటీ శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా అవసరమని ఫోర్టినెట్ ప్రతినిధి విశాక్ రామన్ పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీలు తక్కువ మంది సైబర్ సెక్యూరి టీ టీమ్‌లను కలిగి ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం సైబర్ నిపుణుల కొరతగా తెలుస్తోంది. సైగా సైబర్ అటాక్స్ వల్ల కంపెనీలు భారీగా డబ్బును వెచ్చించాల్సి వస్తోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం 69శాతం భారతీయ సంస్థలు రాబోయే 12నెలలో సైబర్‌టాక్‌ల సంఖ్య పెరుగుతాయని భావిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం సైబర్ సెక్యూరిటీ స్కిల్స్ ఉన్న టెక్కీలకు బంగారం భవిష్యత్తు ముందుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.